# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | మంగళవారం • 21-3-2023 • సంపుటి:7 • సంచిక:50 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


ఫాల్గుణమాసం, మంగళవారం, తిథి: అమావాస్య, ఉ.1.47 నుంచి రా. 10.53 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, సా.5.25 వరకు, వర్జ్యం: ఉ.2.16-3.44 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.59-మ.12.47 వరకు, రాహుకాలం: మ.3.23-4.53 వరకు

## భారీగా పెరిగిన బంగారం ధర..



న్యూఢిల్లీ, మార్చి 20: బంగారం ధర మరోసారి భారీగా పెరిగింది. అంతర్జాతీయంగా ధర పెరగడంతో దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. సోమవారం ఢిల్లీ స్పాట్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర ఒకే రోజు రూ.1400 పెరిగి రూ.61,100కు చేరింది. వెండి ధర సైతం రూ.1860 పెరిగి రూ.69,340కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2005 డాలర్లు పలుకుతుండగా.. వెండి 22.55 డాలర్లుగా ఉందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సామిల్ గాంధీ

..మిగతా 2లో

## ఐసీసీ ద్వంద్వ వైఖరి విడనాడాలి

### పుతిన్ అరెస్టు వారెంట్‌పై స్పందించిన డ్రాగన్



బీజింగ్, మార్చి 20: రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అంతర్జాతీయ న్యాయ స్థానం జారీ చేసిన అరెస్టు వారెంట్‌పై చైనా స్పందించింది. ఐసీసీ తన ద్వంద్వ వైఖరిని విడనాడాలని

..మిగతా 2లో

# ధర్మమే జయిస్తుంది..!





### మీరే నా బలం, బలగం..

దుష్ప్రచారాలను అప్రమత్తతతో తిప్పికొట్టాలి

రాష్ట్రం బాగుంటే సరిపోదు.. దేశం బాగుండాలి

బీఆర్ఎస్‌పై బీజేపీ బరితెగించి దాడులు చేస్తోంది

వేల దాడులు, లక్షల కుట్రలు ఛేదించే పార్టీ మనది

శ్రేణులకు సీఎం కేసీఆర్ ఆత్మీయ సందేశం

హైదరాబాద్, మార్చి 20 (మనం న్యూస్): పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నది. వచ్చే నెల 29 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆత్మీయ సందేశం ఇచ్చారు. 'అన్నంతినో అటుకులు తినో.. ఉపాసం వుండో 14 పండ్లు పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. అధికారం లేకున్నా ఉద్యమ కాలంలో జెండా భుజాన వేసుకొని.. లాఠీలకు, జైళ్లకు వెరవకుండా రేయింబవళ్లు శ్రమించి పార్టీని కాపాడుకున్న ఘనత కీర్తి గులాబీ సైనికులకే దక్కుతుంది. ప్రజల ఆశీర్వాదం, నిబద్ధత కలిగిన లక్షలాది కార్యకర్తల అసమాన కృషితో అపురూప విజయాలు సాధించి రెండుసార్లు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టింది. ఉద్యమ వీరులుగా ఆనాడు.. నవ తెలంగాణ నిర్మాణయోధులుగా ఈనాడు పట్టుదల..

..మిగతా 2లో



## 'గవర్నర్' పిటిషన్‌పై సుప్రీంలో విచారణ

### నోటీసులు జారీ చేస్తామన్న సుప్రీంకోర్టు

### వద్దని కోరిన సొలిసిటర్ జనరల్..

న్యూఢిల్లీ, మార్చి 20: శాసనసభ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదని, ఈ మేరకు ఆదేశాలు జారీచేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కేంద్రం స్పందనను కోరింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జేబీ పార్దివాలా ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ సందర్భంగా గవర్నర్‌కు నోటీసులు జారీ చేస్తామని ధర్మాసనం తెలిపింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. నోటీసులు అక్కర్లేదని, ఏం జరుగుతుందో తెలుసుకుంటామన్నారు. బిల్లుల ఆమోదంపై పురోగతిని తెలుసుకొని చెబుతానని కోర్టుకు తెలిపారు. నోటీసులు అవసరం లేదని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవి దష్ట్యా నోటీసులు జారీ చేయొద్దని కోరారు. ఈ మేరకు

..మిగతా 2లో



## ఏటీఎంలలో రూ.2 వేల నోటు ఉంచాలా? వద్దా..?

అది బ్యాంకుల స్వతంత్ర నిర్ణయం

2023 మార్చి నాటికి కేంద్రం అప్పు 155.8 లక్షల కోట్లు

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, మార్చి 20: ఒకప్పటితో పోలిస్తే ఏటీఎం కేంద్రాల్లో రూ.2వేల నోట్లు మునుపటిలా కనిపించడం లేదు. దీంతో ఉద్దేశపూర్వకంగానే ఆ నోట్లను తగ్గిస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏటీఎం కేంద్రాల్లో రూ.2వేల నోటు లభ్యతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

..మిగతా 2లో



## యాంటిబయాటిక్స్‌పై కేంద్రం కొత్త మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, మార్చి 20: ఇన్ఫ్లుయెంజా భయాల వేళ దేశవ్యాప్తంగా కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలోనే కొవిడ్ బాధితుల చికిత్సకు కేంద్రం మార్గదర్శకాలను సవరించింది. కొవిడ్ బాధితుల్లో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ను గుర్తిస్తేనే యాంటీబయాటిక్స్ చికిత్సలో ఉపయోగించాలని వైద్యులకు సూచించింది. అంతేగాక, అజిత్రోమైసిన్, ఐవర్మెక్టిన్ వంటి ఔషధాలను కూడా ఉపయోగించవద్దని స్పష్టం చేసింది. ''ఇతర అంటువ్యాధుల

..మిగతా 2లో

## గంటల పాటు కవిత ఈడీ విచారణ



న్యూఢిల్లీ, మార్చి 20: ఢిల్లీ మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు రెండోసారి హాజరైన ఎమ్మెల్సీ కవితను అధికారులు సుదీర్ఘంగా విచారించారు. సోమవారం ఉదయం విచారణ ప్రారంభించిన ఈడీ అధికారులు దాదాపు 8 గంటలుగా ఆమెను ప్రశ్నించారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద ఎమ్మెల్సీ కవితను అధికారులు ప్రశ్నిస్తున్నారు. మద్యం కేసులో మనీలాండరింగ్ అంశంలో ఆమెపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఒకవైపు కవిత విచారణ కొనసాగుతుండగానే.. తెలంగాణ అదనపు ఏజీ ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. గత వారం కవితకు ఈడీ నోటీసులు జారీ చేసినా ఆమె విచారణకు హాజరుకాలేదు. తాను దాఖలు చేసిన పిటిషన్ను ఈ నెల 24న సుప్రీంకోర్టు విచారించనుందని, న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు వేచిచూడాలని కవిత ఈ నెల 16న లేఖ ద్వారా ఈడీకి విజ్ఞప్తి చేశారు. కానీ ఇవాళ రావాలని ఈడీ మళ్లీ నోటీసులు ఇవ్వడంతో కవిత విచారణకు హాజరయ్యారు.

## రైతులకు భరోసానివ్వండి..

### నష్టపోయిన పంటలు పరిశీలించాలి..

రైతన్నలతో మమేకం కావాలి

బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



హైదరాబాద్, మార్చి 20 (మనం న్యూస్): అకాల వర్షాలతో దెబ్బతిన్న వ్యవసాయ క్షేత్రాలను రైతులను వ్యవసాయాధికారులు, ప్రజాప్రతినిధులతో పరిశీలించి, ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న రైతన్నలకు భరోసానిస్తూ.. విశ్వాసం కల్పించేలా వారితో మమేకం కావాలని బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ విస్తృతంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను సమన్వయ పరుస్తున్న పార్టీ ఇన్చార్జిలు, పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్

..మిగతా 2లో



## భారత పర్యటనలో జపాన్ ప్రధాని కిషిదా..

### ప్రధాని మోదీతో భేటీ..!

న్యూఢిల్లీ, మార్చి 20: భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధానమంత్రి ఫ్యుమియో కిషిదా సోమవారం ఉదయం ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. భారత్-జపాన్‌ల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించడంలో భాగంగా ఇరువురు నేతలు విస్తృత అంశాలపై చర్చలు జరిపినట్లు పీఎం కార్యాలయం వెల్లడించింది. సుమారు 27గంటల పాటు కిషిదా పర్యటన భారత్‌లో కొనసాగనుంది. ఉక్రెయిన్ సంక్షోభంతోపాటు ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు ప్రదర్శిస్తోన్న సమయంలో తాజా భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. 'భారత్-జపాన్‌ల

..మిగతా 2లో



## పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ప్రకంపనలు

విజయ్ చౌక్‌లో నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ఎంపీల ధర్నా

2

## కాలయాపన చేయకుండా రైతులను ఆదుకోండి



### 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం

ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేయాలి

సీఎంకు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్, మార్చి 20 (మనం న్యూస్): తెలంగాణలో అకాల వర్షాలతో 5 లక్షల ఎకరాలకు పైగా పంట దెబ్బతిందని.. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోతే

..మిగతా 2లో



2

## కేంద్ర ప్రభుత్వ హామీలు అమలుకు ప్రజా పోరు యాత్ర

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

## సిట్ నోటీసులకు భయపడేది లేదు

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



కామారెడ్డి, మార్చి 20 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు కొనసాగుతోంది. పేపర్ లీకేజీపై ఆరోపణలు చేస్తున్న వారందరికీ సిట్ నోటీసులు జారీ చేస్తోంది. దీనిలో భాగంగా తాజాగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహా మరికొందరికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. 2016 గ్రూప్-1 ఫలితాల్లోనూ అక్రమాలు జరిగాయని.. కేటీఆర్ ఆఫీస్ నుంచే లీకేజీ వ్యవహారం మొత్తం నడిచిందని ఆదివారం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించి హైకోర్టులో ఇవాళ వాదనలు వినిపిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో కేసుకు సంబంధించిన వివరాలు తెలియజేయాలంటూ రేవంత్‌కు సిట్ అధికారులు నోటీసులు పంపారు. సిట్ తనకు నోటీసులు జారీ చేయడంపై రేవంత్ రెడ్డి స్పందించారు. ''నాకు

..మిగతా 2లో

## రైతుల పేరిట రాజకీయం చేయొద్దు..

### ప్రతిపక్షాలను హెచ్చరించిన మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 20 (మనం న్యూస్): రైతుల పేరిట రాజకీయం చేయొద్దని ప్రతిపక్షాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడి హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాలపై రాజకీయాలు చేయడం తగదన్నారు. వర్షాలపై ప్రభుత్వం నాలుగు రోజుల ముందే ప్రజలను, రైతులను అప్రమత్తం చేస్తుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో పర్యటించామని తెలిపారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పామని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం చేసే దీక్షలను రైతులు గమనిస్తారు. ఈ ప్రభుత్వం రైతులు, సాగుకు తొలి ప్రాధాన్యత

..మిగతా 2లో



## నా భర్తపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు

హైకోర్టులో నిందితుడి భార్య పిటిషన్

2

**మంచిమాట**

ఓడిపోతున్నా అని తెలిసిన క్షణంలో కూడా పోరాడేవాడే నిజమైన ధైర్యవంతుడు.

**శుభోదయం**

## సహజీవనానికి రిజిస్ట్రేషనా..?

పిల్‌పై సుప్రీం చీఫ్ జస్టిస్ మండిపాటు

2

## ఐసీసీ ద్వంద్వ వైఖరి విడనాడాలి

(మొదటిపేజీ తరువాయి)

హితవు పలికింది. 'ఐసీసీ నిష్పాక్షిక వైఖరితో వ్యవహరించాలి. అంతర్జాతీయ చట్టాల ప్రకారం అరెస్టుల వంటి వాటి నుంచి దేశాధినేతలకున్న ఇమ్యూనిటీని గౌరవించాలి. అలాగే ఐసీసీ రాజకీయాలకు దూరం ఉండటంతో పాటు ద్వంద్వ వైఖరిని విడనాడాలి' అని చైనా విదేశాంగ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ కోరారు. ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లలను చట్టవిరుద్ధంగా తరలించడం వంటి యుద్ధ నేరాలకు బాధ్యుడిగా పేర్కొంటూ తాము వారెంట్ జారీ చేసినట్లు ఐసీసీ స్పష్టం చేసింది. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయ్ని సైనిక చర్య మొదలు ఈ నేరాలకు పాల్పడినట్లు పేర్కొంది. అయితే.. తాము ఐసీసీని గుర్తించడం లేదని, అందువల్ల దాని చర్యలు రష్యాపై చెల్లుబాటుకావని క్రెమ్లిన్ ఇప్పటికే స్పష్టం చేసింది.

**మాస్కో చేరుకున్న జిన్‌పింగ్..**

ఇదిలా ఉంటే.. ప్రస్తుతం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రష్యాకు చేరుకున్నారు. మూడు రోజులపాటు ఆ దేశంలో పర్యటించనున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి కొనసాగుతోన్న వేళ.. ఈ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇద్దరు అధినేతలు సోమవారం రాత్రి చర్చలు జరపనున్నారు. ఇప్పటికే చైనా చెప్పిన శాంతి ప్రణాళికను రష్యా స్వాగతించింది. తమ చర్చల్లో దానిని కూడా భాగం చేసే అవకాశముందని చెప్పింది. బీజింగ్ కాల్పుల విరమణకు పిలుపునివ్వగా.. పశ్చిమ దేశాలు ఆ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నాయి.

## భారీగా పెరిగిన బంగారం ధర..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఉక్రెయిన్- రష్యా యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో పసిడికి భారీగా డిమాండ్ ఏర్పడింది. యుద్ధ పరిస్థితులు మదుపరులను తీవ్రంగా కలవరపెట్టాయి. దీంతో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర గతేడాది మార్చిలో 2052 డాలర్లు పలికింది. గత కొంతకాలంగా పసిడి తగ్గుతూ వచ్చింది. ఈక్విటీ మార్కెట్లు రాణించడంతో బంగారం ధర దిగి వచ్చింది. ఇటీవల కాలంలో మార్చి 8 నాటికి 1818 డాలర్ల కనిష్ఠానికి చేరింది. ఫలితంగా దేశీయంగా 10 గ్రాముల పసిడి రూ.56-57వేల స్థాయికి చేరింది. ఇటీవల బ్యాంకింగ్ రంగంలో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు బంగారం ధరకు రెక్కలు రావడానికి కారణమయ్యాయి. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే పసిడి ధర రూ.56వేల స్థాయి నుంచి రూ.60వేల స్థాయికి చేరింది.

**ఎన్నాళ్లీ దూకుడు..?**

ఎప్పుడైతే అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంక్ ఎప్పుడైతే పతనం అయ్యిందో.. మదుపరుల్లో భయాలు మొదలయ్యాయి. దీనికితోడు రోజుల వ్యవధిలోనే సిగ్నేచర్ బ్యాంక్ మూతపడడం, స్విట్జర్లాండ్‌కు చెందిన క్రెడిట్ సూయిజ్ పతనావస్థకు చేరడం వంటి పరిణామాలు వారి భయాలను మరింత పెంచాయి. దీంతో అనిశ్చిత పరిస్థితులు సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారంవైపు మదుపరులు తమ పెట్టుబడులను మరలిస్తున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ స్పాట్ గోల్ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2000 డాలర్లను తాకింది. యూఎస్ గోల్ ఫ్యూచర్ సైతం 2 శాతం పెరిగి 2012 డాలర్లకు చేరింది. అయితే, గత కొంత కాలంగా వడ్డీ రేట్లు పెంచుతూ వస్తున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి మంగళవారం సమావేశం కానుంది. వరుస బ్యాంకింగ్ పతనాల నేపథ్యంలో ఆచితూచి నిర్ణయం వెలువరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫెడ్ వెలువరించే రేట్ల నిర్ణయం బంగారం ధరకు దిశానిర్దేశం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## ఏటీఎంలలో రూ.2 వేల నోటు ఉంచాలా? వద్దా..?

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టతనిచ్చారు. ఏటీఎంలలో నోట్లను ఉంచాలని గానీ, ఉంచొద్దని గానీ తాము బ్యాంకులకు సూచించలేదని లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షిక నివేదిక ప్రకారం.. 2017 మార్చి నాటికి చలామణీలో ఉన్న రూ.500, రూ.2000 వేల నోట్ల విలువ రూ.9.512 లక్షల కోట్లు కాగా.. 2022 మార్చి నాటికి ఆ మొత్తం రూ.27.057 లక్షల కోట్లకు పెరిగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఏటీఎం కేంద్రాల్లో నోట్లను అందుబాటులో ఉంచడమనేది బ్యాంకుల స్వతంత్ర నిర్ణయమని తెలిపారు. కాలానికి అనుగుణంగా, ఖాతాదారుల అవసరాలను బట్టి నోట్లను జమ చేస్తుంటాయని పేర్కొన్నారు. కేంద్రం అప్పులకు సంబంధించి మరో ప్రశ్నకు బదులిస్తూ.. 2023 మార్చి 31 నాటికి కేంద్రం అప్పులు రూ.155.8 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ఇది దేశ జీడీపీలో 57.3 శాతం ఉంటుందని అంచనా వేశారు.

## యాంటిబయాటిక్స్‌పై కేంద్రం కొత్త మార్గదర్శకాలు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాప్తితో కొవిడ్ సోకే ప్రమాదాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. కొవిడ్ బాధితుల్లో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ సోకినట్లు క్లినికల్‌గా లక్షణాలు కన్పిస్తేనే యాంటీబయాటిక్స్‌ను వాడాలి. లేదంటే వాటి అవసరం లేదు. పినవిర్-రిటోనవిర్, హైడ్రోక్లోరోక్విన్, ఐవర్మెక్టిన్, మోల్నుపిరావిర్, ఫావిపిరావిర్, అజిత్రోమైసిన్, డాక్సీసైక్లిన్ వంటివి కొవిడ్ చికిత్సలో ఉపయోగించకూడదు. కొవిడ్ తీవ్రత ఎక్కువగా ఉన్న బాధితులకు ఐదురోజుల పాటు రెమిడెసివిర్ ఇవ్వొచ్చు'' అని కేంద్రం ఆ మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఆదివారం దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా కేసులు నమోదవ్వగా.. సోమవారం 918 కొత్త కేసులు వెలుగుచూశాయి. అటు యాక్టివ్ కేసులు కూడా 6,350కి చేరాయి.

## భారత పర్యటనలో జపాన్ ప్రధాని కిషిదా..

(మొదటిపేజీ తరువాయి)

మధ్య వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైంది. జీ20కి భారత్, జీ7కు జపాన్ అధ్యక్షత వహిస్తోన్న సమయంలో కలిసి పనిచేయడమనేది మంచి అవకాశం. భారత అధ్యక్షతన జరుగుతోన్న జీ20 సదస్సుకు సంబంధించి ప్రాధాన్యాలను పీఎం కిషిదాకు వివరించా. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించాం. రక్షణ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో సహకారంపై అభిప్రాయాలు పంచుకున్నాం. సెమీ కండక్టర్ల సరఫరా గొలుసుతోపాటు ఇతర ముఖ్యమైన సాంకేతికతలపై చర్చలు జరిపాం' అని కిషిదాతో భేటీ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. జపాన్ ప్రధానమంత్రి ఫ్యుమియో కిషిదా మాట్లాడుతూ.. స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్‌కు సంబంధించిన ప్రణాళికను భారత్లోనే వెల్లడిస్తానని అన్నారు. భారత్తో తమ ఆర్థిక సహకారం అభివృద్ధికి దోహదం చేయడంతోపాటు జపాన్‌కూ ఆర్థిక అవకాశాలను సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు మాట్లాడిన ఇరు దేశాల ప్రతినిధులు.. రక్షణ, భద్రత వంటి అంశాలతోపాటు వాణిజ్యం, పెట్టుబడులు, నూతన సాంకేతికతల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడంపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. శాంతియుత, స్థిరత్వ, సుసంపన్నమైన ప్రపంచం కోసమే ఇరుదేశాలు ఈ ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు.

# ధర్మమే జయిస్తుంది..!

(మొదటిపేజీ తరువాయి)

అంకితభావంతో పనిచేస్తూ అపూర్వ విజయాలు సాధించిపెట్టింది మీరే..! మీరిచ్చిన బలంతోనే 60 లక్షల సభ్యత్వంతో అజేయమైన శక్తిగా ఎదిగింది. బీఆర్ఎస్ పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా ఎవ్వరికీ సాధ్యంకాని.. ఏకపక్ష విజయాలు సాధిస్తూ రికార్డులను తిరగరాసింది' అని పేర్కొన్నారు.

**ఆటుపోట్లను తట్టుకొని గమ్యాలను ముద్దాడిన.. గట్టిసిపాయి మన పార్టీ**

'21 ఏండ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఆటుపోట్లను తట్టుకొని మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ గమ్యాలను ముద్దాడిన గట్టిసిపాయి మన పార్టీ. కష్టసుఖాల్లో కలిసినడుస్తూ, ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్ పల్లెల్లో గల్లీల్లో గులాబీ పతాకాన్ని రెపరెపలాడించి నాకు కొండంత అండగా నిలిచిన మీ రుణాన్ని ఎన్నడూ తీర్చుకోలేను. ఇతరులకు పాలిటిక్స్ అంటే గేమ్.. బీఆర్ఎస్కు మాత్రం టాస్క్. రాజకీయాన్ని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పవిత్ర కర్తవ్యంగా భావించి కొత్తపంథాలో నడుస్తూ కోటి ఆశలతో ఏర్పడ్డ తెలంగాణను కోటి కాంతులు విరజిమ్మే నేలగా తీర్చిదిద్దుకున్నం. కష్టాలు, కన్నీళ్లు, కరువులతో అల్లాడిన తెలంగాణ ఇవాళ పచ్చని పంటలతో చిరునవ్వులతో కళకళలాడుతున్నది.

ఆగమైపోయిన తెలంగాణ నేడు కుదుటపడ్డది. కడుపునిండాతిని, కంటినిండా నిద్రపోతున్నది. ఒక్కో పథకం ఒక్కో ఆణిముత్యమై దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. కలలో కూడా ఊహించని కార్యాలను చేపట్టి.. అసాధ్యం అనుకున్న పనులు సుసాధ్యం చేసి చూపించి, తెలంగాణను దేశానికి నమూనాగా నిలబెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. అడిగినవి, అడగనవీ.. చెప్పినవీ, చెప్పనవి ఎన్నో పనులు చేస్తూ అందరి బంధువుగా నిలిచాం. ఏ వర్గాన్నీ చిన్నబుచ్చలేదు. ఏ ఒక్కరినీ విస్మరించలేదు. మనకు కులం లేదు. మతం లేదు. తెలంగాణ సమాజానికి పొత్తుల సద్దిమూట బీఆర్ఎస్. సంపదను పెంచుతూ ప్రజలకు పంచుతూ భారతదేశాన్ని సాకే ఐదారు రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించి ఉజ్వలంగా వెలుగొందుతున్నది తెలంగాణ. మనం ఇట్లావుంటే దేశం కథ ఇంకో లెక్కన' ఉందన్నారు.

**75 ఏళ్ల స్వతంత్రం తర్వాత కోట్లాది మందికి తాగేందేకు నీళ్లు, తిండి లేదు**

'75 ఏండ్ల స్వతంత్రం తర్వాత కూడా కోట్లాది మందికి తాగడానికి నీళ్లులేవు. తినడానికి తిండిలేదు. నదులు నిండా నీళ్లున్నా.. పొలాలకు సాగునీళ్లు రాలేదు. కరెంట్ కష్టాలు తీరలేదు. అన్నీ వనరులూ వసతులూ ఉండి భారతదేశం భంగపడుతున్నది. చైనా, సింగపూర్, దక్షిణ కొరియా లాంటి దేశాలు అద్భుతమైన ప్రగతిని సాధిస్తుంటే మనం ఇంకా కులాల మతాల కుమ్ములాటల్లో మునిగిపోయి ముందడుగు వేయలేకపోతున్నం. మన ఒక్క రాష్ట్రం బాగుంటే సరిపోదు దేశం కూడా బాగుండాలి. దేశాన్ని ఇన్నాళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తెలివి లేదు. విజన్ లేదు. సంకల్పం లేదు. అందుకే దేశానికి కొత్త ఎజెండాను నిర్దేశించి, జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు భారత రాష్ట్ర సమితిగా మరో ప్రస్థానాన్ని మొదలుపెట్టినం. ఏదైనా పని మొదలు పెడితే.. కడదాకా కాడిదించే అలవాటేలేని ఉక్కు సంకల్పం మనది. అబ్ కీ బార్ కిసాన్ సర్కారు నినాదం ఎత్తుకొని దేశం కోసం బయలెల్లిన మన పార్టీ. కేంద్రంలోని బీజేపీ పార్టీ బరితెగింపు దాడులు చేస్తూ.. తెలంగాణ ప్రగతిని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నది' ఆగ్రహం వ్యక్తం చేశారు.

**భయపడితే తెలంగాణ వచ్చేదా..?**

'వేల దాడులు, లక్షల కుట్రలను ఛేదించి నిలిచి గెలిచిన పార్టీ మనది. నాడు మనం భయపడితే తెలంగాణ వచ్చేదా? సాహసమే ఊపిరిగా సాగుతున్న ప్రయాణంలో మీరే నా బలం. మీరే నా బలగం. తెలంగాణ చైతన్యం తొణికిసలాడే గడ్డ. ప్రజలే కేంద్రం బిందువుగా.. వారి సమస్యలే ఇతివృత్తంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ సమాజం ఎన్నడూ వదులుకోదు. చిల్లర మల్లర రాజకీయ శక్తులను ఎప్పుడూ ఆదరించదు. తెలంగాణతో బీఆర్ఎస్ పార్టీది పేగుబంధం. పురిటిగడ్డపైన మరోసారి గులాబీ పార్టీ మరోసారి బ్రహ్మాండమైన విజయం సాధించడం తథ్యం. ఇది ఎన్నికల సంవత్సరం.. నిరంతరం ప్రజల్లో వుంటూ పనికిమాలిన పార్టీలు పనికట్టుకొని చేసే దుష్ప్రచారాలను అప్రమత్తతతో తిప్పికొట్టాలి. భారత రాష్ట్ర సమితిని మరింత బలోపేతం చేసే బాధ్యత మీ భుజ స్కంధాలపైనే వుంది. ధర్మమే జయిస్తుంది' అన్నారు.

## రైతులకు భరోసానివ్వండి..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతతం ప్రభుత్వం వేగంగా చేపడుతున్న కార్యక్రమాలను పార్టీ ఎమ్మెల్యేలు పర్యవేక్షించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ రోడ్ల బలోపేతం అంశంపైనా దృష్టి సారించాలని, వర్షాకాలం లోపల పనులు పూర్తయ్యేలా సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో ఉపాధి హామీతో పాటు పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిన నేపథ్యంలో వీటన్నింటిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధిహామీకి సంబంధించిన రూ.1300 కోట్లు కేంద్రం పెండింగ్లో పెట్టడంతో బిల్లుల చెల్లింపులు ఆలస్యమైందన్నారు.

**ఏప్రిల్ 29 నాటికి ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి కావాలి**

వచ్చే నెల 29 నాటికి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు పూర్తి కావాలన్నారు. ఇందుకు సంబంధించి, ఇప్పటికే జిల్లా ఇన్చార్జిలుగా వెళ్లిన వారి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక కార్యకర్తలు సందేశాన్ని ఇవ్వబోతున్నారన్నారు. దాన్ని అన్ని ఆత్మీయ సమ్మేళనాల్లో చదివి వినిపించాలని, ప్రతి కార్యకర్తకు ఉద్యమ కాలం నుంచి పార్టీకి అండగా ఉంటూ రెండుసార్లు తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు దోహదం చేసిన విషయాన్ని వారికి గుర్తు చేస్తూ ముఖ్యమంత్రి పంపే ప్రత్యేక సందేశాన్ని ప్రతి కార్యకర్తకు చేరేలా చూడాలన్నారు. ప్రతి ప్రతి గ్రామాలకు నాలుగైదు డివిజన్లకు కలిపి ఒక ఆత్మీయ సమ్మేళనాలని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన మేరకు ముందుకు పోవాలని, ఆత్మీయ సమ్మేళనాల్లో పార్టీ కార్యకర్తల ప్రాధాన్యత వారితో ఉన్న అనుబంధాన్ని వివరించేలా కార్యక్రమన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. సమావేశాల్లో పార్టీ శ్రేణుల ప్రాధాన్యత తెలంగాణ ప్రగతి ప్రస్థానం, తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితులు, వచ్చిన తర్వాత మారిన తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రం వంటి అంశాలను స్పృశించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రతీ కార్యకర్తకు అర్థమయ్యేలా వివరించాలని పిలుపునిచ్చారు.

**మోదీ హయంలో పెరిగిన పెట్రో ధరలు, వైఫల్యాలపై చర్చించాలి..**

దేశంలో ప్రస్తుతం ఉన్న సామాజిక ఆర్థిక పరిస్థితులపైనా కూడా విస్తృతంగా చర్చ జరగాలన్నారు. ముఖ్యంగా మోదీ ప్రభుత్వ హయాంలో పెరిగిన పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు మోదీ ప్రభుత్వ విధానాల వైఫల్యాలపై సైతం పార్టీ కార్యకర్తలకు అర్థమయ్యేలా చర్చించి.. ప్రజా బాహుల్యంలోకి తీసుకెళ్లాలా చూడాలన్నారు.

# పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ప్రకంపనలు

- వాయిదాల పర్వంపై బీఆర్ఎస్ మండిపాటు
- విజయ్ చౌక్‌లో నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ఎంపీల ధర్నా
- జేపీసీకి నామ నాగేశ్వరరావు డిమాండ్
- ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న కేంద్రం
- ప్రతిపక్ష పాత్రనూ పోషిస్తున్న కేంద్రం
- ప్రతి పక్ష నాయకులపైకి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న కేంద్రం
- ప్రజలంతా కేంద్రం దుర్నీతిని గమనిస్తున్నారు
- కేంద్రానికి తగిన గుణపాఠం ఖాయం
- విజయ్ చౌక్ ధర్నాలో లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు ధ్వజం

ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో) : అదానీ - హిడెన్ బర్గ్ అంశంపై బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బీఆర్ఎస్, విపక్ష పార్టీల ఆందోళనతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. బీఆర్ఎస్ ఇస్తున్న వాయిదా తీర్మాణాలను తిరస్కరిస్తూ ఉభయ సభలను వాయిదా వేసుకుంటూ పోతుండడం పట్ల సర్వత్రా నిరసన వెల్లువ కొనసాగుతోంది. కేంద్రం తీరుపై బీఆర్ఎస్ మండిపడుతోంది.అదానీ అంశంపై సత్వరమే సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులతో దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ పార్లమెంట్ నుంచి నడుచుకుంటూ వెళ్లి విజయ్ చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మోదీ డౌన్ డౌన్... కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వం నశించాలి... అదానీ అంశంపై జేపీసీ వేయాలి.. ప్రజాస్వామ్య విలువలు కాపాడలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు పార్లమెంట్ ను తనంతట తానే వాయిదా వేసుకుంటూపోతూ మాట్లాడకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని ధ్వజమెత్తారు .స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇటువంటి పరిస్థితిని ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులమంతా నిత్యం పార్లమెంట్ లోపల, బయట ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు శాంతియుతంగా ప్రజా ప్రాధాన్యత కలిగిన అంశంపై ఆందోళన చేస్తున్నా కేంద్రం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ప్రజలకు జవాబు చెప్పకుండా మోహం చాటేస్తుండడం దారుణమన్నారు. పార్లమెంట్ లో అధికార పక్ష ఎంపీలే పార్లమెంట్ ను వాయిదా వేయాలని కోరుతున్నారని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల ఆందోళనలను పట్టించుకోకుండా సభను వాయిదా వేస్తూ తానే ప్రతిపక్ష పాత్రను కూడా పోషిస్తున్న వింత పరిస్థితి పార్లమెంట్ లో ఉందని నామ పేర్కొన్నారు. ఒక వైపు దర్యాప్తు సంస్థలను ప్రతి పక్ష పార్టీల నాయకులపై ఉసి కొల్పుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని దుయ్యబటారు. కేంద్రం దుర్నీతిని దేశ ప్రజలంతా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వారికి ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని స్పష్టం చేశారు. అదానీ అంశంపై జేపీసీ వేయాలని పార్లమెంట్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రతిపక్షాలను సభల్లో నోరు తెరవనీయకుండా సభలను వాయిదా వేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందన్నారు. కోట్లాది మంది ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎల్ఐసి , ఎస్బీఐ , తదితర బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో దాచుకున్నారని, ఇప్పుడు ప్రజల డబ్బుకు భద్రత కరువైందని, ఈ అంశంపై చర్చించాలని కోరుతూ నిత్యం వాయిదా తీర్మానాలు ఇస్తున్నా ప్రతి సారి తిరస్కరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా అదానీ -హిడెన్ బర్గ్ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీనీ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి, వాస్తవాలు ప్రజల ముందుంచాలని నామ డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన శాస్తి చేయడం తథ్యమని నామ పేర్కొన్నారు. ఈ ధర్నాలో పార్టీ పార్లమెంటరీ నాయకులు కే.కేశవరావు, పార్టీ ఎంపీలంతా పాల్గొన్నారు. కాగా అదానీ అంశంపై సోమవారం కూడా పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ప్రతిపక్ష విపక్ష ఎంపీలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జేపీసీకి డిమాండ్ చేయడంతో తొలుత సభలను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. మళ్ళీ 2 గంటలకు సభ సమావేశం కాగానే అదే పరిస్థితి తలెత్తడంతో ఉభయ సభలను మంగళవారానికి వాయిదా వేశారు.

# కేంద్ర ప్రభుత్వ హామీలు అమలుకు ప్రజా పోరు యాత్ర

హైదరాబాద్, మార్చి 20 (మనం న్యూస్): విభజన చట్టం ప్రకారం ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. హామీని గాలికొదిలేసారని మండిపడ్డారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కుంటి సాకులు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ హామీలు అమలు చేయాలని బయ్యారం నుంచి హన్మకొండ వరకు ప్రజా పోరు యాత్ర చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ నెల 25నుండి వచ్చే నెల 5 వరకు ఈ యాత్ర చేస్తామని, ఏప్రిల్ 9న తెలంగాణ సీపీఎం, సీపీఐ ల మండల స్థాయి నాయకులతో సంయుక్త సమావేశం హైదరాబాద్ లో నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో వచ్చే ఎన్నికల ఎజెండాను ఖరారు చేస్తామన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ విద్యార్థులు భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని, దేశంలో పేపర్ లీకేజీ రుగ్మతగా తయారయిందన్నారు. భయం లేకే పేపర్ లీకేజీ జరుగుతుందని, కఠిన శిక్షలు ఉండాలన్నారు. పరీక్ష రద్దు సరైంది కాదని, 90 మార్కుల పైన వచ్చిన వారిని విచారణ చేయండన్నారు. ఇంత జరుగుతుంటే చైర్మన్ నిద్రపోతున్నాడా అని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వంకు బాధ్యత లేదా, జరిగిన దానికి నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారు. సీబీఐ, ఈడీ నరేంద్ర మోడీ అమ్ములపొదిలోని ఆయుధాలని ఆయన విమర్శించారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ ఉందని, 9 ఏళ్ళలో ఒక బీజేపీ నేతపై కూడా సీబీఐ, ఈడీ కేసు నమోదు కాలేదన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ పై 30 ఏళ్ళుగా కక్ష్య సాధింపు జరుగుతూనే ఉందని, ఇప్పుడు వాళ్ల పిల్లలపై కూడా కేసు పెడుతున్నారన్నారు. బీజేపీలో చేరుతే కేసు మాఫీ అంటూ ఆయన ఎద్దేవా చేశారు. కవిత, సిసోడియా బీజేపీ కి లొంగిపోతే ఏ కేసు లు ఉండవని, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం చేసే అవినీతి తట్టుకోలేక.. బీజేపీ నేతలే దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తున్నారన్నారు.

## 'గవర్నర్' పిటిషన్‌పై సుప్రీంలో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

కోర్టు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదనలు వినిపించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదని, సెప్టెంబర్-2022లో ఆమోదించిన కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ బిల్లుతో సహా పలు కీలక బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్నాయన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు శాసనసభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలుపడం, తిరస్కరించడం, లేదంటే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపే అధికారం ఉందని, అయితే ఈ అధికారాన్ని సాధ్యమైనంత త్వరగా ఉపయోగించాలని తెలంగాణ ప్రభుత్వం తరపున దుష్యంత్ దవే వాదనలు వినిపించారు.

**పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవే..**

తెలంగాణ విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు
ములుగులోని అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ వర్సిటీగా అప్గ్రేడ్ చేసే బిల్లు
జీఎస్టీ చట్ట సవరణ
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా చట్ట సవరణ
మున్సిపల్ చట్ట సవరణ
పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ
ప్రైవేటు యూనివర్సిటీ సవరణ బిల్లు
మోటార్ వెహికిల్ టాక్సేషన్ సవరణ బిల్లు

## కాలయాపన చేయకుండా రైతులను ఆదుకోండి

(మొదటిపేజీ తరువాయి)

ఆదుకొనేందుకు రాష్ట్రంలో ఇప్పటివరకు సమగ్ర పంట బీమా పథకాన్ని రూపొందించకపోవడం బాధాకరమన్నారు. పథకం రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా ఏళ్ల తరబడి అన్నదాతలు నష్టపోతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేసుంటే.. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేదన్నారు. భాజపాకు పేరొస్తుందనే అక్కసుతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. కనీసం ఇప్పటికైనా స్పందించి సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకొచ్చి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్వేలు, నివేదికల పేరుతో కాలయాపన చేయకుండా యుద్ధప్రాతిపదికన నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయంలో అద్భుతాలు సృష్టించేందుకు రైతులకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందిస్తా మని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులందరికీ రైతుబంధుతో పాటు ఉచితంగా యూరియా, విత్తనాలను అందించాలని బండి సంజయ్ లేఖ ద్వారా సీఎం కేసీఆర్‌ను కోరారు.

## సిట్ నోటీసులకు భయపడేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

సిట్ నోటీసులు ఇంకా రాలేదు. నోటీసులకు భయపడేది లేదు. లీకేజీ వ్యవహారంపై మా దగ్గర ఉన్న ఆధారాలను సిట్‌కు అందించేది లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశిస్తేనే ఆధారాలు ఇస్తాం. లీకేజీ కేసును కావాలనే నీరుగారుస్తున్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు అండగా ఉంటాం. సీఎం కేసీఆర్, కేటీఆర్ గద్దె దిగే వరకు పోరాటం ఆపేది లేదు'' అని రేవంత్ వెల్లడించారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవంత్ మాట్లాడారు. ''2016 గ్రూప్-1 ఫలితాల్లోనూ అక్రమాలు జరిగాయి. టీఎస్పీఎస్సీలోని ఉద్యోగులకు పరీక్షలు రాసే అర్హత లేదు. అలాంటప్పుడు కమిషన్లో పనిచేస్తోన్న 20 మంది పరీక్షలు ఎలా రాశారు? అమెరికా నుంచి వచ్చి నేరుగా గ్రూప్-1 రాసిన అమ్మాయికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. టీఎస్పీఎస్సీ ఉద్యోగికి 4వ ర్యాంక్ వచ్చింది. వారిద్దరికీ ఎవరి వల్ల ఉద్యోగాలు వచ్చాయో తేల్చాలి. గ్రూప్-2లో ఒకే చోట పరీక్ష రాసిన 25 మందికి ఉద్యోగాలొచ్చాయి. మల్యాల మండలంలో 100 మందికి వందకుపైగా మార్కులు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి'' అని రేవంత్ ఆరోపించారు.

## రైతుల పేరిట రాజకీయం చేయొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిందని స్పష్టం చేశారు. ధాన్యం కొనేది లేదని కేంద్రం చెప్తే కాంగ్రెస్ నేతలు ప్రశ్నించలేదు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్తో రైతుల్లో విశ్వాసం పెరిగింది అని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## నా భర్తపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు

హైదరాబాద్, మార్చి 20 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేపర్ లీకేజీ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితుడు రాజశేఖ్రు పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారంటూ ఆయన భార్య సుచరిత ఆరోపించారు. తన భర్తకు వైద్య పరీక్షలు చేయించాలని కోరుతూ ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజశేఖర్రెడ్డిని కస్టడీకి తీసుకునే ముందు వైద్య పరీక్షలు చేయించామని పోలీసు శాఖ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కస్టడీ ముగిసిన తర్వాత కోర్టులో హాజరుపరిచే ముందు మరోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని కోర్టుకు వివరించారు. కస్టడీకి ఇచ్చే ముందు నాంపల్లి కోర్టు ఆదేశాల మేరకే విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. వాదనలు విన్న హైకోర్టు.. పిటిష్న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంలో ఇంకేమైనా సమస్యలుంటే నాంపల్లి కోర్టును ఆశ్రయించాల్సిందిగా పిటిషనర్కు ఉన్నత న్యాయస్థానం సూచించింది.

**సీడీపీవో పరీక్ష కూడా రద్దు చేయాలి: ఓయూ జేఏసీ**

మరోవైపు టీఎస్పీఎస్సీ కార్యాలయం వద్ద ఉస్మానియా జేఏసీ ఆందోళనకు దిగింది. గ్రూప్-1 తర్వాత జరిగిన చైల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సీడీపీవో) పరీక్ష కూడా రద్దు చేయాలని డిమాండ్ చేసింది. గ్రూప్-1 తర్వాత జరిగిన ఈ పరీక్షను ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించింది. సీడీపీవో పేపర్ కూడా లీకేజీ అయ్యిందని ఓయూ జేఏసీ నాయకులు అనుమానం వ్యక్తం చేశారు.

## సహజీవనానికి రిజిస్ట్రేషనా..?

న్యూఢిల్లీ, మార్చి 20: దేశంలో సహజీవనం చేసే జంట.. తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకుని గుర్తింపు పొందాలని, ఈ మేరకు నిబంధనల రూపకల్పన జరగాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టేసింది. దీన్నొక మూర్ఖపు ఆలోచనగా అభివర్ణిస్తూ పిటిషన్ కొట్టేశారు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్. దేశంలో సహజీవనానికి గుర్తింపు ఉండాలని, ఈ మేరకు రిలేషన్‌షిప్‌లో ఉండే ప్రతీజంట రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, అలాగే.. ఆ జంటలకు సామాజిక భద్రత కల్పించాలంటూ ఓ న్యాయవాది ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఆ ఆలోచన ద్వారా సహజీవనంలో జరుగుతున్న నేరాల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయపడ్డారు ఆ న్యాయవాది. అయితే.. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఘాటుగా స్పందించారు. ఎలాంటి విషయంతోనైనా ఇక్కడికి వస్తున్నారు. ఇలాంటి వాటిల్లో ఇకపై జరిమానాలు విధించడం మొదలుపెడతాం. ఏంటిది?.. రిజిస్ట్రేషనా? ఎవరితో? కేంద్ర ప్రభుత్వంతోనా? సహజీవనంలో ఉన్న జంటలతో కేంద్రం ప్రభుత్వానికి ఏం పని? ఏం సంబంధం అసలు? అంటూ చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ.. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ ఉద్దేశంతో పిటిషన్ వేశారని న్యాయవాదిని సీజేఐ ప్రశ్నించగా.. సోషల్ సెక్యూరిటీ అనే సమాధానం ఇచ్చారాయన. ఒకానొక తరుణంలో న్యాయవాదిపై ఆగ్రహం వెల్లగక్కిన సీజేఐ.. పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. ఢిల్లీలో శ్రద్ధా వాకర్ ఘటన.. ఆపై వరుసగా మరో నాలుగైదు సహజీవన జంటల తాలుకా నేరాలు వెలుగులోకి రావడంతో కేంద్రం తరపు నుంచి లివింగ్ రిలేషన్ షిప్‌లపై రిజిస్ట్రేషన్, గైడ్‌లైన్స్‌ల కోసం తాను సుప్రీంను ఆశ్రయించినట్లు చెప్పారా న్యాయవాది.

# శ్రీరామనవమి ఏర్పాట్లపై మంత్రి పువ్వాడ సమీక్ష

- 30న వైభవోపేతంగా కళ్యాణం,
31న పుష్కర పట్టాభిషేకం.
- కొనసాగుతున్న పనులను వివరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్.
- ఈసారి భక్తులు తాకిడి ఎక్కువ ఉండే అవకాశం..అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం.
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్) : ఈ నెల 30వ తేదిన శ్రీరామ నవమి పురస్కరించుకుని భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఈసారి అంగరంగ వైభవంగా నిర్వించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.రెండో అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో స్వామివారి కల్యాణ మహోత్సవం వేలాదిగా ,భక్తజన సందోహనం నడుమ వైభవోపేతంగా ఈనెల 30న జరిగే స్వామివారి కళ్యాణ ఉత్సవం కై భక్తులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయలో జిల్లా కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో ఆలయ అధికారులు, పోలీస్, పంచాయతిరాజ్, విద్యుత్, రవాణా, గ్రామ పంచాయతి, ఆర్టీసి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, ఫైర్, రెవెన్యూ, ఎండోమెంట్ సంభందిత శాఖల అధికారులు, ఆలయ అర్చకులతో సమీక్ష నిర్వహించారు.ఈనెల 30న జరగనున్న రాములవారి కల్యాణం, 31న పుష్కర పట్టాభిషేకం నేపథ్యంలో ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ ను ఆయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.కళ్యాణ మహోత్సవంకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ వివరించారు. ఇప్పటి వరకు 200 క్వింటాల తలంబ్రాలు, ప్రతి ఒక్కరూ కళ్యాణం తిలకించేందుకు 6 భారీ ఎల్ సిడిలు, తెప్పోత్సవం వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు, 200 మంది స్విమ్మర్లు, 135 వివిధ రకాల బోట్స్, ఎక్కడికక్కడ తగు సిబ్బంది, సిబ్బంది వారి విధులకు అనుగుణంగా జాకెట్స్, 75 శాతం వసతి సౌకర్యాలు, పబ్లిక్ టాయిలెట్స్, విద్యుత్ దీపాలు, 4 ఫైర్ ఇంజన్లు, సిగ్నల్ ఇబ్బంది లేకుండా క్షుణ్ణమైన సమాచారం కోసం 30 ప్రత్యేక హ్యాండ వాకి టాకీస్ తదితర ఎర్పాటు చేశామన్నారుభక్తులకు సౌకర్యంగా ఉండేందుకు డి పి ఆర్ ఓ అధ్వర్యంలో 25 సమాచార కేంద్రాలు ఎర్పాటు చేస్తామని, అందులో వేదిక పూర్తి ఎం ఏ పి కళ్యాణం వివరాలు, సమయంతో కూడిన 25 వేలు కరపత్రలు ముద్రిస్తున్నామని, ప్రతి కేంద్రంలో వెయ్యి కరపత్రాలు ఉంచుతామని పేర్కొన్నారు. సీతారామ కళ్యాణమహో త్సవాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

ఈ సారి లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున స్వామివారి ప్రసాద లడ్డూలను అధిక సంఖ్యలో పెంచి, వవిరివిగా కౌంటర్ లను ఎర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు.సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక వసతి, మరుగు దొడ్లు, ఉచిత వైద్యశిభిరాలను ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంగణాలు దూర ప్రాంతాలలో కాకుండా సాధ్యమైనంత దెగ్గరగా ఉండేలా చూడాలని సూచించారు. భక్తుల కోరిక మేరకు తలంబ్రాలు విరివిగా అందుబాటులో ఉండేలా ఎక్కువ కేంద్రాలు ఎర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, కళ్యాణంకు వచ్చే భక్తులు వేసవి తాపానికి గురై అనారోగ్యం పాలు కాకుండా బ్లీచింగ్ ను ఎప్పటికప్పుడు వెదజల్లుతు పరిశుభ్రత పాటిస్తూ, ఓ ఆర్ ఎస్ మజ్జిగ, వాటర్ ప్యాకెట్స్ ను అందు బాటులో ఉంచి ఉచితంగా అందించాలని అన్నారు.ప్రత్యక్షంగా స్వామి వారి కళ్యాణంను తిలకించేందుకు రాలేని వారికోసం వారధి గా ఉన్న మీడియా కు ప్రత్యేక విభాగంను ఎర్పాటు చేసి ప్రసార సదుపాయాలు కల్పించాలన్నారు. భక్తులు సులువుగా కల్యాణ ప్రాంగణంకు చేరుకునేలా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఎర్పాటు చేయాలన్నారు.తలంబ్రాల వద్ద తొక్కిసలాట లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కళ్యాణంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఉద్యోగికి వారి విధులు ముగించుకున్నాక ప్రత్యేకంగా తలంబ్రాలు అందజేయాలని ఆలయ ఈఓ ను మంత్రి పువ్వాడ అదేశించారు.అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలని, మంటలను ఆర్పే పరికరాలు, ఫైర్ ఎక్స్‌టింజర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆలయంలో కల్యాణ మంటపాలకు రంగులు అద్ది మెరుగులు దిద్దాలన్నారు.నిర్దేశించిన పనులన్నీ 28వ తేదీ కల్లా శ్రీరామ నవమి పనులు పూర్తచేయాలని, మిథిలా స్టేడియం స్వామివారి కళ్యాణ మండపం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లు చేయాలన్నారు.భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న నేపథ్యంలో అవసరమైతే సీఆర్పీ ఎఫ్‌బలగాలను వినియోగించుకోవాలని, వరంగల్, ఖమ్మం జిల్లా పోలీసులను కూడా వినియోగిం చుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు .ప్రభుత్వ విప్ రేగా కాంతారావు , ఎమ్మెల్సీ తాతా మధు , ఎమ్మెల్యేపొదెంవీరయ్య , జెడ్ పి చైర్మన్ కొరం కనకయ్య , జిల్లా ఎస్పీ వినీత్ , అదనపు వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ రమాదేవి, శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## ప్రజావాణిలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సంగీతసత్యనారాయణ**



పెద్దపల్లి,మార్చి20(మనంప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన అర్జీలను పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొని వారి నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఉద్యమకారులను స్వతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి

**ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి**



పెద్దపల్లి,మార్చి20(మనంప్రతినిధి):తెలంగాణ ఉద్యమకారులను స్వతంత్ర్య సమరయోధులుగా గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన




కోసం రాత్రినక పగలనకా ఎన్నో ఉద్యమాలు చేశామని రానున్న జూన్-2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ప్రతి ఉద్యమకారుని గౌరవించి సన్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వినతిలో కోరారు. సీఎం కేసీఆర్ ఉద్యమకారులను ఆదుకోవాలని, తాము తెలంగాణ ఉద్యమం కోసం తమ జీవితాలను పనంగా పెట్టామని, ఆర్థికంగా చాలా నష్టపోయామని, తమకు సంక్షేమ పథకాలలో 20శాతం వాటా మరియు ప్రతినెల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తాము 2001నుండి 2014వరకు తెలంగాణ కోసం ఉద్యమాలు చేపట్టి జైలు జీవితం గడిపామని ఆవినతిలో కోరారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు జానుగారి సుధాకర్,గోగుల రాజిరెడ్డి, రాజా వీర్‌గౌడ్, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, పెద్దిరెడ్డి భగవాన్‌రెడ్డి ,పింగిరాజు, దుబాసి శ్రీనివాస్, ఇట్టాం గట్టయ్య, పెంచాల మల్లన్న, రవ్వల తిరుపతి, బుర్రతిరుపతిగౌడ్, వేల్పుల సదాశివ్, గట్టు సమ్మయ్య, బండ నిఖిల్, ఆలేటి ఎల్లమ్మ, మిట్టపల్లి దుర్గమ్మ, కోపెల్లి శాంతమ్మ, బోయినపల్లి నర్సమ్మ, ఎండి ఖతిజా, పానగంటి గట్టయ్య, దువ్వాసి పార్వతి, గన్నమేమి రాజేశ్వరి, పంక రవీందర్, కోట కనుకయ్య, దుర్గం రవీందర్, చిట్టిమల్ల హనుమల్లు, చింతాల తిరుపతి, సొల్లు ఓదెలు, మూల మల్లేశం, కారుకూరి పోశం, ఒడ్నాల బసవయ్య, మంథని విజయ్‌కుమార్, జాడి సంపన్న, జిమిడి కొండయ్య, ఆరెల్లి పోషం, కారుకూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి పోటెత్తిన ప్రజలు ఒక్కరోజు 398 ఫిర్యాదులు

**కలెక్టర్కు సమర్పించిన ఫిర్యాదు దారులు**




వికారాబాద్, మార్చి 21 ,మనం ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నందున ప్రజావాణికి జిల్లాలో విశేష స్పందన లభిస్తున్నది. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి చూపుతున్న చొరవ పట్ల ప్రజలు ఆకర్షితులై తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తునతరలివస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేసినారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 398 దరఖాస్తులను ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు దారుల నుండి స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని, స్వీకరించిన దరఖాస్తులను వెంటనే సంబంధిత శాఖలు పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో) :
ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. ''గ్రీవెన్స్ డే'' సందర్భంగా జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. భూసమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆసరా, వికలాంగ పెన్షన్ల మంజూరు తదితర సమస్యలపై అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలన చేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం కొత్త లింగాలకు చెందిన పర్సా ఈశ్వరమ్మ తాను 5 సంవత్సరాలుగా బోదకాలు వ్యాధితో బాధపడుతున్నాని ఏ పనిచేయాలేకపోవడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉందని తనకు బోదకాలు బాదితులకు అందించే ఆసరా పింఛను ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, వైరా మున్సిపాలిటీ 20 వ వార్డు కొణిజర్ల మండలానికి చెందిన కొర్రా వెంకన్న తనకు సంవత్సరం క్రితం పక్షవాతం రావడం జరిగినదని కాళ్లు, చేతులు చచ్చుపడటం వల్లన ఏ పనిచేయలేని పరిస్థితితో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని తనకు వికలాంగుల పించను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిండి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామంకు చెందిన రైతు కొత్త పల్లి కృష్ణారావు తనకు కలకొడిమలో సర్వేనెం.228/అ/1 నందు 38 కుంటల భూమి కలదని దానిని కుటుంబ అవసరాల నిమిత్తం విక్రయించడం జరిగినదని రిజిస్ట్రేషన్ చేయుటకు వెళ్ళగా భూమి అన్లైన్లో ఆసైన్డ్ ల్యాండ్గా చూపిస్తున్నదని, దానిని సరిచేయించి క్లియరెన్స్ ఇవ్వగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఓ.ఎస్.డి ధరణికి సూచించారు. సత్తుపల్లి మండలం జగన్నాదపురం ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి కమిటీ సభ్యులు కిష్టారం ఓ.సి కొరకు సత్తుపల్లి మండలం, గిరిజన నిర్వాసిత గ్రామమైన జగన్నాదపురంలో భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలములు సేకరించినందున నిర్వాసితులకు కేటాయించిన ఆర్.అండ్.ఆర్ సెంటర్ నందు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంకు చెందిన కొమ్మినేని నాగేశ్వర రావు తనకు భీమవరం గ్రామ కంతంలో4బూ26ఏ అనే నెంబర్ ఇల్లు కల్గియున్నానని, దానికి రోడ్డు విస్తరణలో స్థలం, ప్రహరీ గోడను కోల్పోవడం జరిగినదని, దానితో పాటు ఇంటి వద్ద 41 అడుగుల కల్వర్టు నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని దానివల్ల తనకు చాలా అసౌకర్యం కలుగుచున్నదని అట్టి కల్వర్టును 31 అడుగులకు సవరించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్.అండ్.బి శాఖ అధికారికి సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం గట్టయ్య సెంటర్కు చెందిన వికలాంగురాలు కూరపాటి రాంబాయి గత సోమవారం గ్రీవెన్స్లో తనకు ట్రైసైకిల్ మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తుతో వెంటనే ట్రైసైకిల్ మంజూరు చేయడం పట్ల జిల్లా కలెక్టర్కు బొకె అందించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా స్థాయి అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం

**జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్**



కరీంనగర్ బ్యూరో, మార్చి20( మనంన్యూస్): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల వచ్చిన ప్రజల నుండి 171 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అక్కడికక్కడే సంబంధిత శాఖలు పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా కరీంనగర్ రూరల్ తహసీల్దార్ 14, అర్బన్ తహసీల్దార్ కార్యాలయానికి 14 , మున్సిపల్ కమీషనర్ కరీంనగర్ కార్యాలయానికి 10, తహసీల్దార్ చిగురుమామిడి కార్యాలయానికి 10, దరఖాస్తులు మిగిలిన శాఖలన్నిటింకి కలిపి 123 ధరఖాస్తులు, మొత్తం 171 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జడ్పి సిఈఓ ప్రియాంక, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## సైబర్, సోషల్ మీడియా నేరాల కట్టడికి పటిష్టమైన చర్యలు...

**- పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**



ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో): సైబర్ నేరాలు, సోషల్ మీడియా నేరాల కట్టడికి జిల్లాలో సైబర్ ల్యాబ్స్‌ను పటిష్టం చేయా లని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో మాట్లాడిన పోలీస్ కమిషనర్ ..సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కొంతమంది మోసగాళ్లు అమా యకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. లాటరీ మెయిల్స్, వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పు, సెల్ ఫోన్ల లావాదేవీలపై కన్ను, భద్రతా పరమైన నేరాలపై గోప్యత, ఓటీపీ మోసాలు, ప్రభుత్వ పథకాల పేర్లతో మోసాలు, బిట్ కాయిన్ మోసాలు, మహిళల పట్ల అసభ్య పదజాలంతో వ్యక్తిగత దూషణలు, మర్ఫెడ్ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వంటి అనేక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. వీటికి ఫోరెన్సిక్ వర్క్ స్టేషన్, లాప్ టాప్, హై ఎండ్ కంప్యూటర్ వంటి ఆధునిక హార్డ్ వేర్ ను ద్వారా పటిష్టం చేసి నేరాలను కట్టడికి మరింతకృషి చేయాలని అన్నారు. విడతలవారీగా సైబర్‌క్రైమ్ నేరాల నియంత్రణ, సోషల్ మీడియా నేరాల నియంత్రణపై సైబర్ నిపు ణులతో మరింత శిక్షణ ఇస్తామని తెలిపారు. జిల్లా స్థాయి సిబ్బందికి నిపుణులు చేత సూచనలు సలహాలను అందిస్తూ కేసు దర్యాప్తులో ఉత్పన్నమయ్యే సమస్యలకు పరిష్కారాలు చూపుతామన్నారు.


## గ్రూప్ వన్ పరీక్ష క్వాలిఫై అయిన నిరుద్యోగులకు రూ.లక్ష చొప్పున అందించాలి

- సిట్టింగ్ జడ్జీ ఆధ్వర్యంలో సిట్ విచారణ జరపాలి...
- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి, మార్చి 20 (మనం న్యూస్: టిఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో సిట్ విచారణ నిర్వహించాలని, పరీక్షలో క్వాలిఫై అయిన నిరుద్యోగులందరికీ లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్లు లీకేజీ తో లక్షలాది మంది నిరుద్యోగ యువత క్షోభ పడుతోందని, విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన చైర్మన్ జనార్దన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇంకా కుర్చీ పట్టుకుని వేలాడడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాన్ఫిడెన్షియల్ గదిలోకి ప్రవీణ్, రాజశేఖర్‌లు వెళ్లడం ముమ్మాటికి చైర్మన్ వైఫల్యమే అన్నారు. గతంలో జనార్దన్ రెడ్డి కమిషనర్ గా ఉన్నప్పుడే ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో సైతం 60 వేల మార్కుల జాబితాల్లో తప్పిదాలు జరిగాయని, సుమారు 30 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. టిఎస్పీఎస్సీ విషయంలో ఇంత వరకు స్పందించని సిఎం కెసిఆర్‌కు యువతలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటు కోసం స్థలం, నీరు, విద్యుత్ రాయితీలు ఇస్తున్నా ఉపాధి లో రిజర్వేషన్ కల్పించకపోవడం తో తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉపాధి లభించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో స్థానికులకు ప్రైవేట్ రంగం లో 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కనీసం 50 శాతమైనా ప్రైవేట్ రంగంలో సామాజిక వెనకబాటు ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేసారు.ప్రైవేట్ రంగం లో 50 శాతం తెలంగాణ నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించేలా కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టేలా బాధ్యత తీసుకుంటానన్నారు. భారత రాజ్యాంగంలో పేరొన్న ఫోర్త్ ఎస్టేట్ సహకారం తో తెలంగాణ రాష్ట్ర సాధన కల నిజమైందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, వాటి లోపాలను ఎత్తి చూపుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రసార సాధనాలు ఎనలేని కృషి చేస్తున్నాయన్నారు. వి6, క్యూ న్యూస్ పై దాడి హేయమైన చర్య అని, ప్రజాస్వామ్య వాదులు ప్రసార సాధనాల పై దాడులను ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రసార సాధనాల స్వేచ్ఛను హరించేలా అధికార పార్టీకి వ్యతిరేకంగా వార్తలు ప్రచురిస్తే రాయితీలు నిలిపి వేస్తూ, దాడులు చేస్తే వాస్తవాలు వెలికి ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, కౌన్సిలర్ నక్క జీవన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర రమేష్ బాబు, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాష, గుంటి జగదీశ్వర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, పట్టణ అధ్యక్షుడు నేహాల్, బర్ల గంగాధర్, మహిపాల్, రాజేష్ పాల్గొన్నారు.

## పోచమ్మ దేవతకు ఎంపి సతీమణి ప్రత్యేక పూజలు



కరీంనగర్, మార్చి 20 (మనం న్యూస్: స్థానిక కోతి రాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ సతీమణి బండి అన్నపూర్ణ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు మాసం గణేష్, పసుపులేటిశివానందం, కలి కోట మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట, మార్చి 20, మనం న్యూస్ : చెన్నరావుపేట మండలం కోనాపురం గ్రామంలో పలు అభివద్ధి పనులకు నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలను పూర్తి స్థాయిలో సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని సూచించారు అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో రూ 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉన్న సమస్యను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లేది నేనే, దాన్ని తిరిగి పరిష్కరించేది కూడా నేనే మధ్యవ్యక్తి ఎవరూ లేరు డిబిఎం-40 కాలువను త్రవ్వి ఎన్ని సంవత్సరాలు అయిందో గత పాలకులు దమ్ముంటే సమాధానం చెప్పాలి చెన్నారావుపేట మండలంలోని పంటలకు ఎన్ని నీళ్లు ఇచ్చారో ప్రజలకు జవాబు చెప్పాలి నేను వచ్చి ఇన్ని సంవత్సరాలు అయింది అదే డిబిఎం-40 కాలువ ద్వారా మండలంలోని ఎన్ని పంటలకు సమద్ధిగా నీళ్లు ఇచ్చానో ప్రజలనే అడగండి నేడు గ్రామంలోని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ 50 లక్షలతో శంకుస్థాపన చేసుకోవడం జరిగింది గ్రామ సమగ్రాభివద్ధి కోసం నేను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చెన్నరావుపేట మండల జెడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పి కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, పిఏసిఎస్ చైర్మన్లు, క్లస్టర్ భాద్యులు, మాజీ ఎంపిపి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ, వైద్య సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





### గ్రామమంత గులాబీమయం

వరంగల్, మార్చి 20, మనం ప్రతినిధి : బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసిఆర్ సర్కారుతోనే అభివద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది అందుకే అభివద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు ఈ నమ్మకంతోనే తాజాగా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పోలాటి రాంరెడ్డి, పోలాటి రాకేశ్, ఎండి బందెల్లి, రాజనాల రాజిరెడ్డి, పెరుమాండ్ల రఘుపతి రెడ్డి తో పాటు 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాని కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన ఏ పథకమైన పేదరికాన్నే ప్రమాణంగా చేసుకొని అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి తెలంగాణ హక్కులో భాగంగా అందుతున్నటువంటి ఘన చరిత్ర ఒక్క కేసీఆర్ ది ఉప్పరపల్లి గ్రామం కల్మషం లేనిది, అందులోని ప్రజలు కూడా అభివద్ధిని కాంక్షించే వారు మరి ఆ గ్రామ అభివద్ధికి నిత్యం కట్టుబడి ఉంటా మొన్నటికి మొన్న ఉప్పరపల్లి గ్రామం నుండి సీతారాంపురం వరకు రూ కోటి 90 లక్షల వ్యయంతో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. వీటితో పాటు ''మన ఊరు-మన బడి'' కార్యక్రమం కింద మొదటి విడతలోనే ఈ గ్రామాన్ని సెలెక్ట్ చేసి రూ కోటి 5 లక్షలతో విద్యాపరంగా అన్ని రకాల సౌకర్యాలతో పాఠశాలలను పున:నిర్మాణం చేయడం జరుగుతుంది అదే విధంగా రూ కోటి 20 లక్షల వ్యయంతో ఉప్పరపల్లి గ్రామంలోని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు కూడా ఇటీవలే శంకుస్థాపన చేసుకోవడం జరిగింది వీటితో పాటు ఉప్పరపల్లి గ్రామానికి రైతువేదిక, దళితులకు మూడెకరాల భూమి, ఇంకా ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రకటించిన గహాలక్ష్మి పథకాన్ని కూడా ఈ ఉప్పరపల్లి గ్రామంలోనే ప్రారంభిస్తానని తెలియచేశారు. ఒక్కసారి గెలిచినందుకే గ్రామానికి ఇన్ని చేస్తే, వాళ్ళలాగా మూడు, నాలుగు సార్లు గెలిస్తే ఇంకా గ్రామానికి ఎన్ని చేసేవాడినో ప్రజలు గమనించాలి గ్రామీణ ప్రాంతాలు ఆర్థిక పురోగతిని సాధిస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందని మన కేసీఆర్ భావిస్తున్నారు అందరూ సమైక్యంగా ఉంటే గ్రామాభివద్ధి బాగా చేయొచ్చని నేను వ్యక్తిగతంగా నమ్ముతున్నాను అందుకు కావలిసిన అన్ని రకాల సహాయ సహకారాలను నేను అందిస్తాను గత పాలకుల కాలంలో ఎలాంటి అభివద్ధికి నోచుకోని, ఎన్నో అవమానాలు పొందిన ఉప్పరపల్లి గ్రామాన్ని నేను అన్ని విధాలుగా అభివద్ధి చేసి మీ గ్రామ గౌరవాన్ని తప్పకుండా నేను నిలబెడతానని ఈ సందర్భంగా నేను మీకు మాటిస్తున్నాను కార్యక్రమంలో చెన్నరావుపేట మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పిటిసి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు, క్లస్టర్ భాద్యులు, ఎంపిటిసిలు, పార్టీ ముఖ్య నాయకులు, పిఏసిఎస్ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడొద్దు

- ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వరంగల్(సంగెం), మార్చి 20, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం వంజరపల్లి, పల్లారుగూడ గ్రామాలలో దెబ్బతిన్న వరి, మక్కజొన్న, మిర్చి, మామిడి తోటలను సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం ఉదయం పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా కల్పించారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారని, నివేదిక రాగానే పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం పంట నష్టాన్ని అంచనా వేస్తున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతుబంధు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



రాయపర్తి, మార్చి 20, మనం న్యూస్ : మండలంలోని కొలనుపెల్లి గ్రామంలో సోమవారం విది నిర్వహణలో భాగంగా కల్లు గీయడం కోసం ఉదయం గ్రామంలోని గీత కార్మికుడు పల్లె శ్రీనివాస్ గౌడ్ తాటి చెట్టు దిగుతుండగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన మోకుజారి కార్మికుడు గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు అని సమాచారం.


## అధ్వాన్నంగా డెంకేన్ బాబా గవర్నమెంట్ హైస్కూల్

- విద్యార్థుల అవస్థలు పట్టించుకోని అధికారులు, నాయకులు



కాజీపేట, మార్చి 21, మనం న్యూస్: హనుమకొండ జిల్లా కాజీపేట మండల కేంద్రంలో హైవే పక్కనే ఉన్న డెంకేన్ బాబా గవర్నమెంట్ హై స్కూల్ పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని, పాఠ శాలను పట్టించుకునే నాధుడే లేడని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపి స్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ గేటు దాటి లోపలికి వెళ్లాలంటే నరకాన్ని ప్రత్యక్షంగా చూడవలసి వస్తుందని, ఎందు కంటే ఇక్కడ వాటర్ పైప్ లీకైతే ఆ నీరు మొత్తం స్కూల్ గేటు ముందు నుంచే వెళతాయి, పిల్లలు నడవడం వల్ల అక్కడ గుంటల ఏర్పడి నీళ్లు అందులో నిలబడడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలి పారు. రాత్రి కురి సిన వర్షానికి స్కూల్ విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే పరిస్థితి లేకుం డా లోపల మైదానంలో నీళ్లు ఉన్నాయని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పట్టించుకోని పాఠశాల అభివద్ధికి కషి చేయాలని వారు కోరారు.

## టీఎస్‌పీఎస్‌పీ పేపర్ లీకేజ్ కేసును సిబిఐకి అప్పచెప్పాలి



మహబూబాబాద్ టౌన్, మార్చి 20, (మనం న్యూస్): టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీకేజ్ కేసును సిబిఐకి అప్పచెప్పాలని బిఎస్‌పి మహబూబాబాద్ జిల్లా ఇంచార్జీ దార్ల శివరాజ్ అన్నారు. సోమ వారం బిఎస్‌పి మహబూబాబాద్ అసెంబ్లీ యూనిట్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేతకాని తనం వల్లే పేపర్ లీకేజ్ జరిగింది అని ఆయన ఆరోపించారు. జరిగిన తప్పుల కప్పిపుచ్చుకో వడానికి రాష్ట్ర ప్రభు త్వం పరిధిలో పని చేసే సిట్ కు కేసు ను అప్పచెప్పి లీకులు చేసినవారిని కాపాడే ప్రయత్నం చేస్తుంది అని ఆయన ఆరోపించారు. తక్షణమే కేసు ను సిబిఐ కి అప్పచెప్పి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్త శుద్ధి నిరూపించుకోవాలి అని ఆయన డిమాండ్ చేసారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగ శిక్షించాలి అని ఆయన కోరారు.పేపర్ లీక్ సమస్య ను మొదటగ ఆఖ్కి వెలుగులోకి తెచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు, అసెంబ్లీ ప్రధాన కార్య దర్శి ఉబ్బపెల్లి శ్రావణ్, మండల ఉపాధ్యక్షులు ఆ. వీరాస్వామి, పాల్గొన్నారు.

## కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఖాయం

- నా తుది శ్వాస వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 20, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెల్లడించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ 25 కోట్ల విలువైన అభివద్ధి పనుల మంజూరి పత్రాలు, రూ 44 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కు ల పంపిణీ కార్యక్రమం సోమవారం పద్మావతి గార్డెన్స్ లో వెళితే వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎదిగిన నేను, నిజాయితీగా అభివద్ధి చేస్తున్నాను అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు, త్రాగునీరు అందించే బాధ్యత నాది అన్నారు. మల్లన్న గండి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా 5 వేల ఎకరాలకు నీరు అందించే పనులు జూలై నాటికి పూర్తి చేస్తామన్నారు. ఎడమ కాలువ పనులు త్వర లో ప్రారంభిస్తామని శ్రీహరి చెప్పారు. కొందరికి రిజర్వాయర్ల కెపాసిటీ, సాగు విస్తీర్ణం తెలియకున్న ఈ పనులన్నీ నేనే తెచ్చాను అని చెప్పు కోవ డం సిగ్గుచేటు అన్నారు.

నేను పేదరికం నుండి వచ్చాను ఆస్తులు కూడబెట్టే ఆలోచన లేదు, సేవ చేయాలని కోరిక ఉంది పదవుల ద్వారా, పలుకుబడి ద్వారా, కడియం ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అన్నారు. నా కంఠం లో ప్రాణం ఉన్నంత వరకు తప్పు పని చేయను, ఎవరికీ తలవంచను, క్షమాపణ లు చెప్పనని స్పష్టం చేశారు. సీఎం శివుడి లాంటి వాడు, ఏది అడిగినా ఇస్తాడు నియోజకవర్గ అభివద్ధికి ఎన్నైనా తెస్తానన్నారు. కేసీర్ ప్రభుత్వం ఉంటేనే అభివద్ధి సాధ్యం 9 ఏళ్లలో రాష్ట్రం అభివృద్ధి దేశంలో రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. బీజేపీ తెలం గాణ పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎడవల్లి కష్ణారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ సిహెచ్ నరేందర్ రెడ్డి బ్రహ్మారెడ్డి టిఆర్ఎస్ నాయకులు వెంకన్న ఎంపీటీసీ లతా శంకర్, మాజీ ఎంపిపి జగన్ మోహన్ రెడ్డి, తీగల కరుణాకర్, అధ్యక్షుడు సారంగపాణి, గట్టయ్య,ఎంపీటీసి రజాక్ యాదవ్, లింగంపల్లి సర్పంచ్ రవి, చిలుపూరు సర్పంచ్ రాజకుమార్, సింగపురం జగన్, కడియం యువసేన అధ్యక్షుడు నాగరాజు, లింగారెడ్డి లతోపాటు ఏడు మండలాలు చెందిన మాజీ ఎంపిపి లు, జడ్పిటిసిలు మాజీ సర్పంచులు ఎంపీటీసి లు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

- చెరుకూరి సతీష్ కుమార్ ఎంపీపీ, బిజేపి గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



వెంకటాపురం, మార్చి 20, మనం న్యూస్: వెంకటాపురం మండలంలో వెంకటాపురం గ్రామం మిర్చి పంట కల్లాల యందు అకాల వర్షాలకు తడిసి ముద్దైన ఎర్ర బంగారాన్ని (మిర్చి) వెంకటాపురం బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా చెరుకూరు సతీష్ కుమార్ ఎంపిపి, గొలకోటి త్రినాధరావు భద్రాచల నియోజకవర్గం కన్వీనర్ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో అకాల వర్షం, వడగండ్ల వానతో పంట నష్టపోయిన మిర్చి మొక్కజొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, అహర్నిశలు కష్టపడి పనిచేసి నల్లి పురుగు పంటను పాడుచేస్తుంటే మార్కెట్ లో మిర్చి ధర చూసి ఆశాతో అదికపెట్టుబడి పెట్టీ పురుగుమందులు పిచికారీ చేసుకొని పంటను కాపాడుకొని మిర్చి కోసి కల్లాలలో ఎండపెట్టుకుంటే అకాల వర్షాల కారణంగా పంట మొత్తం నీళ్ళ పాలు అయిందన్నారు మార్కెట్ లో మిర్చి ధర చూసి రైతులు అప్పులు తీసుకొచ్చి మరీ పెట్టుబడి పెట్టారని తీరా ఈరోజు అకాల వర్షాలకు రైతులు నడిరోడ్డు మీద పడ్డారని రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే బతుకులు అప్పుల ఊబిలో కూరుకుపోయని, రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అట్లూరి రఘురాం, యువమోర్చా శ్రీకిషన్, నవీన్, కిసాన్ మోర్చా తోట సతీష్, ఎస్సీ మోర్చా శ్రీను, గిరిజన మోర్చా మట్టి రమేష్, నాయకులు మాదాల సంతోష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక



మహబూబాబాద్, మార్చి 20, (మనం ప్రతినిధి): ప్రజల నుండి ప్రజావాణిలో వచ్చే ధరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కారించాలని అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్వర్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు గ్రీవిన్స్ లో వచ్చిన 70 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు నిర్వహించిన ప్రజావాణిలో 70 దరఖాస్తులను కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యలకై పరిష్కారం కొరకు ఆదేశించారు. ఈ సందర్భంగా బయ్యారం మండలం బాలాజీ పేట గ్రామంలోని ప్రకాష్ నగర్ తండా వాసులు తమ తాండాలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ లేక గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్న పిల్లలకు చదువు చెప్పేవారు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంగన్వాడీకి టీచర్ ను కేటాయించి గర్భిణీ స్త్రీల సమస్యలు, చిన్న పిల్లల చదువులకు సహకారాన్ని అందించాలని కోరారు.

మహబూబాబాద్ పట్టణంలో 25వ వార్డు నందమూరి నగర్ కాలనీకి చెందిన మచ్చ సునిత తను పది సంవత్సరాలుగా అద్దె ఇంటిలో నివసిస్తు కుట్టు మిషన్ తో బట్టలు కుడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నానని తన భర్త దినసరి కూలీ అని గతంలో డబుల్ బెడ్రూం ఇళ్లకోసం దరఖాస్తు చేసుకొనగా స్థానిక తహసీల్దార్ విచారణకు వచ్చి మా యొక్క స్థితిని పరిశీలించారని, దయతో తమకు డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చేలా తగు న్యాయం చేయాలని కోరారు.పట్టణంలో 200 మంది దళిత కుటుంబాలకు చెందిన ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్దతిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్నామని కోవిడ్-19 వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పట్టణ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచామని,పేద పారిశుద్ధ్య కార్మికులమైన తమకు ఇంటి స్థలాలను కేటాయించి న్యాయం చేయాలని కోరారు.పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన కాలేరు మల్లయ్య ఫిబ్రవరి లో తన కూతురి వివాహం చేశానని మీ సేవాలో కళ్యాణ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోగా కొన్ని కారణాల వలన దరఖాస్తును అంగీకరించుట లేదని కళ్యాణ లక్ష్మీ పథకానికి నా యొక్క దరఖాస్తును అంగీకరించే విధంగా తనకు న్యాయం చేయాలని కోరారు.నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన రూపిరెడ్డి దిలీప్ రెడ్డి గ్రీన్ ఫీల్ హై వే రోడ్డులో తన వ్యవసాయ భూమిలో ఉన్న పివిసి వైపు లైను నష్టం జరుగుతుందని తన పైపు లైనును సర్వే చేసి నష్టానికి పరిహారం ఇప్పించేందుకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత ప్రజావాణికి విచ్చేసి జిల్లా కలెక్టర్ తో తన దృష్టికి వచ్చిన జిల్లాలోని కొంతమంది రైతుల భూ సమస్యలను అ దేవిధంగా కురవి దేవాలయ భూములు ఆక్రమణకు గురి కాకుండా సర్వే చేసి చర్యలు చేపట్టాలన్నారు. స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎం.పి వెంట ప్రజాప్రతినిధులు, ప్రజలు ఉన్నారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌కు క్షీరాభిషేకం

నర్మెట్ట, మార్చి 20, మనం న్యూస్ : నర్మెట్ట మండల కేంద్రంలోని సమైక్య కార్యాలయంలో సోమవారం మహిళా సంఘాల అధ్యక్షురాలు కేసిఆర్ సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ జీవో 11 విడుదల చేసినందుకుగాను కేసిఆర్ స్థానిక శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కి మహిళా సంఘాల అధ్యక్షురాలు గీత రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నాగేశ్వరరావు సీసీ లు కవిత కుమార్ బాలరాజు మండలంలోని మహిళా సంఘాల అధ్యక్షురాలు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా

## పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా విధుల నిర్వహణ

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



మహబూబాబాద్, మార్చి 20, (మనం ప్రతినిధి): పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా విధుల నిర్వహణ ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. సోమవారం నాడు ప్రజావాణిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాధుదరుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సిఫారసు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ వ్యవస్థ పై బాధిత ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించాలి అని ఎస్పీ అన్నారు. ఫిర్యాధుదారుల నుండి ఫిర్యాధు స్వీకరించి వెంటనే సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహబూబా బాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజూ పని దినాలలో ఉదయం 11:00 నుండి 2:00 ల వరకు ఫిర్యాధుదారులు వారి సమస్యల పరిష్కారం కోసం కలవచ్చు అని ఎస్పీ పేర్కొన్నారు.

## క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి చేయడం అప్రజాస్వామ్యం



తొర్రూరు, మార్చి 20, (మనం న్యూస్): తొర్రూరు డివిజన్‌లో మున్సిపల్ కేంద్రంలో విశ్రాంతిభవనంలో ఏర్పాటుచేసిన స్థానిక విలేకరుల సమావేశంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విరుద్ధమని హెచ్చరించారు, గత కొద్ది సంవత్సరాల ప్రజల పక్షాన విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన ఉంటున్న తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు, అధికార పార్టీకి చెందిన వాళ్లు అనుచరులు పట్టపగలే భౌతిక దాడులు చేయడము ఎంతవరకు సమంజసం అని అన్నారు, ఈ విషయాన్ని ప్రజలు విద్యార్థులు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ మెంబర్ గంధం లాలయ్య డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్ మండల ప్రెసిడెంట్ డివిజన్ కమిటీ మెంబర్ శ్రీకాంత్, నరసింహుల పేట మండల జాయింట్ సెక్రెటరీ నగేష్, తదితరులు పాల్గొన్నారు,

## పరీక్షా పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి


- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆందోళన



మహబూబాబాద్ టౌన్, మార్చి 20, (మనం న్యూస్): టీ ఎస్ పీ ఎస్ సి పరీక్షల నిర్వహణ లో వైఫల్యాలను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట .బీజేపీ జిల్లా నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. పేపర్ లీకేజీ బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచందర్ రావు మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్న పత్రాల లీకేజీ బాధ్యుల పై సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ తో లక్షల మంది నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంపై మంత్రి కేటీఆర్ సాధారణ విషయంగా చూడడం శోచనీయం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనె స్పందించి ఈ వ్యవహారం పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ,ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలని చైర్మన్ జనార్ధన్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని లీకేజీల కు కారణమైన ప్రవీణ్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనలు రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందుకున్న పోలీస్ సిబ్బంది

- అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



మహబూబాబాద్, మార్చి 20, (మనం ప్రతినిధి): వర్టికల్ పనితీరులో రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందుకున్న జిల్లా పోలీసులను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అభినందించారు. హెచ్.డి.ఎఫ్ .సి బ్యాంక్ వారు 2022 సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 75 మంది మెరిటోరియస్ మరియు ఉత్తమ పనితీరు కనబరిచిన రిసెప్షన్ ఆఫీసర్లను సత్కరించడానికి ముందుకు రాగా రిసిప్షన్ వర్టికల్ పనితీరు 2022 సంవత్సరంలో వారి క్రియాత్మక సామర్థ్యాలు, ప్రవర్తన అంశాలు, కీర్తి , సమగ్రత ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 75 మంది మెరిటోరియస్ ఫంక్షనల్ వర్టికల్ ఆఫీసర్లను ఎంపిక చేశారని తెలిపారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు రిసిప్షన్ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ చేతుల మీదుగా రివార్డ్ పురస్కారం అందించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 75 మంది మెరిటోరియస్ మరియు ఉత్తమ పనితీరు కనబరిచిన రిసెప్షన్ ఆఫీసర్లలో మహబూబాబాద్ జిల్లా నుండి ముగ్గురు రిసిప్షన్ మహిళా కానిస్టేబుల్ ఆఫీసర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ మహిళా ఏఎస్ఐ ఆ. శోభారాణి, కురవి పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ గాడిపెల్లి అనితా రాణి ,మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ ౖ.నాగమణిలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు ఫిర్యాదులు సమాచారం సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి యొక్క పాత్ర కీలకమైనదని, ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థపై నమ్మకం విశ్వాసం కల్పించడంలో రిసెప్షన్ అధికారి ముఖ్య పాత్ర వహిస్తారని తెలిపారు.

### పేపర్ లీకేజీలతో దోపిడీకి పాల్పడడం

# ఎంతవరకు సమంజసమని భగ్గుమన్న కాంగ్రెస్

- సర్కారు చేతగాని తనంపై దర్నా
- వికారాబాద్ జిల్లా తాండూరులో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
- టీఎస్పీఎస్సీపై సిట్టింగ్ జడ్జి, సిఐడీలతో విచారణకు డిమాండ్





తాండూరు, మార్చి 20, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. తమ స్వార్థం కోసం నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో నిర్వహించిన గ్రూప్ పరీక్షలలో కూడలో కవిత హస్తంతో పేపర్లను లీకేజీ చేశారని ఆరోపించారు. తాజాగా టీఎస్పీఎస్సీ పేపర్లను కూడ లీకేజీ చేశారని, ఇందులో మంత్రి కేటీఆర్, అతని పీఏ హస్తం ఉందని ఆరోపించారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ కూతురు కవితతో లిక్కర్ స్కాం చేయించి లక్షల కోట్లు దోచుకుని.. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నియామకాలు, ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేశారని అన్నారు. లిక్కర్ స్కాం, పేపర్ లీకేజీలతో మళ్లీ దోపికి పాల్పడడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తమ తప్పులను కప్పిపిచ్చుకునేందుకు సిట్ విచారణ వేశారని, ఇందులో బాధితులకు ఎలాంటి న్యాయం జరగదని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై సెట్టింగ్ జడ్జి లేదా సీబీఐ చేత విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. తమ స్వార్థం కోసం నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో నిర్వహించిన గ్రూప్ పరీక్షలలో కూడలో కవిత హస్తంతో పేపర్లను లీకేజీ చేశారని ఆరోపించారు. తాజాగా టీఎస్పీఎస్సీ పేపర్లను కూడ లీకేజీ చేశారని, ఇందులో మంత్రి కేటీఆర్, అతని పీఏ హస్తం ఉందని ఆరోపించారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ కూతురు కవితతో లిక్కర్ స్కాం చేయించి లక్షల కోట్లు దోచుకుని.. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నియామకాలు, ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేశారని అన్నారు. లిక్కర్ స్కాం, పేపర్ లీకేజీలతో మళ్లీ దోపిడీకి పాల్పడడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తమ తప్పులను కప్పిపిచ్చుకునేందుకు సిట్ విచారణ వేశారని, ఇందులో బాధితులకు ఎలాంటి న్యాయం జరగదని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై సెట్టింగ్ జడ్జి లేదా సీబీఐ చేత విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ, కవిత లిక్కర్ స్కాంలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ భగ్గుమంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రమేష్ మహరాజ్ ఆదేశాల మేరకు సోమవారం వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన దర్నాలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జెడ్పీటీసీ ధారాసింగ్, పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు.దర్నాలో నాయకులు , రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి, సర్దార్ ఖాన్, బస్వరాజ్, మాజీ వైస్ చైర్మన్ ఎంఏ అలీం, యూత్ కాంగ్రెస్ తాండూరు కార్యదర్శి కావలి సంతోష్ కుమార్, నారా అశోక్, రాము, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పేపర్ లీక్‌లకు నిరసనగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి

వికారాబాద్, మార్చి 20, మనం ప్రతినిధి: తెలంగాణ యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఆందోళన నిర్వహించారు .జిల్లాలోని వికారాబాద్ జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని తాండూర్, కోడంగల్, పరిధి నియోజకవర్గాల్లో కూడా పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పేపర్ లీకేజీలకు నిరసనగా ఆందోళనకు పూనుకున్నారు. అలాగే జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముట్టడి చేయడం జరిగింది. కలెక్టర్ కార్యాలయం దగ్గర పోలీసులకు యువజన కాంగ్రెస్ నాయకులకు తీవ్ర తోపులాట జరిగింది. పోలీసులు ఆందోళన దిగిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిన అవకతలపై ప్రభుత్వ అసమర్ధతనే కారణం నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాట మాడుతున్న ప్రభుత్వం అధికారం నుండి దిగిపోవాలి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ అని చెబుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కారకులైన కల్వకుంట్ల రామారావు మంత్రి పదవి నుండి తప్పుకోవాలి. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఇంటర్ పరీక్షల్లో కూడా జరుగుతూ ఉన్నాయి. పోలీస్ నియామకల్లో పొరపాట్లు గ్రూప్ వన్ పేపర్ లీకేజీ ప్రతి విషయంలో కూడా ప్రభుత్వ అసమర్థత తీవ్రంగా ఉంది వెంటనే దీనికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించి ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి. వెంటనే సంబంధిత అధికారులు శాఖ మంత్రులు రాజీనామా చేసి యావత్ తెలంగాణ నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలని వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ గా డిమాండ్ చేస్తున్నాము లేదంటే ఇంకా పెద్ద ఎత్తున మండలాల వారిగా నియోజకవర్గాల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున ఉద్యమాన్ని చేస్తాం పోలీసుల అక్రమ అరెస్టులకు ఇలాంటి దెబ్బలకు భయపడేది లేదు. యావత్ తెలంగాణ ప్రజానీకానికి నిరుద్యోగ యువకులకు యువజన కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## తైక్వాండో కరాటే విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్స్ ప్రధానం

- నేటి కాలంలో కరాటే ఉపయోగం చాలా ఉంది
- తైక్వాండో రాష్ట్ర ఉపాధ్యక్షుడు హెచ్ మనోహర్,జిల్లా ఉపాధ్యక్షుడు జి.సురేష్



కోడంగల్, మార్చి 20, మనం న్యూస్: కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల జూనియర్ కళాశాల మైదానంలో తైక్వాండో కరాటే పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తైక్వాండో కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాస్టర్ హెచ్ మనోహర్,జిల్లా ఉపాధ్యక్షుడు జి సురేష్ కుమార్ తైక్వాండో కరాటే విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. అనంతరం తైక్వాండో కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు హెచ్ మనోహర్ మాట్లాడుతూ టైక్వాండో అనేది ఒక యుద్ధ కళాఅని నేటి కాలంలో యువతీ యువకులు శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం పెంపొందించుటకు ఎంతో దోహదం ఏర్పడుతుందని తెలియజేశారు.పిల్లలకు చిన్నప్పటినుండి విద్యతో పాటు పలు రకాల యుద్ధ కళలు యోగ తదితర వాటిపై శిక్షణ ఇప్పించాలని చిన్నప్పటినుండే పిల్లలకు మానసిక ఒత్తిడి లకు లోను కాకుండా తోడ్పాటు అందించాలని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. కొడంగల్ నియోజకవర్గంలో పలు మండలాలలో గ్రామాలలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు టైక్వాండో కరాటే మాస్టర్ జి సురేష్ కుమార్ యువతీ యువకులకు చిన్న పిల్లలకు ఫ్రీ కోచింగ్ రోజు ఉదయం స్థానిక గరల్స్ పాఠశాలలో తైక్వాండో కరాటే నేర్పిస్తున్నారని, సమాజ సేవలో తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు . టైక్వాండో కరాటే సాధనలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని టైక్వాండో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల సాక్షిగా జి సురేష్ కుమార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు తైక్వాండో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య చర్యలపై రైతులకు డాట్ సెంటర్ శాస్త్రవేత్తల సూచనలు



వికారాబాద్, మార్చి 20, మనం ప్రతినిధి: గత నాలుగు రోజుల నుండి కురిసిన వడగొండ్ల వానతో వివిధ పంటల్లో కొన్ని ప్రాంతాల్లో రైతులు క్షేత్ర సమస్యలు ఎదురైనవి, ప్రస్తుతం వర్షాలు తగ్గిన తర్వాత రైతులు వారి పంట చేలలో తగు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా చేపటాల్సినటువంటి యాజమాన్య చర్యల గురించి డాట్ సెంటర్ తాండూరు సమన్వయకర్త మరియు శాస్త్రవేత్త కె.శేఖర్ గ సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో ప్రధాన పంట అయిన వరిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వర్షపు నీటిని తీసివేసి సిఫారసు చేసిన మోతాదులో పై పాటుగా యూరియా వేసుకోవాలి, అలాగే వరిలో తెగుళ్ల ఆశించే అవకాశం ఉన్నందున రైతులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రొపికోనజోల్ మందును 1 మిల్లీ లీటర్ ఒక లీటర్ నీటికి చొప్పున స్ప్రే చేయగలరని, ఆలస్యంగా సాగు చేస్తున్న పూత , చిన్న పచ్చికంకి దశలో ఉన్నటువంటి మొక్కజొన్న పంట చేన్లలోని అధిక వర్షపు నీటిని త్వరగా తీసివేసి పైపాటుగా సుమారు 20 కేజీల యూరియా మరియు 10 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చొప్పున కలిపి ఎకరానికి వేయాలని సూచించారు. ఇతర ఆరుతడి పంటలు, కూరగాయపంటల చేల్లో నీటిని తీసివేసి పైపాటుగా రెండు శాతం యూరియా లేదా ఒక శాతం పొటాషియం నైట్రేట్ చొప్పున పిచికారి చేయాల్సిందిగా సూచించారు. యమున సస్యరక్షణ శాస్త్రవేత్త తెలుపుతూ మొదటి దశలో ఆకులపై అగ్గి తెగులు లక్షణాలు గమనిస్తే వర్షాలు తగ్గిన తర్వాత నివారణకు ఐసో ప్రోథయోలిన్ మందును 1.5 మిల్లీ లీటర్ ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు.

## టియస్ పియస్సీ పేపర్ల లీకేజీ చేయడం దుర్మార్గం



కోడంగల్, మార్చి 20, మనం న్యూస్: ఇటీవల గ్రూప్1 పోటీపరీక్షల పేపర్లు లీకేజీ కావడం దుర్మార్గం అని బిజెపి నాయకులు వాపోయారు. ఈఘటన కోడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, అధికార పార్టీకి చెందిన వారే పేపర్ లీకేజీ పాల్పడుతున్నారనీ, పేపర్ లీకేజీ పాల్పడిన దుండగుల శిక్షించాలని,అభ్యర్థులకు నష్టపరిహారం కింద ఒకలక్ష రూపాయలు అందించాలని వారు డిమాండ్ చేశారు.2016లో నిర్వహించిన గ్రూప్ 1లో ఒకే మండలానికి చెందిన వారు40 మందికి ఉద్యోగాలు రావడంలో కూడా అన్యాయం జరిగిందని, అప్పటి దుర్మార్గానికి పాల్పడిన వారిని కూడా గుర్తించి, వారిని శిక్షించాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండ్రు నర్సిములు, సీనియర్ నాయకులు పున్నంచంద్ లాహోటి, నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, కూరవెంకటయ్య, బంటు రమేష్, చంద్రప్ప, రాము, మోహన్ రావు, బంధ్యప్ప, సిబి వెంకటేష్, కరాటే శ్రీను, పాండురంగం, జములప్ప, సాయి, లక్ష్మయ్య, వెంకటయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### జెనీవాలో ఐక్యరాజ్యసమితి 52వ

## మానవ హక్కుల మండలి సమావేశానికి హాజరైన సంపత్




బషీరాబాద్, మార్చి 20, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల బద్లాపూర్ గ్రామానికి చెందిన మెట్టు సాయి సంపత్ ఈకో పాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు జెనీవాలో ఐక్యరాజ్యసమితి 52వ మానవ హక్కుల మండలి సమావేశానికి 28 ఫిబ్రవరి న హాజరై ఆ సమావేశంలో భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభ్యున్నతి హక్కుల గురించి అనేక కార్యక్రమాల నివేదికను వారికి సమర్పించారు అదేవిధంగా మధ్యప్రదేశ్లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఒక దళిత విద్యార్థికి అందించిన కోటి రూపాయల స్కాలర్షిప్ గురించి అసెంబ్లీలో తెలియజేశారు మన దేశంలో దళితులు మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన వారితో కులానికి మతానికి సంబంధం లేకుండా దేశంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పిస్తుందని రాష్ట్రపతి మరియు ప్రధాన మంత్రులు పీఠం దక్కించుకోవడం దీనికి ఉదాహరణ అని తెలియజేశాను. తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలు ప్రత్యేకంగా దళిత బంధు గురించి వివరిస్తూ దళిత బంధు దళితుల సామాజిక ఆర్థికంగా స్వాతంత్రంగా ఎదగడానికి సాయపడుతుందని మరియు ఇది పారిశ్రామిక సామర్థ్యం నైపుణ్యాలను మెరుగుపరిస్తుందని తెలియజేశాను ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలంటే ఈకో పాన్ పౌండేషన్ కి ప్రభుత్వం సహా సహకారాలు అందిస్తే ఇంకా ముందుకు వెళ్తామని అన్నారు.

## ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు

- పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం
- తాండూరు మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి

తాండూరు, మార్చి21 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వరుసగా మూడో వారం ప్రజావాణి నిర్వహించారు. వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 6 ఫిర్యాదులు అందించనట్లు మేనేజర్ నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కార్యాలయంలో ఉదయం 10-30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కొనసాగింది. మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈ రంగనాథంలు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నిర్ణీయ సమయం వరకు మొత్తం 6 ఫిర్యాదులు అందినట్లు మేనేజర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఇందులో 5 ఆసరా ఫించన్లు సంబంధిచిన ఫిర్యాదులు అందగా.. మిగతా ఒక్కటి టౌన్ ప్లానింగ్కు సంబంధించి ఫిర్యాదు అందిందని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విభాగాలకు పంపించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోవైపు ప్రతివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలోని పారిశుద్ధ్యం, తాగునీరు, టౌన్ ప్లానింగ్ సమస్యలు, ఆసరా ఫించన్లు, బర్త్ అండ్ డెర్త్ సర్టిఫికెట్ సమస్యలపై ఫిర్యాదులు చేసుకోవాలని సూచించారు. సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, ఇంజనీరింగ్ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత సర్పంచ్




కోటపల్లి, మార్చి 20, (మనం న్యూస్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ద్వారా వచ్చిన పరీక్ష ప్యాడ్లను స్థానిక సర్పంచ్ నక్కల విజయలక్ష్మి,ఉప సర్పంచ్ రియాజుద్దీన్ , ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా కష్టపడి చదివి, మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మత్సశాఖ మాజీ చైర్మన్ నక్కల బందయ్య, విద్యా కమిటీ చైర్మన్ యాదగిరి, నర్సింలు, శీను నాయక్, రమేష్, కిరణ్ కుమార్, ప్రేమ్ కుమార్, గంగారం పద్మారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్**

## కేసీఆర్ సార్ ముందు చూపుతోనే కంటి వెలుగు పథకం

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, మార్చి 20, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా,భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని బాల్ భవన్ లో కంటి వెలుగు పథకం క్యాంపును సందర్శించారు. కెసిఆర్ సార్ ముందుచూపుతోనే కంటి వెలుగు పథకం ఆవిష్కరణ జరిగిందని, కంటి చూపు మందగించిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు పథకం యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కలిసిన

- ఈకో పాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు సాయి సంపత్



బషీరాబాద్, మార్చి 20, మనం న్యూస్: బషీరాబాద్ మండలం లో బద్లాపూర్ గ్రామానికి చెందిన మెట్టు సాయి సంపత్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది జెనీవాలో ఫిబ్రవరి 28న ఐక్యరాజ్యసమితి 52వ మానవ హక్కుల మండలి సమావేశానికి హాజరై మనదేశంలో దళితులు మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన వారితో కులానికి మతానికి సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పిస్తుందని అక్కడ సమావేశంలో మాట్లాడడం జరిగింది కాబట్టి ఈ సందర్భంలో మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. మరియు మెట్టి సాయి సంపత్ నుకలెక్టర్ అభినందించాడు

## 23 తారీకు తేదీన మైనార్టీ కార్పొరేషన్ లోన్ లబ్ధిదారుల ఎంపిక

- ఎంపీడీవో రమేష్



బషీరాబాద్, మార్చి 20, మనం న్యూస్: బషీరాబాద్ మండలం లో మైనార్టీ కార్పొరేషన్ కి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 23 తారీకు గురువారం రోజు11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీడీవో రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు 2022-23 సంవత్సరంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న పత్రాలు తీసుకొని ఎంపీడీవో కార్యాలయంకి హాజరుకావాలని కోరారు

## 23 తారీకు తేదీన మైనార్టీ కార్పొరేషన్ లోన్ లబ్ధిదారుల ఎంపిక

- ఎంపీడీవో చంద్రశేఖర్



వికారాబాద్/ధారూర్, మార్చి 20, మనం న్యూస్: ధారూర్ మండలం లో మైనార్టీ కార్పొరేషన్ కి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 23 తేదీ గురువారం రోజు ఉదయం 11:30 గంటలకు ఎంపీడీవో ధారూర్ కార్యాలయంలో ధారూర్ మండల కేంద్రనికి సంబం ధించిన లబ్ధిదారులు నాగసముందర్ గ్రామ పంచాయతీ లో నాగారం గ్రామ పంచాయతీలో లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు, 2022-23 సంవత్సరంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న పత్రాలు తీసుకొని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులు హాజరుకావాలని ఆయన కోరారు.

## కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన సెర్ప్ ఉద్యోగులు



వికారాబాద్, మార్చి 20, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, నివాస ఆవరణలో వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని సెర్ప్ ఉద్యోగులు సోమవారం నాడు జీవో నెం 11 ను ప్రభుత్వం విడుదల చేసిన శుభ సందర్భంగా కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి గౌరవ కెసిఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఎమ్మెల్యే గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ ఏపీఎంలు, సీసీ లు పాల్గొన్నారు.

# నల్గొండ
## సూర్యాపేట-యాదాద్రి

## బుక్ కీపర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 20 (మనం న్యూస్): మండలంలోని లచ్చమ్మ గూడ గ్రామానికి చెందిన మహిళా సంఘాల బుక్ కీపర్ ఎం అరుణ మహిళా సంఘాల వద్ద లోన్లు ఇప్పిచ్చి డబ్బులు వసూలు చేస్తుందని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి కు భాను మతి అనే మహిళా సంఘం సభ్యురాలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భానుమతి మాట్లాడుతూ అరుణ అనే బుక్ కీపర్ మహిళా సంఘాలకు లోన్లు ఇప్పిస్తూ లక్ష రూపాయలకు వెయ్యి రూపాయల లెక్క కమీషన్ వసూలు చేస్తుందని ఆమె ఫిర్యాదు చేశారు, గ్రామంలో ఉన్న 40 సంఘాల వద్ద ఇలానే వసూలు చేస్తుందని దీనిపై అడిగితే ఎవరికి చెబితే వారికి చెప్పుకో పో అని దురుసుగా ప్రవర్తిస్తుందని అన్నారు. తనపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

## సృష్టికి ప్రతి సృష్టి అవయవదానం



సూర్యాపేట టౌన్, మార్చి 20, మనం న్యూస్: సృష్టికి ప్రతి సృష్టి అవయవదానమని, ప్రతి ఒక్కరు అవయవదానం చేయాలని స్పందన సేవా సంస్థ కార్యకర్త గుండ వెంకటప్పయ్య అన్నారు. సోమవారం పిప్పళ్ల ఉమ స్వచ్ఛంధంగా అవయవదానం చేసేందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అవయవదానం చేయదలచిన వారు 9848159108, 8341388431 చరవాణిలను సంప్రదించాలని కొరారు.

## పంట నష్టాన్ని పరిశీలిస్తున్న ఎఈఓ



తిరుమలగిరి, మార్చి 20, మనం న్యూస్: మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో ఈదురు గాలులు, వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంట పోలాలను వ్యవసాయ విస్తరణ అధికారి(ఎఈఓ) వెంకట్ రెడ్డి రైతులతో కలిసి సోమవారం పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడగండ్ల వాన, ఈదురు గాలులకు దెబ్బతిన్న వరిపంట వివరాలను సేకరించి నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తామని తెలిపారు. పరిశీలించిన వారిలో రైతు సమన్వయ సమితి కో ఆర్డీనేటర్ రాయల ఉపేందర్, ఎర్ర శ్రీనివాస్, వేముల రాముల, ఐలయ్య, కోమరయ్య, తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి



తుంగతుర్తి, మార్చి 20, మనం న్యూస్: టిఎస్‌పిఎస్ పేపర్ లికేజీ పై బాధ్యత వహిస్తు రాష్ట్ర ఐటి మంత్రి కేటిఆర్ వెంటనే తన పదవికి రాజీనామ చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో భాజాపా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ పార్టీ యమపాశంల మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక పక్క లిక్కర్ స్కాం, మరోపక్క పరీక్ష పత్రాల లికేజీ జరగటంతో యువత ఆందోళనలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పిలుపు మేరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పూలమ్మ, మహేందర్, నరేష్, యాదగిరి, సోమన్న, రమేష్, వెంకన్న, సందీప్ తదితరులు పాల్గోన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



గరిడేపల్లి, మార్చి 20, మనం న్యూస్: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గత 3రోజులుగా కురిసిన అకాల వర్షం వలన నెలమట్టమైన పంటలను సీపీఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఏకరానికి రూ. 20వేల నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అప్పయ్య, తిరపయ్య, పుల్లయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



సూర్యాపేట టౌన్ మార్చి 20, మనం న్యూస్: 25, 26 తేదీలలో జిల్లాలో నిర్వహించ బోయే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని మల్ల వెంకట నర్సింహరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గోని మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రధాని మోడీ, అమిత్‌షా నేతృత్వంలో బీజేపి ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ, ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని అన్నారు. ఒకే భాఫ పేరుతో హిందీ, సంస్కృతాన్ని ప్రజలపై రుద్దుతుందన్నారు. పిల్లలు చదువుతున్న పాఠ్యాంశాలలో సైతం జ్యోతిష్యాన్ని, సంస్కృతాన్ని చేర్చుతున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తు వ్యక్తుల స్వేచ్ఛను, ప్రశ్నిస్తున్న వారిపై దేశద్రోహం కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నిర్వహించబోయే జన చైతన్య యాత్రకు బిజేపేతర శక్తులు, వామపక్ష శ్రేయేభిలాషులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మట్టిపెల్లి సైదులు, వెంకటేశ్వర్లు, కోట గోపి, ఏకలక్ష్మీ, నరసింహరావు, గోవింద్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
- మనఊరు మనబడి కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీచైర్మన్ సందీప్ రెడ్డి, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి





బీబీనగర్, మార్చి 20 (మనం న్యూస్): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం మన ఊరి మనబడి పథకం కింద అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా జమీలాపేట్, భట్టుగూడెం గ్రామాల్లో అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ప్రభుత్వ పాఠశాలలో బోధన విధానం కూడా ఆంగ్ల మాధ్యమంలో ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని అన్నారు. ఎమ్మెల్యే తరగతి గదిలో బోర్డుపై ఎ ప్లస్ బి హోల్ స్క్వేర్ ఫార్ములా ను రాసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, సర్పంచులు కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి, గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీలు యర్కల విజయలక్ష్మి పాండురంగం గౌడ్, గోరుకంటి బాలచందర్, ఎంఈవో నాగవర్ధన్ రెడ్డి, ఉపసర్పంచులు శ్రీకాంత్ యాదవ్, గెగ్గలపల్లి సంజీవరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు, పాఠశాలల సిబ్బంది, విద్యాకమిటీ చైర్మన్లు, తదితర పాల్గొన్నారు.

**పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఒక వరం**

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఒక వరమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అదేవిధంగా చెక్కులతో పాటు ఎమ్మెల్యే పైళ్ల సొంత డబ్బుతో పోచంపల్లి పట్టు వస్త్రాలను లబ్ధిదారులకు ఆడపడుచు లాంఛనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, స్థానిక సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్ళీ అధికారం బీఆర్‌ఎస్‌దే

- 27 నుంచి ఆత్మీయ సమ్మేళనం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





హుజూర్‌నగర్, మార్చి 20, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీ వస్తుందని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ సోమవారం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యనాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈనెల 27 నుండి హుజూర్ నగర్ నియోజకవర్గంలో చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనం యాత్ర ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 27న గరిడేపల్లి, 28న హుజూర్‌నగర్, 31న నేరేడుచర్ల, ఏప్రిల్ 2న పెంచికల్‌దిన్నే గ్రామం, 3న మేళ్ళచెర్వు, 4న జాన్‌పహడ్, 7న కీతవారిగూడెం, 9న చింతలపాలెం, 16న వర్ధాపురం, 17న మఠంపల్లి, 20న హుజూర్‌నగర్‌లో ఆత్మీయ సమ్మేళనం పాదయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మండల అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

**1వ వార్డులో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమాన్ని పట్టణంలోని 1వ వార్డు పరిధిలో ఉన్న దద్దనాలచెర్వు కాలనీలో సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ కంటివెలుగు శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ,కేఎల్ఎన్‌రావు, త్రివేణివెంకటేష్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమర బోయిన గంగరాజు, సతీష్, పట్టణ మహిళ బీఆర్ఎస్ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రాల లీకేజ్ కారకులను కఠినంగా శిక్షించాలి

- ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ నిరసన



హుజూర్‌నగర్, మార్చి 20, మనం న్యూస్: ప్రశ్నాపత్రాల లీకేజీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచార చేపట్టి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమరవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్డీవో వెంకారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల లీక్ కారణంగా రద్దు అయిన పరీక్షల వలన నష్టపోయిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ. లక్ష రూపాయల నష్టపరిహారం అందించాలని, మంత్రి కేటీఆర్‌ను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షల్లో ఎన్ని అక్రమాలు జరిగాయో సీబీఐ విచారణ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముసుకుల చంద్రారెడ్డి, కుందూరు కోటిరెడ్డి, యల్లయ్య, దేనుమకొండ రామరాజు, గుండా గోపి, మందా వెంకటేశ్వర్లు, ఉమమహేశ్వర్‌రావు, సోమయ్య, గోపాల్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ..... మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

- హాజర్‌కాని ప్రజాప్రతినిధులు
- కోరం లేక సమావేశం వాయిదా



హుజూర్ నగర్, మార్చి 20, మనం న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం మళ్ళీ వాయిదా పడింది. కోరం సభ్యుల సంఖ్య లేనందున సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీడీవో శాంతకుమారి తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మళ్ళీ... మళ్ళీ... వాయిదా పడడం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశానికి హజర్ కాకపోవడం వలన ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులకు ఏ మాత్రం పట్టింపు లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల సర్వసభ్య సమావేశాలకు పూర్తిస్థాయిలో అన్ని శాఖల అధికారులు హజర్ కాకపోవడం, 7గురు ఎంపీటీసీలు ఉండి కేవలం ఇద్దరు మాత్రమే హజర్ కావడం, సర్పంచ్‌లు ఒక్కరు కూడా హజర్ కాకపోవడం పట్ల వీరికి ప్రజా సమస్యల పట్ల ఎంత నిర్లక్ష్యమో ఇట్టే అర్థమవుతుంది. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులు, వేసవిలో నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి త్రాగునీటి సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందకపోవడం వంటి సమస్యలు సర్వసభ్య సమావేశంలో చర్చించాల్సి ఉండగా అవేవి పట్టింపు లేని ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమవేశానికి హజర్ కాకపోవడం పై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు ఈ విషయం పై దృష్టి పెట్టి సర్వసభ్య సమావేశాలకు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులందరూ హజరై ప్రజాసమస్యలపై చర్చించి వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలిగించాలి

- చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ



సూర్యాపేట టౌన్, మార్చి 20, మనం న్యూస్: పట్టణంలోని మురుగు కాలువలో పేరుకుపోయిన వర్థ్యాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ సిబ్బందికి సూచించారు. సోమవారం పట్టణ ప్రగతిలో భాగంగా రూ. 28 లక్షల వ్యయంతో వ్యర్థ్యాలను తొలగించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు పేర్కోన్నారు. పట్టణంలోని 33 వార్డులోని 60 ఫిట్ల రోడ్డులోని మురుగు కాలువలోని చెత్తను తీసివేసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో వర్షకాలంలో నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడేవారని, ఆ సమస్య పునరావృత్తంకాకుండా మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో ముందస్తుగా తగిన చర్యలను తీసుకుంటున్నట్లు పేర్కోన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి భద్రమ్మ, ఇఇజికేడి ప్రసాద్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బిక్షం, మీలా వంశీ, వాంకుడోతు పద్మ, వాసు తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ మారుతారని దుష్పచారం
- తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి



హుజూర్‌నగర్, మార్చి 20, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని, అవినీతి అక్రమాల్లో కూరుకుపోయి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ భవన్‌లో జరిగిన ముఖ్య కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని విడి బీఆర్ ఎస్‌లో చేరుతున్నారని కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా దుష్పచారం చేస్తున్నారని అటువంటి విషపు ప్రచారాలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టించుకోవద్దన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఫాలోయింగ్ ఉన్న నాయకుడని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన, ఆబద్దపు ప్రచారాలు చేసిన ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ముఖ్యనాయకులు సాముల శివారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావన్‌కుమార్, జక్కుల మల్లయ్య, ముశం వెంకటేశ్వర్లు, సులువ చంద్రశేఖర్, ముక్కంటి, రామూర్తి, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్



సూర్యాపేట, మార్చి 20, మనం ప్రతినిధి: ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును వెంటనే పరిష్కరించాలని అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో ధరఖాస్తు దారుల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి ఇక్కడికి ఆర్జీదారులు వస్తున్నారని వారి నుండి స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేవిధంగా చర్యలను సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ 12, ఆర్డీఓ 4, టిఎస్ ట్రాన్స్‌కో 1, టిడబ్ల్యూ 4, డీఈఓ 1, డీటిడీఓ 1, డీఆర్ఓ 1, డిఆర్‌డీఎ 4, జనరల్ ఆసుపత్రులపై 5 ధరఖాస్తులు వచ్చినట్లు పేర్కోన్నారు. మొత్తం 33 ధరఖాస్తులు రాగా అందులో ఎక్కువ భాగం రెవెన్యూకు సంబంధించిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేష్, డీఆర్ ఓ రాజేంద్రకూమార్, ఎఓ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు

## ఉగాది పురస్కార అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు




తిరుమలగిరి, మార్చి 20, మనం న్యూస్: మండల పరిధిలోని వెలిశాల గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చల్లగుంట్ల సోమయ్యకు ఉగాది పురస్కార అవార్డు దక్కింది. సృజన ఆర్ట్ క్రియేషన్, కల్చరర్, సోషియల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 2023 పురస్కారాన్ని ఆదివారం హైదారాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవెలప్ చైర్మన్ డాక్టర్ వేణుగోపాల చారి, మాజీ స్పీకర్ మధుసుధన్‌చారిల చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.... విద్య బోధనతో పాటు పేద పిల్లలకు సమాజ సేవలు, బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడం నిరుపేద పిల్లలకు సహకారం అందించినందుకు గాను గుర్తుగా అవార్డును ప్రకటించారని, అవార్డు అందుకోవడం తనకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కోన్నారు.

## పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జిపై విచారణ జరిపించాలని..

# బీజేపీ శ్రేణుల నిరసన దీక్ష

కరీంనగర్, మార్చి 20 (మనం న్యూస్)ః పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ టిఎస్పీఎస్సీ పేపర్ల సంఘటనతో ప్రమేయం ఉన్న దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తూ వారి జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. నిరుద్యోగులంతా సంఘటితశక్తిగా మారి కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించిన దాఖలాలు లేవని, గతంలో నిర్వహించిన పరీక్షలపై కూడా అనేక అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. తొమ్మిదేళ్ల కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదని, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటు, వారి నోట్లోమట్టికొడుతుందనిమండిపడ్డారు. కనీసం నిరుద్యోగులను ఆదుకోవడానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగ భృతి రూపాయలు 3016 లు అందించలేని దౌర్భాగ్య స్థితిలో కెసిఆర్ ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. మాయమాటలతో మోసపూరిత వాగ్దానాలతో ఇన్నేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వంనిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు.గతంలో నిర్వహించిన అనేక పరీక్షల్లో కూడా ఇలాంటి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడం కెసిఆర్ ప్రభుత్వ పాలనపనితీరుకు , వైఫల్యాలకునిదర్శనమన్నారు. గతంలో ఇంటర్ బోర్డు పరీక్షల్లో జరిగిన తప్పుల వల్ల కూడా 30 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు ఎంసెట్ పరీక్ష పేపర్ లీకు చేసిన దోషులను కూడా ఇప్పటివరకు శిక్షించలేదని, తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి పరీక్షల పేపర్



లీకు చేస్తూ నిరుద్యోగ యువతను కెసిఆర్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. టిఎస్పిఎస్సి బోర్డు యాజమాన్యంపై , పేపర్ లీకులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, నిరుద్యోగులు అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఐటి మంత్రి కేటీఆర్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి రాజీనామా చేయాలని, లేకపోతే మంత్రివర్గం నుండి ఆయనను తప్పించా లని , పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కరీంనగర్ అసెంబ్లీనియోజకవర్గ బిజెపి పక్షాన ఈ సందర్భంగాడిమాండ్ చేస్తున్నామన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, కొరటాల శివరామయ్య,కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, పుప్పాల రఘు, కార్పొరేటర్ రాపర్తి విజయ, నాగసముద్రం ప్రవీణ్, బండ రమణారెడ్డి, జాడి బాల్ రెడ్డి, మునిగంటి కుమార్ , ఉప్పరపల్లి శ్రీనివాస్ ,పాదం శివరాజ్, కడార్ల రతన్ కుమార్, దాసరి రమణారెడ్డి కొత్త ప్రభాకర్ రెడ్డి, మామిడి చైతన్య, మామిడి రమేష్, రాగి సత్యనారాయణ ,లాల మురళి, కైలాస నవీన్, దేవి శెట్టి నవీన్ కుమార్, కూర మైపాల్ రెడ్డి, ధీరజ్, ప్రశాంత్, శ్రీనివాస్ , అనిల్, నాంపల్లి శ్రీనివాస్, వరల జ్యోతి, బైరి చంద్రకళ, గుండఅరుణ, సోనీ, రాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



వీణవంక- మార్చి20(మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బిజేపిపార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జి మాడగౌతమ్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లుపంపిణి చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే ఎలుబాక గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు పోలు రాజుతో పాటు పలువురు ఈటల అభిమానులు చరవా ణి ద్వారా ఈటల రాజేందర్‌కు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు రామిడిఆదిరెడ్డి, నాయకులు పెద్ది మల్లారెడ్డి, అల్లపురెడ్డి దేవేందర్‌రెడ్డి, బుర్ర కుమార్, అబ్దుల్ అఖిల్,మారం తిరుపతిరెడ్డి, సంధి సురేందర్‌రెడ్డి, కొమురయ్య తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మక్కపల్లిలో ఈటల జన్మదిన వేడుకలు



వీణవంక- మార్చి20(మనం న్యూస్): మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో మద్దుల ప్రశాంత్‌పటేల్ ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈటల రాజేందర్ ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలకు సేవలందించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంకూరి సమ్మయ్య, గెల్లు శీను, మేకల రాజిరెడ్డి, నందికొండ కొండారెడ్డి, గోపి పరశురాంరెడ్డి, రాజు, స్వామి, తిరుపతిరెడ్డి, ఇంద్రారెడ్డి, సమ్మయ్య, మర్రి పర్వతాలు, శెట్టి ప్రదీప్, గెల్లు ఓంప్రకాష్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.2

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం



జమ్మికుంట రూరల్, మార్చి20(మనం న్యూస్): జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి ఇనుగాల క్రాంతి సోమవారం 10వేల116/-రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొజ్జం తిరుపతి రెడ్డి, ఇటీకాల రవీందర్ పోతరాజు కుమారస్వామి మరియు మాచనపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక ముగింపు శిబిరం

పెద్దపల్లి, మార్చి 20 (మనం ప్రతినిధి): గాయత్రి డిగ్రీ మరియు ఫీజీ కళాశాల విద్యార్థులు గల ఏడు రోజులుగా మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం ముగించారు. ఈకార్యక్రమానికి కానపర్తి శ్రీనివాసరావు బిఈ (మైనింగ్/ఓయూ) మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా, వాటన్నింటిని ఒక ప్లాస్టిక్ డబ్బాలో వేసి చెత్తకుండిలో వేయాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటరీలకు రాఘవాపూర్ గ్రామ కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు





ఏవిధంగా ఎదుర్కోవాలనే పలు సూచనలు చేశారు. అనంతరం గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో చదువుతో పాటు సామాజిక సేవ అలవస్తుందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. అనంతరం రాఘవాపూర్ గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో గాయత్రి డిగ్రీ, ఫీజీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి ఎం ఏ సమద్, అధ్యాపకులు రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

### దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



జమ్మికుంట రూరల్, మార్చి 20 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లిలో గత మూడు రోజులుగా కురుస్తున్న వడగండ్ల వర్షం కారణంగాదెబ్బతిన్న పంటలను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరపల్లి, కాపులపల్లే గ్రామాల్లో వడగండ్ల వర్షం కారణంగా దాదాపు రెండు వందల ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రజలను, రైతులను మరిచిపోయినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్ ఇప్పటికైనా రైతుల పంట నష్టాన్నీ అధికారులతో అంచనా వేయించి ఎకరానికి నలబై వేయిల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, కసుబోజు ల వెంకన్న, పొల్సాని సంతోష్ రావు, కోరపెల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఎర్రబెల్లి తిరుపతి రావు, రైతులు కోమల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, నరోత్తంరెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

### ఇంటర్ పరీక్షకు 5900విద్యార్థులు హాజరు

#### ఇంటర్ పరీక్ష ప్రశాంతం

#### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన


పెద్దపల్లి,మార్చి20(మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ పరీక్ష ఐదవ రోజు ప్రశాంతంగా జరిగిందని, సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథ్స్ పేపర్1, బాటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1పరీక్ష జరగగా (5900)మంది పరీక్షకు హాజరు కాగా, (320) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనరల్, వోకేషనల్ కలిపి 6220 మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు (4939)మందికి గాను (4711)మంది హాజరు కాగా, (228) మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (1281)మందికి గాను (1189) మంది హాజరు కాగా (92) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తం జిల్లాలో సోమవారం 94.90శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

### మార్చి 28న వైద్య పోస్టులకు వాన్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

#### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, మార్చి20(మనం ప్రతినిధి): జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 6వైద్యల పోస్టులకు మార్చి-28న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న (6) సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ కోసం అర్హులైన వైద్యుల వద్ద నుండి మార్చి 28 ఉదయం 11గంటలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారములను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందజేయాలని, మార్చి 28న మధ్యాహ్నం 12గంటల నుండి పెద్దపల్లి జిల్లా హాసుపత్రిలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. (2)పోస్టులు జనరల్ మెడిసిన్ వారికి ప్రాధాన్యత కలదని, మిగతా పోస్టులకు ఎంబిబిఎస్ వైద్యులు కూడా దరఖాస్తు చేసుకోగలరని, పూర్తి వివరాల కొరకు పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె.శ్రీధర్, సెల్‌నంబర్ 8499061999లో సంప్రదించాలని,దరఖాస్తు ఫారంతో కూడిన మిగతా పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందాలని, జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

### పల్లె ప్రగతి, గ్రామ పారిశుధ్య ప్రణాళిక



తిమ్మాపూర్, మార్చి 20 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో సోమవారం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామ పారిశుధ్య ప్రణాళిక తయారీపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల సౌకర్యం, ఇంకుడు గుంతల నిర్మాణం, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, గ్రామంలోని వివిధ సంస్థల పారిశుధ్య వసతులపై సమగ్ర సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పలువురు టీం అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి కేతిరెడ్డి వనితదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం పై సమగ్ర సర్వే నివేదిక తయారు చేసినట్లుగా అన్ని గ్రామాలు కూడా పారిశుద్ధ్యం పై సమగ్ర నివేదిక తయారు చేసి ఇంకా మిగిలిపోయిన పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసి, జిల్లా స్థాయిలో మండలాన్ని ముందు వరుసలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల అంజయ్య, ఉప-సర్పంచ్ ప్రణీత్ రెడ్డి, ఎంపీటీసీ కిన్నెర సుజాత సారయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీఓ కిరణ్ కుమార్, స్వచ్ఛభారత్ మిషన్ టీం సభ్యులు టి. రమేష్, కే. వేణుప్రసాద్, డీటీమ్ సురేందర్ శ్రీధర్, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ రవి , ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, ఫీల్ అసిస్టెంట్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పెద్దపల్లి

### సమాజసేవకుడు ఉదయనందన్‌రెడ్డికి ఘన స్వాగతం



వీణవంక-మార్చి20(మనం న్యూస్): మండలంలోని శ్రీరాములపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ దర్శనానికి సమాజ సేవకుడు, యూప్‌టీవిఅధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి విచ్చేయగా గ్రామంలోని మహిళలు మంగళహారతులతో ,డప్పుచప్పుల్లతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రతీ సంవత్సరము లక్షలాది రూపాయలు వెచ్చించిపేదలకు ,విద్యార్థులకు ,రోగులకు కష్టాలలో ఉన్నమండలప్రజలకు సమాజసేవ చేస్తున్నందుకుగాను గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్యబాపురావు ఉదయ్‌నందన్‌రెడ్డికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామములో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి తనవంతు తోడ్పాటు అందిస్తానని గ్రామస్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి,ఆలయకమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మ్యాడగోని తిరుపతిగౌడ్, బొబ్బలశ్రీనివాస్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి, దేవుని శ్రీనివాస్, రాజయ్య, తిరుపతయ్య, ప్రసాద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు




వీణవంక-మార్చి20(మనంన్యూస్): మండలంలోని బిజేపి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి,కొల్లూరి సంధ్యబాపురావు, విజయ్‌రెడ్డి, విజయ్ శ్రీనివాస్ లు సోమవారం ఈటల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని తన నివాసంలో ఈటలను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈటలరాజేందర్ నాయకత్వంలో రాష్ట్రంలో బిజేపి పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు




ఇల్లందకుంట, మార్చి 20 (మనం న్యూస్)ః హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి అనాథశ్రమం లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల హృదయంలో నిలిచిన నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. ఆయనకు సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి జ్యోష్న శ్రీనివాస్, ఉప్పుల రమేష్, రావుల విజయ్ బాబు, తిరుపతి రెడ్డి, భినవేని మహిపాల్ యాదవ్, కళ్యం సత్యనారాయణ రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి,శ్రీ షఫీ, అంతం ఎల్లారెడ్డి, గురుకుంట్ల సాంబయ్య, మురహరి గోపాల్ ,కొత్త శ్రీనివాస్, రియాజ్, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్,జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, చదువు సాయిరెడ్డి, సధాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అబ్బిడి సురేందర్ రెడ్డి,నూనె శివ, రమణాచారి, దేవేందర్, చీపతి శ్రీకాంత్, సంజీవరెడ్డి, పమిండ్ల రాజు, జంగం సమ్మయ్య, రమేష్, స్వామిదాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### టిఎస్పీఎస్సీ బోర్డు కమిటీని రద్దు చేయాలని బిఎస్పీ ధర్నా



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 20 (మనం న్యూస్)ః టిఎస్పీఎస్సి బోర్డు కమిటీ రద్దు చేయడంతో పాటు బోర్డు చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ, బిఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్ర మాట్లాడుతూ పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య,రాష్ట్ర నార్త్ మహిళ కన్వీనర్ అక్కినపల్లి శిరీష,జోనల్ మహిళ కన్వీనర్ జన్ను స్వరూప, జిల్లా ఇంచర్జ్ మంద బాలయ్య ,జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్ కార్యదర్శిలు కొంకటీ శేఖర్,బడుగు నరేష్,కుమ్మరి సంపత్,మరేపల్లి మోగిలయ్య,జిల్లా కోశాధికారి కంపెళ్ళి రాజు,అసెంబ్లీ అధ్యక్షులు గాలి అనిల్ కుమార్,బోనగిరి ప్రభాకర్, నల్లాల రాజేందర్,మహిళ కన్వీనర్ అల్లూరి అనురాధ, కంపెల్లి విజయ,టౌన్ అధ్యక్షులు అస్తపురం మధు, తదితరులు పాల్గొన్నారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**ప్యాకేజీ తీసుకొని లీకేజీ చేస్తున్న మంత్రి కేటీఆర్‌ను భర్తరఫ్ చేయాలి**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర డిమాండ్**

**ప్రజలను ప్రక్కదోవ పట్టించేందుకు కేటీఆర్ బిజెపిపై ఆరోపణలు**

**జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు**

**టిఎస్పీఎస్ అభ్యర్థులందరికీ నష్టపరిహారం**

**కింద లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్**




సత్తుపల్లి, మార్చి 20 (మనం న్యూస్) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు, సోమవారం సత్తుపల్లి లోని తాహాశీల్దార్ కార్యాలయం నందు, సత్తుపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో టిఎస్పీఎస్సి నిర్వహించిన పోటీ పరీక్షల పేపర్ల లీకేజీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు, సత్తుపల్లి మండల తాహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర మాట్లాడుతూ, టీఎస్పీఎస్సీ పూర్తిగా అవినీతిమయమై పోయిందని, బీఆర్ఎస్ మంత్రుల కబంధహస్తాలలో చెక్కుకొనిపోయిందని, ప్యాకేజీలు తీసుకొని లీకేజీ చేస్తున్న కెటి రామారావు ని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, అదే విధంగా సిట్టింగ్ జడ్జితో ఈ వ్యవహారాన్ని విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, టీఎస్పీఎస్సీ పోటీ పరీక్షలకు హాజరైనటువంటి అభ్యర్థులందరికీ లక్ష రూపాయలు నష్టపరహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు, అనంతరంజిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ, టిఎస్పిఎస్సి పోటీపరీక్షల పేపర్ల లీకేజీ వెనక ప్రభుత్వ పెద్దల హస్తము ఉందనే అనుమానం కలుగుతుందని, కాబట్టి సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, ఏదైతే ప్రభుత్వం నియమించిన సి ట్ దర్యాప్తు సంస్థ తమకు, నమ్మకం ,విశ్వాసం లేదని ఇంతకుముందు సిట్ దర్యాప్తు సంస్థ నిర్వహించిన కేసులన్నీ బుట్ట దాఖలాలు అయ్యాయని, పోటీ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, లీకేజీ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు బిజెపి అభ్యర్థి ఉన్నాడని అసత్య ప్రచారం చేస్తుందని, ఇది పూర్తిగా అసత్యమని, నిరుద్యోగులను ప్రజలను పక్కదారి పట్టించటం కోసం కేటి రామారావు ఈ విధంగా ఎదురుదాడి చేస్తున్నారని,నిరుద్యోగులను ఏమార్చడం కోసం వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందని కానీ వాటిని భర్తీ చేయటం బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే ఏదో ఒక లోపంతో నోటిఫికేషన్లు ఇవ్వడం, అవి కోర్టుకు వెళ్లడం జరుగుతుందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే టీఎస్పీఎస్సీ చైర్మన్ ను ప్రస్తుత అధికార యంత్రాంగాన్ని తొలగించి నీతివంతమైన అధికారులను నియమించాలని, భవిష్యత్తులో ఇలాంటి లీకేజీ వ్యవహారం జరక్కుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగ స్వామి , వేంసూరు మండల అధ్యక్షులు పర్సా రాంబాబు , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి , బీజేవైఎం జిల్లా కార్యదర్శి పాలా నాగ సురేందర్ రెడ్డి , మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహమతుల్లా , ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ నరేష్ , నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్లమోతుల నాని బాబు , సత్తుపల్లి మండల కార్యదర్శి సాలి కృష్ణ స్వామి , కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు షేక్ సుభాని ,సీనియర్ నాయకులు చెక్కా మధుసూదన్ రావు , యువ నాయకులు తిరుపతి రావు ,భాస్కర్ ,నియోజకవర్గ విస్తారక్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం మార్కెట్ అంతర్జాతీయ మార్కెట్ కి చిరునామాగా చేస్తాం

**- తేజ రకం మిర్చికి రికార్డు స్థాయిల్లో ధరలు**

**- క్వింటాకు రూ.25,550**

**- జెండా పాటలో పాల్గొన్న మంత్రి పువ్వాడ**



ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో) : ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో తేజ రకం కొత్త మిర్చికి రికార్డు స్థాయిలో ధర పలికిం ది. ఖమ్మం మార్కెట్ చరిత్రలో అత్యధికంగా క్వింటాల్ మిర్చికి రూ.25,550 పలకడం ఇదే ప్రథమం. ఖమ్మం మార్కెట్ ను అంతర్జాతీయ మార్కెట్ కు చిరునామాగా తీర్చిదిద్దుతామని చిల్లీస్ కు హబ్ గా చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మిర్చి మార్కెట్ నందు నిర్వహించిన జెండా పాటలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని జెండా పట్టి ధర నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ ప్రభుత్వంలో ఖమ్మం మిర్చి మార్కెట్ లో రికార్డు స్థాయిలో ధర పలికింది అని పేర్కొన్నారు. కొన్ని క్వింటాలే కాదు...రైతులు పండించిన ప్రతి బస్తాలనూ కొనుగోలు చేస్తారన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం లాభసాటిగా మారిందని, మనం పండించే మిర్చి అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందన్నారు. ఖమ్మంలో చైనా దేశం మిర్చి కంపెనీలు ఖమ్మంలో ఏర్పాటు చేసి చైనా కి క్వాలిటీ మిర్చి ఎగుమతి చేస్తున్నామన్నారు. మిర్చి ఘట్ కంటే రైతుల మీద ప్రేమ ఎక్కువ అని, అందుకే రైతుల ప్రయోజనాలు ముఖ్యమని అన్నారు.

## ప్రపంచ కబడ్డీ పోటీలకు ఎన్నికైన యజ్ఞతారెడ్డికి టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం



ఎర్రుపాలెం, మార్చి 20 (మనం న్యూస్): ప్రపంచ స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైనటువంటి ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన యరమల యజ్ఞతారెడ్డి ని జమలాపురం రెడ్డి కళ్యాణ మండపంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన యరమల శ్రీనివాస్ రెడ్డి నిర్మల దంపతుల కుమార్తె అయినటువంటి యజ్ఞతారెడ్డి ప్రపంచ కబడ్డీ పోటీలకు ఎన్నిక అవటం చాలా హర్షించ తగిన విషయమని గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఈ స్థాయికి ఎదగడం వారి తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని అలానే యజ్ఞతారెడ్డి పట్టుదల కారణమని వారు కొనియాడారు. ఆమె అనేక విజయం సాధించి భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు నీలం అజయ్ కుమార్, నండ్రు వెంకటేశ్వరరావు ,బండారుపల్లి రాజారావు, పాల్గొన్నారు.

## టిపిఎస్సి పరీక్ష పేపర్ లీకేజీలో ఉన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



మధిర, మార్చి 20 (మనం న్యూస్): మధిరలో టీపీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజీ కేసులో సంబంధిత వ్యక్తులను శిక్షించాలని నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో అసెంబ్లీ కేంద్రాల్లో నిరసన దీక్ష నిర్వహిస్తున్న సందర్భంలో మధిర బిజెపి కార్యాలయం నందు నాయకులు నిరసన దీక్షను చేపట్టారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ దీక్షను నిర్వహిస్తున్నట్టు వారు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను పీడిస్తూ అవినీతి కుటుంబ పాలనతో ఈ 9 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను దోచుకుంటూ రైతులు ఉద్యోగులు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి పేపర్ లీకేజీ కి సంబంధించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని లీకేజీ వల్ల నష్టపోయిన నిరుద్యోగులకు,లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు ,పట్టణ మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాపట్ల రమేష్ గుండా చంద్రశేఖర్ రెడ్డి ముఖపాటి శ్రీనివాసరావు,దళిత మోర్చా జిల్లా కార్యదర్శి, దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా నాయకులు మర్శకట్ల స్వర్ణాకర్ మండల ఉపాధ్యక్షులు పెరుమలపల్లి మోహన్ రావు మాదిరాజు సాయిరాం, ఓబీసీ అధ్యక్షులు, గరిడేపల్లి వేణు,సంపసాల వెంకటనారాయణ,ఎస్ కే జానీ మియా, ధనుంజయ శర్మ, మిరియాల వెంకటేశ్వరరావు, మల్లెల మోహన్రావు, రాము గౌడ్, కర్నాటి హనుమంతరావు,మేడిది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రివ్యూ మీటింగ్‌ల వల్ల భద్రాచలం ప్రాంతానికి ఒరిగేది ఏమీ లేదు

**శాసనసభ్యులు పొదెం వీరయ్య ఘటు వ్యాఖ్యలు**



భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్ ) : శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం 2023 సంవత్సరానికి గాను జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య గారు మాట్లాడుతూ రివ్యూ మీటింగ్ లు నిర్వహించడం వల్ల భద్రాద్రి రామునికి గాని భద్రాచలం ప్రాంత ప్రజలకు గాని ఒరిగేది ఏమీ లేదని,తెలంగాణ విభజన టైం లో భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అన్న సీఎం కేసీఆర్ గారు భద్రాచలం రాముని, భద్రాచల ప్రాంత ప్రజలను 100 కోట్లు 1000 కోట్లు అని మాయమాటలతో మోసం చేశారని ఆయన విమర్శించారు. నేను ఎన్నో సార్లు అసెంబ్లీ సాక్షిగా ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి, భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరానని, కానీ జిల్లా మంత్రి గా ఉన్న పువ్వాడ అజయ్ గాని సీఎం కేసీఆర్ కానీ ఆ విషయంపై దృష్టి చారించకుండా భద్రాచలం ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా చేశారని అన్నారు. ఒకపక్క ఆలయానికి ఆదాయం లేక కళ్యాణానికి దాతల ద్వారా ఆర్థిక సహాయాన్ని కోరుతూ కరపత్రాలు వాల్ పోస్టర్లు వేస్తుంటే. ఈరోజు నిర్వహించిన నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా నుంచి మంత్రిగా ఉన్న మీరు భద్రాచలం రాముని కళ్యాణానికి ఎంత మేరా గ్రాండ్ తీసుకురాగలిగారన్న విషయం గాని, భక్తులకు ఇబ్బందులు కలక్కుండా మీరు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి గానీ, కళ్యాణానికి విచ్చేసే భక్తులకు మీరు ఎన్ని రూములు కేటాయించారు. విషయాలపై చర్చలు జరగకుండా ఏదో టి,బిస్కెట్లు తాగడానికే రివ్యూ మీటింగ్లు పెట్టటం సరికాదని ఘాటుగా విమర్శించారు. మంత్రి పువ్వాడ అజయ్ ని కోరేది ఒక్కటే ,ఈసారి కళ్యాణానికైనా ముఖ్యమంత్రి హోదాలో సీఎం కేసీఆర్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించే విధంగా మీరు ప్రయత్నం చేయాలని కోరారు.అంతేకాకుండా భద్రాచలం రామాలయానికి,భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధికి ఇస్తానన్న 100 , వరద సాయం 1000కోట్ల అభివృద్ధి నిధుల గురించి ఈ కళ్యాణానికి సీఎం కేసీఆర్ విచ్చేసి ఒక జీవోను ప్రభుత్వం నుంచి విడుదల చేసే విధంగా మీరు ప్రయత్నం చేస్తే బాగుంటుంది అని హితవుపలికారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన భద్రాచలం రామాలయాన్ని భద్రాచలం ప్రాంత అభివృద్ధికి పూనుకోకపోతే రాముని కోపానికి,భద్రాచలం ప్రాంత ప్రజల ఆక్రోసానికి బలి కావాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అందత్వ నిర్మూలనే కంటి వెలుగు పథకం లక్ష్యం

**- కంటి వెలుగు పథకం ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం**

**- కూనవరం సర్పంచ్ ఏనికి ప్రసాద్**



మణుగూరు, మార్చి 20 (మనం న్యూస్) : భారత రాష్ట్ర సమితి జాతీయఅధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టినటువంటి కంటి వెలుగు పథకం ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలనుప్రారంభించు కున్నందుకు ఎంతో సంతోషిస్తున్నానని, తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు ఏ కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తీసుకువచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి నా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, కూనవరం గ్రామంలో కంటి సమస్యతో బాధపడుతున్నటువంటి ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క కంటి వెలుగుపథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం రెండు నెలల వరకు కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, పీవీ కాలనీ ఏరియాలలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అందరు కూడా ఈ యొక్క కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోగలరని కోరారు. జిల్లా ఎంపీటీసీ ఫోరం ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలోప్రవేశపెట్టిన అటువంటి ఈ కంటి వెలుగు పథకం పేదలకు వరం లాంటిదని, కంటి పరీక్షలు చేయించుకొని కళ్ల అద్దాలుతీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీవీ కాలనీ ఎంపీటీసీ సభ్యురాలు మచ్చ సమ్మక్క, వార్డు మెంబర్లు బర్ల శ్వేతన్, సమ్మయ్య, వంక సూరయ్య, పివి కాలనీ ఏరియా హాస్పిటల్ డాక్టర్ డి వి ఎస్ దినేష్ కుమార్, కంటి డాక్టర్ దివ్య, ఆపరేటర్ ఎస్ కే సీమా, కూనవరం ఏఎన్ఎంలు లక్ష్మి,పగిడమ్మ, ఆశ కార్యకర్తలు వై నరసమ్మ, కె విజయ కుమారి, ఎం కృష్ణకుమారి, పీ సమ్మక్క, వి రమాదేవి,మణుగూరు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మడి వీరన్న బాబు, కూనవరం గ్రామపంచాయతీ బీసీ సంఘం అధ్యక్షులు బత్తులనాగేశ్వరరావు, కూనవరం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకా అర్జున్ రావు, లియాకత్, ముసా తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగులు కేసిఆర్‌కు రుణపడి ఉంటారు



కారేపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సెర్ప్ ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రుణపడి ఉంటారని ఐకెపి ఏపిఎం సురేంద్రబాబు అన్నారు. సోమవారం కారేపల్లి ఐకెపి కార్యాలయంలొ ముఖ్యంత్రి కేసిఆర్ చిత్రపతానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పేస్కేల్ వర్తింప చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా వివిధ హోదాలలొ చాలీచాలని జీతాలతొ విధులు నిర్వహిస్తున్నామని, కేసిఆర్ నిర్ణయంతో అందరి కుటుంబాలలో సంతోషం వెల్లివిరిసిందన్నారు. తమ చిరాకల కోరికను నెరవేర్చేందుకు కృషి చేసిన మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలొ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇరుప సుమాసిని, సెర్ఫ్ ఉద్యోగులు తుమ్మలపల్లి అనిల్, షేక్ సోందు, భూక్యా చైతన్య, బాలకృష్ణ, పగడాల పుష్ప, గౌసియా, రాజేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే వల్ల భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం రూ. 60 లక్షలు ఇవ్వాలి



మధిర, మార్చి 20 (మనం న్యూస్): మధిర మండల పరిధిలోని గ్రీన్ ఫీల్ హైవే నిర్మాణంలో భాగంగా రైతులు తమ జీవనాధారమైన భూములను కోల్పోతున్నారని దీనివల్ల రైతులు జీవనాధారాన్ని కోల్పోకుండా ప్రతిఎకరానికి 60 లక్షల రూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం నాయకులు మందా సైదులు ఆధ్వర్యంలో సోమవారం బాధితు రైతులు ఆర్డీవో రవీంద్రనాథ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

# ఖమ్మం కొత్తగూడెం

## ఎమ్మెల్యే మెచ్చాను సత్కరించిన సెర్ప్ ఉద్యోగులు



దమ్మపేట, మార్చి 20 (మనం న్యూస్) : సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ జీ. వో విడుదల చేసినందుకు గాను దమ్మపేట మండల సెర్ప్ సిబ్బంది అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును వారి నివాసమైన దమ్మపేట(మండలం), తాటిసుబ్బన్న గుడెం (గ్రామం),లో మర్యాధపుర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఏ పి యం నాగేశ్వరరావు,సి సి లు గారపాటి సత్యనారాయణ. జె. శ్రీనివాస్, యస్. శ్రీనివాస్, యం. చింతయ్య, గోళ్ల. వెంకటేశ్వరరావు, కె. చిట్టి.

## విద్య మనిషి మనో నేత్రం

**ప్రముఖ సంఘ సేవకర్త పులంఖండం చంద్రశేఖర్**



మధిర, మార్చి 20 (మనం న్యూస్): నేటి సమాజంలో విద్య ద్వారానే విజ్ఞానం సాధించవచ్చని క్రమశిక్షణ తో చదివితే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకులు పుల్లం కండ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులను శేఖర్ సుమారు 40 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని తనకున్న దాంట్లో ఎంతో కొంత విద్యార్థుల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్, ఇన్చార్జి హెచ్ఎం సలీం, రిటైర్డ్ ఉద్యోగులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ల్యాప్‌టాప్ అందచేత



కారేపల్లి, మార్చి 20 (మనం న్యూస్) : కారేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఎస్‌కే అనీస్‌కు కారేపల్లి జామా మసీద్ కమిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ సోమవారం ల్యాప్‌టాప్ వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా మసీద్‌లొ ఏర్పాటు చేసిన కార్యక్రమంలొ గౌసుద్దీన్ మాట్లాడుతూ వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్‌లాల్ ఆదేశాలతొ సయ్యద్ జావీద్ సహకారంతొ ఈ ల్యాప్ టాప్ వితరణగా అందచేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి అనీస్ ఖమ్మంలోని ఒక ప్రైవేటు కళాశాలలొ ఎంబిఏ చదువుతున్నాడని, తన చదువులకు ఉపయోగపడే విధంగా ఉండేందుకు ఈకార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజాసేవలొ నితరంతరం ఉంటానని, ఇప్పటికే మసీద్ పెద్దల సహకారంతొ అనేక కార్యక్రమాలు చేపట్టానని, రాబోయు కాలంలొ సైతం ఇదే విధంగా ప్రజాసేవ కొనసాగిస్తానన్నారు. ఈకార్యక్రమంలొ ఖలీలుల్లాఖాన్, మహ్మద్ పాషా, మీరా, నసీర్, మున్వర్, జాకీర్, షబ్బీర్, ముస్తాక్, తోహిన్, కబీర్, అబ్దుల్ వాహేద్, జాఫర్ తదితరలు పాల్గొన్నారు.


## ఆర్థిక సంఘం నిధులపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి



కారేపల్లి, మార్చి 20 (మనం న్యూస్) : గ్రామాల అభివృద్ధి కొరకు 15వ ఆర్థిక సంఘం విడుదల చేసే నిధులకు సంబంధించి చేయాల్సిన పనులపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మండల ఎంపిపి మాళోత్ శకుంతలకిశోర్ అన్నారు. సోమవారం కారేపల్లి ఎంపిడివో కార్యాలయంలో ఎంపిటిసిలతొ సమావేశం నిర్వహించారు. ఈందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గ్రామాలలొ అభివృద్ధి నిధులపై ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలన్నారు. సుమారు 47లక్షల రూపాయల నిధులలొ త్రాగునీరు. పారిశుధ్యం ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని, తమ గ్రామాలలొ ఉన్నసమస్యలపై ఈ నిధులు నిబంధనల ప్రకారం వెచ్చించాలన్నారు. ఈకార్యక్రమంలొ జడ్పిటిసి వాంకుడోత్ జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు తదితరులు పాల్గొన్నారు.


## జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

**సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు**




ఖమ్మం గాంధీచౌక్, మార్చి 20 (మనం న్యూస్): ఈనెల 23న ఖమ్మం గాంధీచౌకిలో జరిగే జనచైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జన చైతన్య యాత్ర కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఈ నెల 23 వ తారీఖున గాంధీ చౌక్ లో జన చైతన్య యాత్ర బహిరంగ సభ జరగబోతుంది ఈ బహిరంగ సభలో కార్యకర్తలు సానుభూతిపరులు కార్మిక వర్గాలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమాం, రంగు హనుమంత చారి, లకావత్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో) : నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం ఆకస్మికంగా తణిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్స్తో సరిపోల్చి పరిశీలించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలెటర్స్ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు, ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికారలు, సెల్ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు.

## వివి ప్యాడ్ లను పకడ్బందీగా తరలించాలి : కలెక్టర్ కె శశాంక



మహబూబాబాద్, మార్చి 20 (మనం ప్రతినిధి): వివి ప్యాడ్ లను పకడ్బందీగా తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు.సోమవారం ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 578 ఎం–2 టైప్ వి.వి.ప్యాడ్ లను జిల్లా నుండి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి పకడ్బందీగా తిరుపతి ఇసిఐఎల్ ఫ్యాక్టరీకి తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ విభాగం తహశీల్దార్ అనురాధ బాయి, మహబూబాబాద్ తహశీల్దార్ నాగ భవాని, డిప్యూటీ తహసీల్దార్ గణేష్, సిబ్బంది బషీర్, రంజిత్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పంట నష్టంపై నివేదికలు అందించాలి : కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, మార్చి20(మనం ప్రతినిధి): అకాల వర్షాలకు కోల్పోయిన పంటల వివరాలపై నివేదికలు తక్షణం అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం పై సంబంధిత రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలకు పంటలు, ఆస్తి ప్రాణ నష్టం జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, కూలి పోవడం, ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతులు చేపట్టి విద్యుత్తు సరఫరా నిలిచిన ప్రదేశాలను తక్షణం సందర్శించి పునరుద్ధరించాలన్నారు.జిల్లాలో తొర్రుర్, దంతాలపల్లి, పెద్ద వంగర, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు తదితర మండలాలలో పంటనష్టం వివరాలు ఇస్తూ గూడూరు మండలంలో ప్రాణ నష్టం జరిగినట్లు, పెద్ద వంగర మండలంలో చనిపోయిన పాడి పశువు వివరాలు అందించాలన్నారు. మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర సమాచారం తో నివేదికలు అందించాలన్నారు.అలాగే ఉద్యాన శాఖ పంట నష్టంపై నివేదిక అందజేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఆర్డీఓ లు కొమరయ్య, రమేష్, వ్యవసాయ, ఉద్యానవన, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



భూపాలపల్లి, మార్చి 20 మనం ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ ఆశాలత, సి పి ఓ కె.శామ్యూల్ డి ఆర్ డి ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడు సంతోషంగా బ్రతకాలి అన్నది ప్రభుత్వ విధానం


-కెసిఆర్ పాలనలో చైతన్యవంతమైన సమాజ నిర్మాణం

-తెలంగాణ ప్రజల ప్రేమ గొప్పది

-అందరినీ ప్రేమిస్తున్నది

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి ప్రతినిధి మార్చి 20 (మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలందరూ కెసిఆర్ పాలనలో సామాన్యుడు సహితం సంతోషంగా బ్రతకాలి అన్నది ప్రభుత్వ విధానమని ఆ రకంగా జన రంజికమైన పాలన కెసిఆర్ అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామం గోపాల సముద్రం వద్ద నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు తో కలిసి హాజరై మాట్లాడుతూ 700 ఏళ్ల క్రితం నిర్మించిన గణపసముద్రం, వనపర్తి రాజులు నిర్మించిన గోపాల సముద్రాన్ని పునరుద్దరిస్తున్నాం. దశాబ్దాల కాలం పాటు నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో శాశ్వతంగా నిలిచిపోయే అభివృద్ధి చేశామని తెలిపారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా వనపర్తి నియోజకవర్గంలో 70 వేల ఎకరాలకు సాగునీరు అందించిన తర్వాతనే గత ఎన్నికల్లో నామినేషన్ వేశాను.పెద్ద ఎత్తున చెక్ డ్యాంల నిర్మాణం పూర్తిచేశాం. గ్రామాలు, తండాలకు సీసీ, బీటీ రహదారులను నిర్మించాం.రాష్ట్రంలో అత్యంత ఎక్కువగా సీసీ రహదారులు వేసిన నియోజకవర్గం వనపర్తి అని అన్నారు.కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలలో కరంటు, సాగునీరు, గురుకు లాలు, రైతుబంధు, రైతుభీమా, కేసీఆర్ కిట్ , కళ్యాణలక్ష్మి పథకాలు ఎందుకు లేవని ప్రశ్నించారు.వనపర్తిలో దేశంలోనే మొదటిసారి బాలికల గురుకుల వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేశామని 46 లక్షల కుటుంబాలకు ఆసరా ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తమ ప్రభుత్వం నీళ్లు, కరంటు, మౌళిక వసతుల కల్పనకు దాదాపు 80, 90 శాతం ఖర్చు చేయడం జరిగింది.రాబోయే రోజులలో ప్రజలందరికీ ఉపాధి లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగుతామని ఇప్పటి వరకు నియోజకవర్గంలో మూడువేల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది . మరో మూడు వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులకు దశలవారీగా డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ప్రజాసేవ కోసం అంకితభావంతో పని చేస్తూ చేతికి శస్త్రచికిత్స జరిగిన వైద్యులు 45 రోజులు విశ్రాంతి తీసుకోమన్నా కేవలం మూడు రోజులే విశ్రాంతి తీసుకుని పనిచేయడం జరిగిందని తెలిపారు. త్వరలో కానాయపల్లి నుండి పెద్దమందడి చెరువుకు లిఫ్టు ఏర్పాటు చేస్తాం అని అన్నారు.వేలాదిగా తరలివచ్చి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు వ్యాఖ్యలు**

తెలంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాలకు భిన్నంగా అభివృద్ధిలో ముందంజ వేసింది.కరంటు, సాగునీరు పుష్కలంగా ఉన్నది.తెలంగాణ గడపగడపకూ తాగునీరు అందించగలుగుతున్నాం.గత ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఆ ప్రభుత్వాలు ఎందుకు తాగునీరు అందించలేకపోయాయని ప్రశ్నించారు.నాడు వలసెల్లిన పాలమూరుకు ఇతర రాష్ట్రాల కూలీలు వలసవస్తున్నారు.


తాగునీళ్లు, సాగునీళ్లు, కరంటు పంచాయతీలు తెలంగాణలో లేవు .గత ప్రభుత్వాల్లో అన్నింటికీ ఆందోళనలే ఉండేవన్నారు.రైతుబంధు, రైతుభీమా పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. వనపర్తి, పాలమూరు బిడ్డలు తెలంగాణ రాష్ట్రంలో ఆనందంగా ఉన్నారు.75 ఏళ్ల నష్టపోయిన తెలంగాణ నేడు సుభిక్షమవుతున్నది.వనపర్తి జిల్లాగా ఏర్పాటు అయి ఎంతో అభివృద్ధి చెందుతున్నది.దేశంలో ఇంత అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి ఎవరూ లేరు.పచ్చని తెలంగాణ మీద నిప్పులు కురిపిస్తున్న వారిని ప్రజలు గమనించాలన్నారు. అభివృద్ధి చేస్తున్న బి ఆర్ఎస్ పార్టీని నేతలను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ గారు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీలు రఘుపతిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మండల వైస్ ప్రెసిడెంట్ రఘుప్రసాద్ , మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వేణు యాదవ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు రాజాప్రకాష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా ఏంటి?

– జిల్లాలో 6 వేల ఎకరాల్లో పంటనష్టం,

– వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,




వికారాబాద్ మార్చి 20 మనం న్యూస్:రైతులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా ఎంటి అని జిల్లాలో కనీసం 6 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం వికారాబాద్ నియోజక వర్గంలోనిమోమిన్ పేట మండలం అప్రవాది కుర్దు గ్రామంలో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు.వడగండ్ల వానకు సర్వం నష్టపోయామని వైఎస్ షర్మిలకు రైతులు విరించారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ..........ప్రతి రైతు నష్ట పోయాడని ఇంత వరకు ఒక్కరూ కూడా పరిశీలనకు రాలేదని మండి పడ్డారు.ఎంత నష్టం జరిగింది అనేది అంచనా కూడా వేయలేక పోతున్నారన్నారు. నష్ట పరిహారం పై పరిహారం ఇచ్చే దిక్కు కూడా లేదన్నారు. ఓట్లు వేయించుకోవడానికి తప్పా రైతులు ఎలా బ్రతుకు తున్నారు అని పట్టింపు ఈ ప్రభుత్వానికి లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని రూ.1250 కోట్ల మేర నష్టం జరిగినట్లు అంచనా ఉందన్నారు.రైతులు భయపడకండి అనే భరోసా కూడా ఇప్పటికీ ముఖ్యమంత్రి ఇవ్వలేదన్నారు. రెండు వారాల్లో పంట చేతికి వచ్చే సమయంలో రైతు ఆగం అయ్యాడని అసలు తెలంగాణ లో ప్రతి ఏడాది పంట నష్టం జరిన పట్టించు కొనే దిక్కు లేదన్నారు.2018 –19 లో 960కోట్ల మేర పంటనష్టం జరిగిందని 2019– 20లో 990 కోట్ల మేర పంటనష్టం,2020–21 లో 500కోట్ల మేర నష్టం, 2021–22లో 1000కోట్లు మేర నష్టం,ఇప్పుడు 1250 కోట్ల నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇచ్చింది లేదన్నారు. మంత్రులు వస్తారు...గాలి మోటర్లలో తిరుగుతారు లెక్కలు తీస్తారు. తర్వాత మోసం చేస్తారన్నారు. పరిహారం ఇవ్వడానికి మాత్రం మొహం చాటేస్తారన్నారు, వైఎస్సార్ ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే పరిహారంతో పాటు బోనస్ కూడా ఇచ్చే వారు అన్నారు.ఇప్పుడు రూపాయి కూడా పరిహారం ఇచ్చే దిక్కు లేదన్నారు. పండుగలా ఉన్న వ్యవసాయాన్ని కేసీఅర్ దండుగ చేశాడని పేర్కొన్నారు. మొత్తం 30 వేలు ఇచ్చే సబ్సిడీ పథకాలు బంద్ పెట్టాడని రాష్ట్రంలో కేసీఆర్ దరిద్రపు పాలనకు 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.రైతు గౌరవంగా బ్రతకడం లేదని పంట నష్టం జరిగితే నేరుగా వచ్చి ముఖ్యమంత్రి పరిశీలన చేసింది లేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ను డిమాండ్ చేస్తున్నామని వెంటనే 1250 కోట్లు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.


## ఘనంగా పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

-ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి..

-ప్రముఖ పారిశ్రామికవేత్త అంకాపూర్ రాకేష్ రెడ్డి



ఆర్మూర్ మార్చి 20 (మనం న్యూస్ ): ప్రజా సేవే లక్ష్యంగా తనురాజకీయాల్లోకి రానున్నట్టు చెప్పకనే చెప్పిన అంకాపూర్ ప్రముఖ పారిశ్రామిక వ్యక్తి రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యా, వైద్యం ,సామి సామాజిక సేవ లక్ష్యంగా ముందుకు రానున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సోమవారం అంకాపూర్ గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పైడి రాకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవే తాను పుట్టిన గ్రామం నుండి ప్రజలకు సేవ చేయాలన్న నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. తాను కష్టాల కడలి నుండి వచ్చారని నిరుపేదల కష్టసుఖాలు తెలిసిన వాడిగా వారికి సేవ చేయాలనే సదుద్దేశంతో తాను రాజకీయాల్లోకి రా వస్తే తప్పేంటనని ఆయన అన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజకీయాల్లో రాణించడం ప్రతి ఒక్క హక్కు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను చిన్ననాటి నుండి కష్టాలను చూసినవాడిగా ప్రజలకు తన వంతుగా సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాలకు రానున్నానని చెప్పకనే చెప్పినట్టుగా చెప్పారు. తాను రూపాయికి ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నానని అన్నారు. కన్న ఊరు రుణాన్ని



తీర్చుకునేందుకు రూపాయికి వైద్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చాను అన్నారు.రాజకీయాల్లోకి ఆహ్వానం.....తాను ప్రజాసేవలోకి సందర్భంలో వివిధ పార్టీల అధిష్టాన నాయకులు తనను రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానిస్తున్నారని చెప్పకనే చెప్పారు. తాను ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చేందుకు తన కుటుంబ సభ్యులు పరోక్షంగా సహకరిస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీతో పాటు కాంగ్రెస్, టిడిపి ,బిజెపి వివిధ పార్టీల నాయకులు తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలంటూ ఆహ్వానాన్ని అందజేశారని ప్రకటించారు.ఉమ్మడి జిల్లాలోని కాకుండా ఇతర జిల్లాలలో తనకు ఎన్నికల్లో నిలబడేందుకు టికెట్ ఖరారు చేసేందుకు వివిధ పార్టీల అధిష్టాన నాయకులు ఆహ్వానం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆర్మూర్ నిజామాబాద్ జహీరాబాద్ హైదరాబాద్ వరంగల్ టికెట్ ఖరారు చేస్తామని ఆయా పార్టీల అధిష్టానం ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తాను రాజకీయాల్లో వస్తే స్వచ్ఛందంగా సేవ చేసేందుకు త నవంతంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఘనంగా జన్మదిన వేడుకలు....ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అంకాపూర్ రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీల కతీతంగా రైతులు వివిధ పార్టీల నాయకులు జన్మదినాన్ని పురస్కరించుకొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోని ఆర్మూర్ నందిపేట్,మక్లూర్ మండల వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు.

# మిల్లెట్ల ఆరోగ్య ప్రయోజనాలు, సాగు సుస్థితరత పై అవగాహన కల్పించాలి

మిల్లెట్ ఫుడ్ పై అవగాహన కల్పించేలా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలి.

– జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,మార్చి20( మనం న్యూస్): మిల్లెట్ల ఆరోగ్య ప్రయోజనాలు మరియు మిల్లెట్ల సాగు యొక్క సుస్థిరతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులతో మార్చి 20 నుండి ఎప్రిల్ 3 వరకు నిర్వహించనున్న పోషన్ అభియాన్ లోని పోషన్ పక్వాడ–2023 కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లెట్లను ఆహారంగా ప్రతిరోజు తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణీలకు, ప్రజలకు పక్షం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను కార్యాచరణ ప్రకారం ఆవాసం చేసినట్లు తెలియజేసారు. ప్రజలకు ప్రతిరోజు మిల్లేట్ ఫుడ్ ను ఆహారంగా తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి, ప్రజలకు మరియు ప్రతి గర్భిణి మహిళలు తీసుకోవాలని సూచించడంతో పాటు కలిగే ప్రయోజనాలను గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 23, 24 తేదిలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ట్రైబల్, సోషల్ వెల్ఫేర్, బీసీ, మైనార్టీ పాఠశాలల్లో పోషికాహార లోపాన్ని నిర్మించడంలో మిల్లెట్ పాత్ర పై వ్యాసరచన, డ్రాయింగ్, న్యూట్రీషన్ ఫెయిర్ పోటీలను, మిల్లట్ ఫుడ్ ఉపయోగాలు మరియు ప్రయోజనాలపై కల్పించడం, ఇతర పోటీలను నిర్వహించాలని, పిల్లలు మిల్లెట్ ఫుడ్ తీసుకునేలా ప్రోత్సహించాలని, అదే విధంగా మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో ని అందరూ మహిళలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలను నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగా గతంలో తీవ్రఎనిమియా ఉన్నవారికి మరోసారి పరీక్షలను నిర్వహించి, సమస్య తీవ్రతను బట్టి వారిని మెరుగైన వైద్యం కొరకు జిల్లా ప్రదాన ఆసుత్రికి పంపించాలని సూచించారు. అదేవిదంగా జిల్లాలోని అన్ని కళాశాలల విద్యార్థినులకు కూడా అనిమియా పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా వైద్యాధికారి జువేరియా, పిడి డిఆర్డిఏ శ్రీలతారెడ్డి, డిపిఒ వీరబుచ్చయ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నతానియెల్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజమనోహర్, మైనారిటి శాఖ అధికారి మదుసుదన్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి గంగారాం, సిడిపిఒ లు, ఐసీడీఎస్ సూపర్వైజర్స్, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, రోమీల, సతీష్ , మౌనిక హాజరయ్యారు.

# విద్యుత్ స్థంభం ఉంది....తీగలు ఎక్కడ..?

- మాణిక్యారం వ్యవసాయ భూమిలో త్రీఫేస్ తీగలు మాయం - విద్యుత్ అధికారుల పనే

- ఎంపిటిసి శివరాత్రి పార్వతి



కారేపల్లి రూరల్, మార్చి 20 (మనం న్యూస్) : సాధారణంగా విద్యుత్ పక్కన వాడకుండా పడవేసిన విద్యుత్ తీగలు దొంగలు ఎత్తుకెళ్ళటం జరుగుతుంది. ఇక్కడ స్థంభానికి ఉండి కొంతకాలం విద్యుత్ సరఫరా కలిగి ఉన్న విద్యుత్ తీగలు మాయమైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలోని హైస్కూల్ నుండి ఎర్రబోడు గ్రామంలోని చెరువు వరకు వ్యవసాయ భూములలో సుమారు 10సంవత్సరాల క్రితం త్రీఫేస్ విద్యుత్ లైన్ వేశారు. ఈలైన్ నుండి రైతులు తమ పోలాలకు విద్యుత్ సరఫరా చేసుకుంటూ తమ పంట పోలాల అవసరాలు తీర్చుకునే వారు. ఈ విద్యుత్ లైన్ ఆయా వ్యవసాయ ప్రాంతంలో ఉన్న సుబాబుల చెట్ల మధ్యలో నుండి వెళుతుంది. ఇటీవల సుబాబులు తీసివేయడంతొ విద్యుత్ తీగలు లేకుండా మెండిస్థంబాలు రైతులకు దర్శనమిచ్చాయి. ఈ విషయాన్ని మాణిక్యారం ఎంపిటిసి పరిధిలోని రూప్లాతండా, వడ్డెరగుంపు రైతులు ఎంపిటిసి శివరాత్రి పార్వతిఅచ్చయ్య దృష్టికి తీగలు మాయమైన విషయం తీసుకుని వచ్చారు. దీంతొ ఎంపిటిసి సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించగా మెండి విద్యుత్ స్థంబాలు దర్శనమిచ్చాయి. పట్ల విద్యుత్ అధికారుల హస్తం ఉందని ఎంపిటిసి ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరా అవుతుంటే తీగలు దొంగలు తీసుకుని వెళ్ళే అవకాశం లేదని, సుమారు 20 స్థంభాలకు సంబంధించిన తీగలు మాయం కావడం పట్ల అధికారులు హస్తం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వ్యవసాయ పోలాల్లోకి స్థంబాలు వేయాలంటే రైతులు నిర్దేశించిన కొంత నగదు డిడి రూపంలో చెల్లించాలి, ఈ నగదు అదికారులే తీసుకునిఈతీగలు అమ్ముకుని వేరే వాటికి మళ్ళించారా..? అనే అనుమానం వస్తుందన్నారు. జిల్లా అధికారుల స్పందించకపోతే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానన్నారు.

## నిజామాబాద్

# ఢిల్లీలో లిక్కర్ దందా..
# గల్లీలో ప్రశ్నాపత్రాల లీకేజీ

- నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం
- ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

దుబ్బాక టౌన్, మార్చి 20, మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, ఇటీవల నిర్వహించిన పరీక్ష ప్రశ్నాపత్రాలు లీకేజీతో ఎంతోమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సోమవారం రోజున బీజేపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో ధర్నా కార్యక్రమంలో భాగంగా దుబ్బాక పట్టణ కేంద్రంలోని పోచమ్మ గుడి వద్ద టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం పట్ల సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలంటూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో గత ఆరు నెలల నుండి కోచింగ్ తీసుకొని పరీక్ష రాస్తే దాన్ని బాధ్యతా రహితంగా పేపర్ లీక్ చేసి వారి ఆశను అడియాశలు చేశారన్నారు. ఇద్దరు వ్యక్తులు చేసిన పనికి 20 లక్షల మంది జీవితాలు నాశనమయ్యాయన్నారు. బాధ్యతవహించవలసిన మంత్రి కేటీఆర్ బాధ్యతారహితంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. లీక్ చేసిన వ్యక్తి బీజేపి వ్యక్తి అంటూ ఆరోపణలు చేస్తూ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. తాను విద్యార్థులకు ఏదో న్యాయం చేస్తున్నట్టు మాట్లాడుతున్నాడని, కోచింగ్ సెంటర్లు 24 గంటలు తెరిచి ఉంచి భోజన వసతి కల్పిస్తున్నామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజల కష్టసుఖాలు పట్టించుకోవడం మానేసి లిక్కర్ కేసులో ఇరుక్కున్న కవిత కోసం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరాడన్నారు. మంత్రి హరీష్‌రావు అందరికీ సకాంలో వేతనాలు చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమీ లేదని, బీబీపేటలో మూడు నెలల వేతనం రాక గ్రామపంచాయతీ సిబ్బంది ఆత్మహత్య చేసుకోవడం చూస్తే ఈ ప్రభుత్వ పనితీరు కనబడుతుందన్నారు. టిఎస్‌పిఎస్‌సి ద్వారా పరీక్ష రాసి పేపర్ లీక్ కావడంతో సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన ప్రవీణ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని, వారి కుటుంబాన్ని కనీసం పరామర్శించకపోవడం మంత్రి కేటీఆర్ వైఖరేంటో తెలుస్తుందన్నారు. ప్రజా సమస్యలు మర్చిపోయి కవిత కోసం ఢిల్లీకి చెక్కర్లు కొడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ఒకప్పుడు మాఫియాడాన్‌లు, లిక్కర్ డాన్‌లు ఉండేవారిని, కానీ వాటిని తిరగరాసి కవిత లిక్కర్ క్వీన్‌గా అవతరించి తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరిచిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు చేస్తామన్నారు. మంత్రి కేటీఆర్ మీడియాను కూడా బెదిరింపులకు గురి చేయడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నట్లు చరిత్రలో లేదని, ఇప్పటి బిఆర్‌ఎస్ సర్కార్ పాలనలో నిధులు రాక సర్పంచ్‌లు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో కొడుకు, అల్లుడు, బిడ్డ తప్ప ఎవరు కూడా మాట్లాడే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగిని పర్మినెంట్ చేస్తామని చెప్పి ఇంత వరకు ఏ ఒక్కరిని



కూడా చేయలేదన్నారు. బిఆర్‌ఎస్‌పై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కక్ష్య సాధిస్తుందని ప్రజలను మభ్యెట్టేందుకు ఈ ప్రభుత్వం చూస్తుందని, కేంద్ర ప్రభుత్వం అలాంటి పనులు ఏనాడూ చేయలేదని, తప్పు చేసిన వారిని శిక్షించడం తథ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల పట్ల లాఠీఛార్జ్‌లు, వేధింపులు తప్పడం లేదని, ఉస్మానియా విద్యార్థులపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేయాలని, యూనివర్సిటీలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దుబ్బాక గడ్డ ఉద్యమాల గడ్డ అని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు బీజేపి తరుపున పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్, జిల్లా కార్యదర్శి కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, ఎంపిటిసి పరికి రవి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అరిగె కృష్ణ, నాయకులు సుంకు ప్రవీణ్, దూలం వెంకట్ గౌడ్, కిష్టంగారి రమేష్‌రెడ్డి, మచ్చ శ్రీనివాస్, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిగిరి అమర్, కొండ ఎల్లారెడ్డి, సత్తు తిరుమల్‌రెడ్డి, షాదుల్ స్వామి, మాధవనేని భాను ప్రసాద్, బోయ రాజశేఖర్, స్వామి, గాజుల భాస్కర్, విద్యార్థులు, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల నిరసన దీక్ష

బోధన్ మార్చ్ 20: (మనం న్యూస్.): టియస్పి యస్సి ప్రశ్నా పత్రం లీక్ నేపధ్యంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయత్వం పిలుపు మేరకు బోధన్ పట్టణంలో బిజెపి నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన నిరసనదీక్ష లో నాయకులు మాట్లాడుతూ టియస్ పియస్సి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రం లీక్ కు బాధ్యత వహించి మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు.పరీక్షకు సిద్ధమైన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ కూరెళ్ళ , సీనియర్ నాయకులు డాక్టర్ శివప్ప,అడ్లూరి శ్రీనివాస్,రామరాజు, అశోక్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు సురేష్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, ఎడపల్లి మండల అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుదు శ్రీకాంత్, వైస్ ఎంపీపీ యోగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికట్ల శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, ధర్మపురి , రాంచందర్, భాను గౌడ్, పెరక వెంకటేష్, ఏశాల సూరి, ఎర్రం శ్రీనివాస్, పప్పుల వేణు, ప్రణయ్, న్యావనంది శ్రీకాంత్, నరేంద్రర్, నర్శింహులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

బోధన్ మార్చ్ 20, (మనం న్యూస్:): బోధన్ మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి చేపట్టినట్లు ఎంపీపీ బుద్దే సావిత్రిరాజేశ్వర్ తెలిపారు. గతం లో ఏ ముఖ్యమంత్రి ఎన్నడు ఇవ్వలేనన్ని డబ్బులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కోట్ల రూపాయలు వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతు డబ్బులు ఖర్చు పెడుతున్న వారికీ లక్షల రూపాయలు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల రూపంలో మరియు ఎల్‌ఓసి ల రూపంలో ఇస్తున్న ఒకే ఒక ముఖ్యమంత్రి మన కేసీఅర్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డి సిబి డైరెక్టర్ గింజూపల్లి శరత్,సిద్ధాపూర్ సర్పంచ్ అశోక్ పటేల్, బోధన్ భారాస అధ్యక్షుదు సంజీవ్ కుమార్, భారాస మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, బోధన్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు తోట శ్రీనివాస్, భవాని పేట్ లక్ష్మణ్, రాజు బిఅర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద మైనారిటీ పిల్లలకు సైకిళ్ళ పంపిణీ

బోధన్ మార్చ్ 20, (మనం న్యూస్): నిత్యం సేవా కార్యక్రమాలతో ఏదో ఒక రూపంలో నియోజక వర్గ ప్రజలకు సేవలందిస్తూ తన వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారు బోధన్ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా. సోమవారం బోధన్ పట్టణంలో గంజ్, ఆచన్ పల్లి ప్రాంతాలలో ప్రతి ఉదయం ఫజర్ నమాజ్ కు క్రమం తప్పక 40 రోజుల పాటు వెళ్లి నమాజ్ చేసిన పేద ముస్లిం పిల్లలకు ఆయేషా ఫౌండేషన్ తరుపున ఎమ్మెల్యే షకీల్ అమెర్ సతీమణి అయేషా ఫాతిమా 81 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 రోజుల పాటు క్రమం తప్పకుండా ఫజర్ నమాజు కొరకు 960 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 780 పూర్తి చేసుకున్నారని తెలిపారు.చిన్నవయసులోనే ఇంతటి నిబద్ధత కలిగిన పిల్లలను చూస్తే ముచ్చట వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# లీకేజీలపై విచారణ చేపట్టాలి


సిద్దిపేట, మార్చి 20, మనం న్యూస్ ప్రతినిధిః పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఓబిసి సెల్ జిల్లా ఛైర్మన్ సూర్యవర్మ, యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, సీనియర్ నాయకులు దరిపల్లి చంద్రం, పట్టణ అధ్యక్షులు ఇమామొద్దీన్‌ల నేతృత్వంలో బీజేఆర్ చౌరస్తా నండి ర్యాలీగా వచ్చి క్యాంప్ కార్యాలయ ముట్టడికి ప్రయత్నించారు. కాంగ్రెస్ శ్రేణులు క్యాంప్ కార్యాలయ ముట్టడికి వస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం వస్తుందన్న ఆశతో ఎంతో మంది నిరుద్యోగులు పైసా పైసా కూడబెట్టుకొని ఎన్నో కష్టనష్టాలకోర్చి విలువైన స



మయాన్ని కేటాయించి అత్యంత శ్రద్ధతో చదివితే పేపర్ లీకేజీలు చేస్తూ నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టిందన్నారు. పేపర్ లీకేజీ బాద్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎంతో మంది నిరుద్యోగులు రేయింబవల్లు చదివి ఫలితాల కోసం చెకోర పక్షుల్లా వేచి చూస్తుంటే ప్రభుత్వంలో కొనసాగుతున్న వారే లీకేజీలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. లీకేజీలకు రాష్ట్ర ఐటి మినిస్టర్ కేటీఆర్ బాధ్యుడంటూ ఆరోపణలు వస్తున్నాయని, ఆరోపణలపై ముఖ్యమంత్రి స్పందించి కేటీఆర్‌ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా ఉన్న సిట్‌పై తమకు నమ్మకం లేదని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, కుదరని పక్షంలో సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో అన్యాయానికి గురైన లీకేజీలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని, పరీక్ష లీకేజీలో ఉదాసీనంగా వ్యవహరించిన టిఎస్‌పిఎస్‌సి కమిటీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడంతోపాటు చిత్తశుద్ధి కలిగిన మరో కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. లీకేజీకిప్రధాన సూత్రదాని కేటీఆరేనంటూ ఆరోపిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మజార్ మాలిక్, కలీమొద్దీన్, తప్పెట శంకర్, బిక్షపతి, బర్మారామచంద్రం, గ్యాదరి మధు, రాజ్‌వీర్, గయజుద్దీన్, రషీద్, మల్లేశం, అజ్జుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశాలు

సిద్దిపేట, మార్చి 20, మనం న్యూస్ ప్రతిని. దిః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, దాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆత్మీయ సమ్మేళనాల జిల్లా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బోడకుంట వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 20 వరకు గ్రామాల వారీగా , మండలాల వారీగా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పార్టీ చేస్తున్న కార్యక్రమాలను వివరించడం జరుగుతుందన్నారు. ఆత్మీయ సమావేశాలు ఒక మంచి వేదిక అని, బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తుందన్నారు. ఇక్కడ రాష్ట్ర వాటాలను కేంద్రం ఉత్తరాది రాష్ట్రాలకు పంచిపెడుతుందన్నారు. కేంద్రంలో ఎంపిలుగా ఉన్న బండి సంజయ్ అవగాహనరాహిత్యంగా మాట్లాడడం విడ్డూరమన్నారు. కేవలం ఒక్కశాతం మాత్రమే వాటా ఇస్తూ ప్రతి పథకం కేంద్ర పథకానిదే అని తెలపడం బీజేపి సిగ్గుచేటుతనమన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు పేపర్ లీకేజీ అయితే నిరుద్యోగులకు ధైర్యాన్ని ఇవ్వడం పోయి దానికి బిఆర్ఎస్ పార్టీ కారణమని చెప్పడం అవివేకమన్నారు. ఎంతో కష్టపడి నిరుద్యోగులు ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారని, ఉద్యోగులు చేసిన తప్పుకు, పార్టీకి సంబంధం ఏంటని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మాట్లాడే విధానం సరిగా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవార్డులలో తెలంగాణ రాష్ట్రం ఎన్నో అవార్డులను సాధించిందని, అందులో సిద్దిపేట జిల్లా ముందుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవార్డులే తెలంగాణ అభివృద్ధికి నిదర్శమన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి ఆగదన్నారు. అత్యంత ఎతైనా అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారని, దాన్ని



ఏప్రిల్ మాసంలో ప్రారంభించుకోవడం జరుగుతుందని, ఏప్రిల్ 30న డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయాన్ని కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మాసంలో దళితబందు రెండవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటి రాధాకృష్ణశర్మ, మెడికల్ బోర్డు కౌన్సిల్ మెంబర్ పాల సాయిరామ్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట

## రాజకళ కి డాక్టరేట్ డిగ్రీ ప్రదానం



నిజామాబాద్ రూరల్ మార్చ్ 20 (మనం న్యూస్): తెలంగాణ యూనివర్సిటీ, వృక్షశాస్త్ర విభాగంలో రాధారపు రాజకళ కి సోమవారం జరిగిన వైవా-వోక్ కార్యక్రమంలో డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేయడం జరిగింది. డా. ఎ. ఎ. హలీం ఖాన్ పర్యవేక్షణలో రాజకళ 'ఎఫెక్ట్ ఆఫ్ బ్రాసినోస్టీరాయిడ్స్ ఆన్ గ్రోత్ అండ్ మెటా బోలిసం ఆఫ్ సోలానం నైగ్రమ్ ఎల్. ఇన్ సెమి-అరిడ్ ట్రోపిక్స్ ఆఫ్ నిజామాబాద్' అనే అంశం పై పరిశోధక గ్రంథాన్ని తెయు కు సమర్పించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ కి చెందిన ఆచార్య షేఖ్ మక్బుల్ అహ్మద్ ఎక్స్టెర్నల్ ఎగ్జామినర్ గా వ్యవహరించారు. కాగా రాజకళ తన పరిశోధనలో సోలానం నైగ్రం పై బ్రాసినోస్టీరోయిడ్స్ వలన ఔషధ విలువలు పెంచవచ్చన్నారు. రాజకళ పరిశోధన ఫలితాలపై సంతృప్తి చెంది డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెయు రిజిస్ట్రార్, చైర్పర్సన్, బివోఎస్ ఆచార్య విద్యావర్ధిని, సైన్స్ డీన్, ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. ఆరతి, వృక్షశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎమ్. అరుణ, డా. ఎ. ఎ. హలీమ్ ఖాన్, డా. దేవరాజు శ్రీనివాస్, డా. వి. జలంధర్, పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కాగా రాజకళ ని తెయు వీసి ఆచార్య రవీందర్ మరియు రైజిస్ట్రార్ ఆచార్య బి. విద్యావర్ధిని అభినందించారు

## కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్మెట్లు, దోమతెరల పంపిణీ



బోధన్ మార్చ్ 20, (మనం న్యూస్:): కాంగ్రెస్ నాయకుడు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో దోమతెరలు మరియు హెల్మెట్ ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెంజల్ మండలం లోని బోర్గం గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికీ దోమతెరలు మరియు యువకుల కు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలోని 10 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న కుటుంబలకు దోమతెరలు పంపిణీ చేయడం జరుగుతుందని,యువకులకు అందరికీ హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపిపారు. కెప్టెన్ కరుణాకర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎడపల్లి మాజీ ఎంపిపి భాస్కర్ రాజ్,లొల్లి పర్వయ్య , అమ్రాది శేఖర్,యాత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కార్తీక్ యాదవ్, యువసేన నాయకుడు రాజశేఖర్, కరుణన్న యువసేన రెంజల్ మండల అధ్యక్షుడు అలీముద్దీన్,గైని శేఖర్,రెంజల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాకేష్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి సన్మానం



బోధన్ మార్చ్ 20, (మనం న్యూస్:): జూనియర్ నేవీ డివిజన్ ఆల్ ఇండియా ఫోర్త్ ర్యాంక్ సాధించిన బోధన్ మండలం పంటా ఖుర్ద్ నివాసి చలసాని నితిన్ సాయిని లైన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్పల్లి వారు సన్మానించారు. సోమవారం శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల అవరణలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ తొమ్మిదవ తరగతి చదువుతూ అతి చిన్న వయసులోనే విద్యార్థి ఢిల్లీలో ఎన్సిసి పరేడ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు లైన్స్ క్లబ్ ఆఫ్ ఆచనపల్లి ద్వారా విద్యార్థిని సన్మానించడం జరిగిందన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి మిగిలిన విద్యార్థులలో స్ఫూర్తి కలిగించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు గోపాల్ రావు అన్నారు. సన్మాన గ్రహీత నితిన్ సాయి మాట్లాడుతూ ఎన్సిసి క్యాడేట్ గా తాను గోల్ మెడల్ తీసుకోవడం ఆనందంగా ఉందని నేవీ విభాగం నుండి తెలంగాణలో జూనియర్ స్థాయిలో తాను ఒక్కడినే చీఫ్ ఆఫ్ నేషనల్ స్టాఫ్ హరికుమార్ చేతుల మీదగా బెస్ట్ పెర్ఫార్మర్ గా నేవీ కాప్ ను అందుకోవటం జరిగిందని తెలియజేశాడు.కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ శ్రీనివాస రాజు, లయన్ చక్రవర్తి, లైన్స్ సభ్యులు మరియు పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఎగిరేది ముమ్మాటికీ కాషాయ జెండానే

- ఎవ్వరితోనూ విభేదాలు లేవు
- ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాల ప్రచారం
- సీనియర్లు, జూనియర్లు అందరినీ కలుస్తా
- బీజేపి నాయకులు చక్రధర్ గౌడ్

సిద్దిపేట, మార్చి 20, మనం న్యూస్ ప్రతినిధిః ఆరు నూరైనా రాబోయే ఎన్నికల్లో సిద్దిపేట గడ్డపై ఎగిరేది ముమ్మాటికీ కాషాయ జెండానేనని బీజేపి నాయకులు చక్రధర్‌గౌడ్ స్పష్టం చేశారు. మొన్నటి వరకు గట్టిపోటీ ఇస్తే చాలనుకున్నామని, కార్యకర్తలు, నాయకుల ఉత్సాహం చూస్తుంటే ఖచ్చితంగా సిద్దిపేట గడ్డపై బీజేపి జెండాను ఈ దఫా రెపరెపలాడించడం ఖాయమనిపిస్తుందన్నారు. చక్రధర్‌గౌడ్ బీజేపిలో చేరిన అనంతరం తొలిసారిగా సిద్దిపేటకు వచ్చిన సందర్భంగా స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న, గత ఆరు నెలల నుండి వీటిని మరింత ముమ్మరం చేశా. కానీ కొంత మందికి ఆ కార్యక్రమాలు గిట్టలేదు. అడుగడుగునా అడ్డం



పడాలని చూశారు... అక్రమ కేసులతో అరెస్ట్ చేయించారు. అప్పుడు నాకన్ని విధాలా అండగా ఉన్నది బీజేపి కార్యకర్తలు మాత్రమేనన్నారు. ఎన్నో రోజులుగా బీజేపిలోకి రమ్మని ఆహ్వానాలు అందుతున్నా సేవా కార్యక్రమాలతో సంతృప్తి చెందాలనే ఉద్దేశ్యంతో వాయిదే వేస్తూ వచ్చానని, అయితే కార్యకర్తలు, నాయకులు పట్టుబట్టడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారి అభిప్రాయానికి అనుగుణంగా బీజేపిలో చేరానన్నారు. దేశంలో బీజేపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఇకపై ఇంటింటికి వెళ్లి అర్థమయ్యే విధంగా వివరించి పార్టీని బలోపేతం చేయడమే తన ముందున్న లక్ష్యమన్నారు. తనకు ఎవరితోనూ ఎలాంటి విభేదాలు లేవని, కుటుంబం అన్నాక చిన్నచిన్న విషయాల్లో భేదాభిప్రాయాలు సహజమని, అవి మేము మేము చూసుకుంటాం.. మధ్యలో మీకేంటంటూ బిఆర్‌ఎస్‌కు చురకలంటించారు. ఇప్పటిదాకా ఒక లెక్క అని, ఇప్పటి నుండి ఇంకో లెక్క అని, రాబోయే ఉగాది బీజేపి శ్రేణులకు తీపిని మిగిల్చబోతుందని, ఇన్నాళ్లు పోజులు కొట్టిన వారికి చేదునే మిగిల్చబోతుందన్నారు. ప్రాంతీయ పార్టీలతో ఏ అభివృద్ధి సాధ్యం కాదని, దేశం పట్ల, దేశ భక్తి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్న మోడీ నాయకత్వంలోనే దేశం వెలిగిపోతుందని, ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లోనూ కొనసాగిస్తూ బీజేపి జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు. కాషాయవాదులంతా ఏకమవుతున్నారని, సీనియర్ నాయకుల సలహాలు, జూనియర్ల అభిప్రాయాలకు గౌరవాన్నిస్తూ ఎప్పటికప్పుడు పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తూనే ఉంటానన్నారు. తనకు బీజేపి నాయకులు కొత్తవారేనని, అయినప్పటికీ ఎలాంటి ఇబ్బంది లేదని, ఎవరినీ మరిచిపోనని, ప్రతి ఇంటికి వెళ్తానని ఆశీర్వదించమని అడుగుతానన్నారు. ఇకపై ఏ కార్యకర్త భయపడాల్సిన అవసరం లేదని, మీ అందరికీ రక్షణగా నీనున్నానంటూ స్పష్టం చేశారు.

**- ఘన స్వాగతం**

ఈనెల 16వ తేదీన బీజేపి రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ సమక్షంలో బీజేపి తీర్థం పుచ్చుకున్న ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ చక్రధర్‌గౌడ్ తొలిసారి సిద్దిపేట రావడంతో బీజేపి శ్రేణులు, చక్రధర్‌గౌడ్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్థానిక పొన్నాల బసవేశ్వర విగ్రహం నుండి బిజేఆర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, నర్సాపూర్ చౌరస్తా, వేములవాడ కమాన్ మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించే ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సమయంలో అభిమానులు, కార్యకర్తలు గజమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల జనార్ధన్, కొత్తపల్లి వేణుగోపాల్, యాదమల్లు, రమేష్‌గౌడ్, రాజు, తిరుపతిరెడ్డి, పెర్క ఐలయ్య, నిమ్మల శ్రీనివాస్, కనకయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఆటగాళ్లకు మసాలా అవసరం..

### కేఎల్ రాహుల్‌కు మద్దతుగా నిలిచిన గంభీర్



న్యూఢిల్లీ: ఇటీవల కేఎల్ రాహుల్ ప్రదర్శనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. అయితే.. మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ మాత్రం అతడికి మద్దతుగా నిలిచాడు. ఐపీఎల్‌లో లక్నో జట్టుకు మెంటార్‌గా ఉన్న గంభీర్.. కేఎల్ విమర్శలు చేసేవారిపై విరుచుకుపడ్డాడు. మాజీ ఆటగాళ్లు యాక్టివ్‌గా ఉండటానికి వారికి మసాలా అవసరమంటూ ఎద్దేవా చేశాడు. మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్లాంటి వారు కేఎల్ రాహుల్ విమర్శలు చేసిన నేపథ్యంలో.. గంభీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు.మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రాహుల్ ఒత్తిడిలో ఉన్నాడా..? అని గంభీర్ను ప్రశ్నించగా.. రాహుల్ ప్రస్తుతం ఎలాంటి ఒత్తిడిలో లేడని.. ఐపీఎల్లో అతడు గొప్ప ఆటగాడని కొనియాడాడు. 'ఐపీఎల్లో గొప్ప ఆటగాడిగా కేఎల్ రాహుల్ ఎన్నోసార్లు నిరూపించుకున్నాడు. లక్నో జట్టుకు అతడు కెప్టెన్గా ఉన్నాడు. గత సీజన్లో జట్టును అతడు ప్లేఆఫ్స్‌కు చేర్చాడు. ఈ ఫార్మాట్లో ఇప్పటికే 4 శతకాలు బాదాడు. గత సీజన్లోనూ ముంబయిపై సెంచరీ కొట్టాడు. ఇక విమర్శలు చేసే వారు చాలా మంది ఉన్నారు. మాజీ క్రికెటర్లు యాక్టివ్గా ఉండేందుకు వారికి కొంత మసాలా కావాలి. అందుకే వారు విమర్శలు చేస్తుంటారు. కేఎల్ రాహుల్లాంటి ఆటగాడు ఎలాంటి ఒత్తిడికి గురికాడు' అని గంభీర్ వివరించాడు.'ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్ భిన్నమైనవి. ఐపీఎల్‌లో వెయ్యి పరుగులు చేసినప్పటికీ.. అంతర్జాతీయ క్రికెట్లో సరిగ్గా రాణించకపోతే మీరు విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే.. అంతర్జాతీయ క్రికెట్లో భారత్ తరఫున ఆడేందుకు 15 మందికే అవకాశం లభిస్తుంది. అదే ఐపీఎల్లో 150 కంటే ఎక్కువ మంది ఆటగాళ్లకు అవకాశాలు ఉంటాయి' అని గంభీర్ పేర్కొన్నాడు. జట్టు మరోసారి ఐపీఎల్లో ఉత్తమ ప్రదర్శన చేస్తుందని గంభీర్ ఆశాభావం వ్యక్తం చేశాడు.బోర్డర్-గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో కేఎల్ రాహుల్ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. రెండు టెస్టుల్లో విఫలం కావడంతోఅతడిస్థానంలో శుభ్మన్ గిల్ను తీసుకున్నారు. ఇక ఆసీస్‌తో తొలి వన్డేలో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినప్పటికీ.. రెండో వన్డేలో రాహుల్ మరోసారి తేలిపోయాడు.

# రెండో టెస్టులో తేలిపోయిన లంక..

### క్లీన్ స్వీప్ చేసిన కివీస్



న్యూఢిల్లీ: ఐసీసీ వరల్ టెస్టు ఛాంపియన్ సిప్ ఫైనల్‌లో రేసులో టీమిండియా, ఆస్ట్రేలియాలతో శ్రీలంక పోటీ పడింది. ఇండోర్ టెస్టు గెలిచి ఆస్ట్రేలియా నేరుగా ఫైనల్ కు అర్హత సాధించగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఆధిక్యం చూపించి.. భారత క్రికెట్ ఫ్యాన్స్‌ని లంకేయులు కంగారు పెట్టారు. శ్రీలంక పోరాటం కారణంగా తొలి టెస్టులో ఆఖరి ఓవర్ ఆఖరి బంతి వరకూ ఉత్కంఠభరితంగా సాగింది. అయితే న్యూజిలాండ్ తో జరిగిన రెండో టెస్టులో మాత్రం లంక జట్టు అలాంటి పోరాట పటిమ చూపించలేకపోయింది. తొలి టెస్టులో రెండో వికెట్ల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకున్న న్యూజిలాండ్, రెండో టెస్టులో పూర్తి డామినేసన్ చూపించి..

ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.వెల్లింగ్టన్ టెస్టులో టస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ టీమ్ 123 ఓవర్లు బ్యాటింగ్ చేసి 4 వికెట్ల నష్టానికి 580 పరుగుల భారీ స్కోర్ చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. టామ్ లాథమ్ 21 పరుగులు చేసి అవుట్ కాగా డివాన్ కాన్వే 108 బంతుల్లో 78 పరుగులు చేశాడు. కేన్ విలియమ్సన్, హెన్రీ నికోలస్ కలిసి మూడో వికెట్ కి 370 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. 296 బంతుల్లో 23 ఫోర్లు, 2 సిక్సర్లతో 215 పరుగులు చేసిన కేన్ విలియమ్సన్, టెస్టు కెరీర్ చరిత్రలో 25వ సెంచరీ అందుకున్నాడు.అహ్మదాబాద్ టెస్టులో విరాట్ కోహ్లీ 28వ సెంచరీ అందుకోగా శ్రీలంకతో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్ లో సెంచరీతో 27వ టెస్టు సెంచరీని కేన్ విలియమ్సన్ అందుకున్నాడు. విరాట్ కోహ్లీ టెస్టు సెంచరీని లంకేయులతో జరిగిన రెండో టెస్టులో డబుల్ సెంచరీతో కేన్ విలియమ్సన్.. విరాట్ రికార్డును సమయం చేశాడు. డార్ల్ మిచెల్ 17 పరుగుల చేసి అవుట్ కాగా హెన్రీ నికోలస్ 240 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్సర్లతో 200 పరుగుల చేసి నాటౌట్ గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్ లో 164 పరుగులకే శ్రీలంక ఆలౌట్ అయింది. కెప్టెన్ దిముత్ కరుణరత్నే 188 బంతుల్లో 9 ఫోర్లతో 89 పరుగుల చేయగా దినేశ్ చండీమల్ 37, నిశాన్ మధుశ్క 19 పరుగులు చేశారు. మిగిలిన బ్యాటర్లు ఎవ్వరూ సింగిల్ డిజిట్ స్కోర్ కూడా చేయలేకపోయారు. శ్రీలంక ఇన్నింగ్స్ లో కుశాల్ మెండిస్, ధనంజయ్ డి సిల్వ, రజిత, అసిత ఫెర్నాండో డకౌడ్ అయ్యారు. ఫాలో ఆన్ ఆడిన లంక, 142 ఓవర్లలో 358 పరుగులకి ఆలౌట్ అయింది. ఒషాడో ఫెర్నాండో 5 పరుగులు చేయగా దిముత్ కరుణరత్నే 51 పరుగులు, కుశాల్ మెండిస్ 50, దినేశ్ చండీమల్ 62 పరుగులు చేశారు. డబుల్ సెంచరీ చేసిన హెన్రీ నికోలస్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోగా.. మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు.

## ధోనీ గురించి ఆసక్తికర విషయాలు చెప్పిన ఉతప్ప



న్యూఢిల్లీ: మహేంద్ర సింగ్ ధోనీ.. ఫిట్నెస్ కోసం ఎంత కష్టపడతాడో తెలిసిందే. 41 ఏళ్ల వయసులో కూడా ఫిట్‌గా ఉండేందుకు అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్ కోసం ధోనీ చెపాక్ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు ఇప్పటికే సోషల్మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా.. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప.. ధోనీ ఆహారపు అలవాట్లకు సంబంధించిన ఆసక్తికర విషయాలను బయటపెట్టాడు. బటర్ చికెన్‌ను ఆర్డర్ చేసి.. దానిని ఎలా తినేవాడో వివరించాడు.'రైనా, ఇర్ఫాన్ పఠాన్, ఆర్పీ సింగ్, పియూష్ చావ్లా, మునాఫ్ పటేల్, ధోనీ, నేను.. మేమంతా ఓ గ్రూప్. అప్పుడప్పుడూ అందరం కలిసి హోటల్‌కు వెళ్లి తినేవాళ్లం. దాల్ మఖనీ, బటర్ చికెన్, జీరా ఆలూ, గోబీ, రోటీలు ఆర్డర్ చేసే వాళ్లం. అయితే.. ధోనీ మాత్రం తినే విషయంలో చాలా కచ్చితంగా ఉంటాడు. బటర్ చికెన్ ఆర్డర్ చేసి.. చికెన్ తినకుండా కేవలం గ్రేవీ మాత్రమే తినేవాడు. ఒక వేళ చికెన్ తినాలనుకుంటే.. రోటీలను పక్కనపెట్టేవాడు. తినే విషయంలో తాను కాస్త విచిత్రంగా ఉండేవాడు' అని ఉతప్ప ఓ ఛానల్‌తో మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించాడు.ఇక సహచర ఆటగాళ్లతో ధోనీ ఎంతో ఫ్రెండ్లీగా ఉంటాడని.. తనను మహీ అని పిలవాలని.. మహీ భాయ్ అనాల్సిన అవసరం లేదని చెప్పిన విషయాన్నీ ఉతప్ప గుర్తు చేసుకున్నాడు.

**ధోనీ ఆ విషయాల్లో ముక్కుసూటిగా ఉంటాడు..**

ఇక 14వ ఎడిషన్ ఐపీఎల్‌కు ముందు ధోనీతో తనకు జరిగిన ఓ ఘటనను ఉతప్ప గుర్తు చేసుకున్నాడు. తన సహచర ఆటగాళ్లతో కొన్ని విషయాలను ధోనీ ఎలాంటి మొహమాటం లేకుండా నేరుగానే చెబుతాడని తెలిపాడు. ''ధోనీ చాలా ఓపెన్‌గా ఉంటాడు. మీకు బాధ కలిగించినా.. నిజాలు తెలియజేయడంలో వెనుకాడడు. వేలంలో చెన్నై జట్టు నన్ను తీసుకున్నప్పుడు.. ధోనీ నన్ను పిలిచాడు. 'మీకు ఆడే అవకాశం లభిస్తుందో లేదో నాకు తెలియదు. ఎందుకంటే సీజన్ ఇంకా చాలా దూరంలో ఉంది. నేను దాని గురించి ఆలోచించడం లేదు. మీరు తుది జట్టులో ఉంటే.. నేను మీకు తెలియజేస్తాను'' అని ధోనీ నాతో అన్నాడు. ఐపీఎల్లో 13 సంవత్సరాలు విజయవంతంగా ఆడిన అనుభవం నాకు ఉంది. అయినప్పటికీ.. ధోనీ తాను ఏం చేయాలనుకుంటున్నాడో నా ముఖం మీదే చెప్పాడు. ధోనీని నేను ఇప్పటికీ అభినందిస్తున్నాను' అని ఊతప్ప వెల్లడించాడు.

# మూడో వన్డే నుంచి సూర్య ఔట్..

### క్లారిటీ ఇచ్చిన రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో సూర్యకుమార్ యాదవ్ ఘోరంగా విఫలమయ్యాడు. ఇప్పటివరకు రెండు వన్డే మ్యాచ్‌లు జరగ్గా.. రెండింటిలోనూ అతడు గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ అతడ్ని ఎల్బీడబ్ల్యూ రూపంలో పెవిలియన్‌కి పంపించాడు. ఈ నేపథ్యంలోనే వన్డేల్లో సూర్యని పక్కనపెట్టాలన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అభిమానులు సైతం సూర్యని తొలగించి, అతని స్థానంలో సంజూ శాంసన్‌ని జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే.. కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం అతనికి మద్దతుగా నిలిచాడు. ఒకట్రెండు మ్యాచ్లతో ఒక ఆటగాడి సామర్థ్యాన్ని అంచనా వేయలేమని, సూర్య తప్పకుండా వన్డేల్లో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ''జట్టులోకి శ్రేయస్ అయ్యర్ ఎప్పుడు తిరిగొస్తాడో తెలీదు. అప్పటివరకు అతని స్థానంలో సూర్య కొనసాగుతాడు. ఒకట్రెండు మ్యాచ్లతో ఓ ఆటగాడి సామర్థ్యాన్ని అంచనా వేయడం కరెక్ట్ కాదు.సూర్య ఇప్పటికే తానేంటో నిరూపించుకున్నాడు. వైట్బాల్ క్రికెట్లో అతడో అద్భుతమైన ఆటగాడు. వన్డే ఫార్మాట్లో అతడు చేయాల్సింది ఇంకా చాలా ఉంది. తన లోపాలను సరిదిద్దుకుని, రాబోయే మ్యాచ్లో మెరుగ్గా రాణిస్తాడని ఆశిస్తున్నా. అతడు ఈ రెండు మ్యాచెస్లోనే కాదు, గత వన్డే సిరీస్లలోనూ పెద్ద రాణించలేదన్న విషయం తెలుసు. కానీ సూర్య లాంటి ఆటగాడికి జట్టు మెనేజ్మెంట్ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుంది. మరో 7-8 మ్యాచ్లు ఆడితే, వన్డేల్లోనూ సూర్య సౌకర్యవంతంగా ఉంటాడు. అతడు అద్భుతమైన కమ్బ్యాక్ ఇవ్వాలని కోరుకుంటున్నాను'' అంటూ రోహిత్ చెప్పుకొచ్చాడు. ఇదిలావుండగా.. ఈ వన్డే సిరీస్లో ఇప్పటివరకు రెండు మ్యాచ్లు జరగ్గా, ఇరు జట్లు చెరో విజయం సాధించాయి. తొలి వన్డేలో భారత్ విజయం సాధించగా, రెండో వన్డేలో ఆస్ట్రేలియా అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఏకంగా 10 వికెట్ల తేడాతో భారత్ను ఓడించింది. దీంతో.. ఈ వన్డే సిరీస్ 1-1 తో సమం అయ్యింది. మూడో వన్డే మ్యాచ్ మార్చి 22వ తేదీన చెన్నై వేదికగా జరగనుంది. ఇందులో ఎవరు విజయం సాధిస్తారో, వారిదే ఈ సిరీస్. మరి, భారత్ మెరుగైన ప్రదర్శన కనబరుస్తుందో లేదో చూడాలి.

## నన్ను పెళ్లి చేసుకుంటావా..?

### అభిమానికి రోహిత్ శర్మ సరదా ప్రపోజల్



న్యూఢిల్లీ: టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. అభిమానులతో సరదాగా ఉంటాడు. వారిపై తన ప్రేమను చూపిస్తాడు. ఇలాంటి ఘటనే వైజాగ్‌లో చోటుచేసుకుంది. ఓ అభిమానికి హిట్‌మ్యాన్ సరదాగా ప్రేమ ప్రతిపాదన చేశాడు. పువ్వు ఇచ్చి మరీ పెళ్లి చేసుకుంటావా..? అని అడిగాడు. అసలేం జరిగిందంటే.. తొలి వన్డేకు వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేని రోహిత్ రెండో వన్డేకు జట్టుతో చేరాడు. జట్టు సభ్యులతో కలిసి వైజాగ్ విమానాశ్రయంలో దిగాడు. ఆటగాళ్లంతా బయటకు వస్తుండగా.. ఓ అభిమాని వారిని ఫాలో అవుతూ.. ఫోన్లో సెల్ఫీ వీడియో తీశాడు. ఇంతలో అతడి వద్దకు రోహిత్ వచ్చి.. తన వద్ద ఉన్న గులాబీని ఇచ్చాడు. 'తీసుకో.. ఇది నీ కోసమే.. నన్ను పెళ్లి చేసుకుంటావా..' అని సరదాగా అడిగాడు. రోహిత్ తనను పలకరించినందుకు సంతోషించిన ఆ అభిమాని.. ఆ ప్రపోజల్‌కు మాత్రం కాస్త షాక్ అయినట్లు కనిపించాడు. ఇందుకు సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.ఇక వైజాగ్ వన్డేలో టీమ్ఇండియా ఘోర ఓటమిని చవిచూసిన విషయం తెలిసిందే. అన్ని విభాగాల్లో విఫలమై.. 10 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఓడిపోయింది.

# కోర్ట్ బోను ఎక్కిన రవితేజ..?



ప్రస్తుతం సినిమా ఎవరైనా తీస్తున్నారు.. కానీ, దాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడం మాత్రం కొందరే చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. ప్రమోషన్స్ ముఖ్యం బిగిలూ అన్నమాట. ఏదైనా చేయండి.. కానీ, సినిమా ఏమాత్రం ప్రేక్షకుల మనస్సులో నాటుకుపోవాలి. ఈ విషయం తెల్సినవారు సినిమాలను తీయదేం కాదు ప్రమోషన్స్‌తో కూడా అదరగొడుతున్నారు. ఎంత డిఫరెంట్ గా ప్రమోషన్స్ చేస్తే అంత పేరు వస్తుంది. అదే మాటను నమ్మినట్టు ఉన్నాడు.. మాస్ మహారాజా రవితేజ.. ఆయన కూడా డిఫరెంట్ గా తన సినిమాను ప్రమోట్ చేస్తున్నాడు. రవితేజ హీరోగా సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం రావణాసుర. ఈ చిత్రంలో రవితేజ సరసన మేఘా ఆకాష్, అను ఇమ్మాన్యుయేల్, ఫరియా అబ్దుల్లా నటిస్తుండగా.. హీరో సుశాంత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇకపోతే ఈ సినిమా ఏప్రిల్ 7 న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్ల జోరును పెంచేశారు మేకర్స్. రవితేజ, సుధీర్ వర్మ, హీరోయిన్లు.. వరుస ఇంటర్వ్యూలతో సినిమా విషయాలను పంచుకుంటున్నారు. ఇప్పటికే నాని, రవితేజ ఒక ఇంటర్వ్యూ ప్లాన్ చేసిన విషయం తెల్సిందే. తాజాగా సుమతో రావణాసుర టీమ్ ఒక ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇక సుమ ఉంటే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రావణాసుర ఒక కోర్టు డ్రామా అని టాక్. అందుకే ఇంటర్వ్యూ సెట్ లో కోర్టు బోనులు వేయించి అందులో తప్పుచేసినవారిగా ఒక పక్క రవితేజను.. ఇంకోపక్క సుధీర్ వర్మను నిలబెట్టి సుమ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది.ఇందుకు సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్గామారింది.ఈ సినిమాతో రవితేజ ఎలాంటిహిట్ అందుకుంటుందో చూడాలి.

# ఈ ఉగాదికి వస్తున్నాం..



టాలీవుడ్ సీనియర్ హీరోలు ఈ వయస్సులో కూడా చేతిలో రెండు మూడు సినిమాలకు తగ్గకుండా లైన్లో పెడుతూ కుర్ర హీరోలకు పోటీఇస్తున్నారు. చిరు, బాలయ్య, వెంకీ మామ.. వరుస సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. అయితే అక్కినేని నాగార్జున మాత్రం ఇప్పటివరకు ఒక్క సినిమాను కూడా రిలీజ్ కాదు కదా కనీసం ప్రకటించకపోవడం అక్కినేని అభిమానులను కలవరపరుస్తోంది. గతేడాది ఘోస్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నాగ్.. ఇప్పటివరకు తన తదుపరి సినిమాను ప్రకటించలేదు. ఎవరు ఎంత మాట్లాడిన నాగ్ మాత్రం మౌనమే సమాధానమంటూ దాటేస్తూ వచ్చాడు. అయితే అందుకు కారణం.. నాగ్ రీమేక్ చేయాలనుకుంటున్న సినిమా రైట్స్ విషయంలో కొద్దిగా అవకతవకలు జరగడమే. అవును.. నాగ్.. ఒక మలయాళ సినిమాను రేంక్ చేయాలనుకుంటున్నాడు. అదే.. పోరింజు మరియమ్ జోస్. మలయాళ నటుడు జోజు జార్జ్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నాగ్ తెలుగులో రీమేక్ చేస్తున్నాడు. ఈ చిత్రంతో రచయిత బెజవాడ ప్రసన్నకుమార్ దర్శకుడిగా మారనున్నాడు. ఇకపోతే గత కొన్నిరోజులుగా ఈ సినిమా రైట్స్ కొనుగోలు విషయంలో జరిగిన జాప్యం వలనే నాగ్ సినిమా పట్టాలెక్కలేదట. ఇక ఈ మధ్యనే ఈ సమస్య తీరిపోవడంతో నాగ్.. తిరిగి సెట్ మీదకు వెళ్లడానికి సిద్ధమయ్యాడు. అందుతున్న సమాచారం ప్రకారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ సినిమా పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారట. ఇదే కనుక నిజమైతే ఉగాది నాడు అక్కినేని అభిమానులు పండగ చేసుకోవడం ఖాయమని చెప్పొచ్చు. దీంతో నాగ్ అభిమానులు ఈ ఉగాదికి వస్తున్నాం.. రీమేక్ మొదలుపెడుతున్నాం అంతే అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరి ఈ రీమేక్ తో నాగ్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

మనం సినిమా


## 'బలగం' బ్యూటీ హ్యాట్రిక్ కొడుతుందా!?



బాలనటిగా పలు చిత్రాలలో నటించి, చక్కని గుర్తింపు తెచ్చుకుంది కావ్య కళ్యాణ్ రామ్. ఈ తేనె కళ్ళ సోయగం ఇప్పుడు హీరోయిన్ మారిపోయింది. గత యేడాది నవంబర్ లో విడుదలైన 'మసూద'లో కీలకపాత్ర పోషించి మెప్పించింది. అంతేకాదు ఈ హారర్ థ్రిల్లర్ మూవీ చక్కని విజయాన్ని అందుకోవడంతో తొలి సినిమాతోనే విజయాన్ని కావ్య తన కిట్ లో వేసుకున్నట్టు అయ్యింది. విశేషం ఏమంటే ఈ యేడాది మార్చి 3న విడుదలైన వేణు 'బలగం' మూవీలోనూ కావ్య కళ్యాణ్ రామ్ హీరోయిన్ గా నటించింది. 'దిల్' రాజు సమర్పణలో వచ్చిన ఈ సినిమా కూడా విజయం సాధించింది.

దాంతో హీరోయిన్‌గా కావ్య వరుసగా రెండు విజయాలను సాధించినట్టు అయ్యింది. ప్రస్తుతం అమ్మడు కీరవాణి రెండో కొడుకు శ్రీసింహ హీరోగా నటిస్తున్న 'ఉస్తాద్' మూవీలో నాయికగా చేస్తోంది. అతి త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. 'మత్తు వదలరా' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన శ్రీసింహకు ఆ తర్వాత ఆశించిన స్థాయి దక్కలేదు. ఒకవేళ 'ఉస్తాద్' హిట్ అయితే అతనితో పాటు కావ్యకూ మంచి పేరొస్తుంది. అంతేకాదు హాట్రిక్ సక్సెస్ అందుకున్న నాయికగా గుర్తింపూ లభిస్తుంది. మరి 'ఉస్తాద్' కావ్య కెరీర్ కు ఏ మేరకు ఉపయోగపడతాడో చూడాలి.

# నటి కార్తికకు దుబాయ్ ప్రభుత్వం అరుదైన గౌరవం




సినియర్ నటి రాధ కుమార్తె కార్తిక నాయర్‌కు యుఏఈ ప్రభుత్వం నుంచి గోల్డెన్ వీసా అందుకుంది. దుబాయ్‌లోని ఉదయ్ సముద్ర గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా, కొన్ని సంవత్సరాలుగా వ్యాపార కార్యకలాపాలను అభివృద్ధి చేయడంలో విశేషమైన పాత్ర పోషిస్తుంది కార్తిక. ఈ క్రమంలో కొన్నేళ్లగా అక్కడే స్థిరపడి యంగ్ ఎంట్రప్రెన్యూవర్గా గుర్తింపు పొందిన కార్తికకు గోల్డెన్ వీసా అందజేశారు. దుబాయ్లోని టూఫోర్ 54 ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యుఎఇకి చెందిన హమద్ అల్మన్సూరి కార్తికకు గోల్డెన్ వీసాను అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక ఆనందం వ్యక్తం చేశారు. ''యువ మహిళా పారిశ్రామికవేత్తగా స్వాగతం పలికినందుకు యుఎఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఈ గుర్తింపు పొందడం చాలా ఆనందంగా ఉంది'' అని కార్తీక నాయర్ అన్నారు. కార్తిక తల్లి రాధ గురించి పరిచయం అవసరం లేదు. 1980ల్లో ఆమె స్టార్ హీరోయిన్‌గా రాణించారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో స్టార్ హీరోల సరసన ఆమె నటించారు. నటిగా సినీ రంగానికి ఆమె చేసిన సేవలను గుర్తించి గతంలో రాధకు కూడా గోల్డెన్ వీసా ఇచ్చిన సంగతి తెలిసిందే! కేరళలోనూ ఉదయ్ సముద్ర గ్రూప్ హోటళ్లు, రిసార్టులు, కన్వెన్షన్ సెంటర్లు, విద్యా సంస్థలు ఉన్నాయి. తాజాగా తనకు లభించిన గుర్తింపుతో వ్యాపార అభివృద్ధికి మరింత సహకరిస్తానని కార్తిక తెలిపారు.

# నిఖిల్ రేంజ్ మామూలుగా లేదుగా!



యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ 'కార్తికేయ 2'తో బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకున్నాడు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 121 కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. అంతేకాదు నిఖిల్‌ను పాన్ ఇండియా స్టార్‌గా నిలబెట్టింది. 'కార్తికేయ-22 చిత్రం టీవీ ప్రీమియర్, ఓటీటీ స్ట్రీమింగ్‌లో కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రశంసలు, వసూళ్లు మాత్రమే కాకుండా అవార్డుల విభాగంలోనూ నిఖిల్ తన సత్తాను నిరూపించుకున్నాడు. తాజాగా' కార్తికేయ-22 చిత్రంతో, ఐకానిక్ గోల్ అవార్డ్స్ 2023లో నిఖిల్ సిద్ధార్థ ఉత్తమ నటుడిగా (పాపులర్ ఛాయిస్) ఎంపికయ్యారు. 'కార్తికేయ - 2' చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆరట్స్ సంయుక్తంగా నిర్మించాయి. టిజి విశ్వ ప్రసాద్, వివేక్ కూచిబొట్ల, అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. చందు మొండేటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంతో చందు మొండేటి కృష్ణ తత్వాన్ని, మహిమను చెప్పడంతో పాటు, పురాణ ఇతిహాసాల్లో చెప్పిన ప్రతి అంశం శాస్త్రీయమైనదేనని బలంగా చాటాడు. ఇదిలా ఉంటే 'కార్తికేయ 22 తర్వాత వచ్చిన నిఖిల్ సిద్ధార్థ్ '18 పేజీస్' మూవీ సైతం చక్కని విజయాన్ని అందుకుంది. నిఖిల్ ప్రస్తుతం తన తదుపరి పాన్ ఇండియా చిత్రం 'స్పై'పై దృష్టి పెట్టాడు. ఈ సినిమా ఐదు భాషల్లో రానుంది.

# మేనకగా సీనియర్ నటి మధుబాల..



సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం శాకుంతలం. గుణశేఖర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో నీలిమ గుణ నిర్మించిన ఈ సినిమా అనేక వాయిదాల అనంతరం ఏప్రిల్ 14న విడుదలకు సిద్ధం అవుతుంది. ఈ చిత్రంలో సమంత శకుంతలగా నటించగా, మలయాళ నటుడు దేవ్ మోహన్ దుష్యంతుడిగా నటించాడు.ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో కొన్ని క్యారెక్టర్లను పరిచయం చేస్తూ మేకర్స్ పోస్టర్లు వదిలారు. తాజాగా అప్సర మేనక పాత్రలో సీనియర్ హీరోయిన్ మధుబాల కనిపించనుంది. ఈ మేరకు ఆమె లుక్ని రివీల్ చేశారు మేకర్స్. మేనక కూతురే శకుంతల. అంటే ఈ చిత్రంలో మధుబాల సమంతకు తల్లిగా కనిపించనుంది. ఇప్పటికే ఆమె లుక్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.